

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

గుంటూరు fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

24-9-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 235, పేజీలు : 10+2 వెల : 8.00


దేశంలో కరోనా తాజాకేసులు - 70

భారతీయ భాషల్లోకి చట్టాల తర్జుమా: ప్రధాని 5లో



## 'సుప్రీం'కు చంద్రబాబు

### క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేయడాన్ని సవాల్ చేసిన మాజీ సిఎం

### రేపు విచారణ జరిగే అవకాశం

**విజయవాడ,సెప్టెంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో ఆయన ఎపి హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేసారు. దీనిపై వాద,ప్రతివాదనలను విన్న తరువాత ఆ న్యాయస్థానం చంద్రబాబు పిటిషన్‌ను శుక్రవారం కొట్టివేసింది. హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో చంద్రబాబు తరపు న్యాయవాదుల పిటిషన్ వేసారు.తనపై ఎసిబి కోర్టు ఇచ్చిన రిమాండ్‌ను క్వాష్ చేయాలని పిటిషన్‌లో చంద్రబాబు కోరారు.సోమవారం అంటే 25వ తేదిన ఈ పిటిషన్‌ను ప్రధాన న్యాయమూర్తి ఎదుట ప్రత్యేకంగా మెన్షన్ చేసి,వెంటనే విచారణ చేపట్టాలని కోరే అవకాశం ఉంది. దర్యాప్తు తుది దశలో ఉన్నందున కేపులో జోక్యం చేసుకోలేమంటూ చంద్రబాబు క్వాష్ పిటిషన్ హైకోర్టు తిరస్కరించింది. ప్రస్తుతం చంద్రబాబు రాజమండ్రి కేంద్ర కారాగారంలో రిమాండ్‌లో ఉన్నారు.అక్కడే విజయవాడ ఏసీబీ కోర్టు అనుమతిమేరకు చంద్రబాబు సిఐడి కస్టడీలోకి తీసుకుని, న్యాయవాదుల సమక్షంలో విచారిస్తుంది. ఆయన విచారణ సందర్భంలో ఎసిబి కోర్టు ఫోటోలు,వీడియోలు అనుమతించడం లేదు.ఆయనను 10మంది సిఐడి అధికారులు విచారిస్తున్నారు. ప్రతిగంటకు అయిదు నిమిషాల విరామంతో పాటు,భోజన విరామాన్ని చంద్రబాబుకు అనుమతినిస్తున్నారు.ఈ సందర్భం లోనే చంద్రబాబును ఏసీబీ కోర్టు సిఐడీ కస్టడీ ఇచ్చిన ఆదేశాలను కొట్టి వేయాలంటూ చంద్రబాబు న్యాయవాదులు దాఖలు చేసిన లంచ్‌మోషన్ పిటిషన్ హైకోర్టు తిరస్కరించినట్లు సమాచారం.

# జైలులో బాబు విచారణ

### 50 ప్రశ్నలు సంధించిన సిఐడి అధికార బృందం

### తొలిరోజు ముగిసిన విచారణ

### రాజమండ్రి సెంట్రల్‌జైలువద్ద భారీ భద్రత

### వైద్య పరీక్షలు, గంటసేపు భోజన విరామం

### సిఐడి తరపున పాల్గొన్న 9 మంది అధికారులు



రాజమండ్రి సెంట్రల్ జైల్ వద్ద భారీ బందోబస్తు దృశ్యం



జైలులోకి వెళుతున్న సిఐడి అధికారులు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం కలిగించిన స్కిల్ డెవలప్‌మెంటు కేసులో టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తొలిరోజు కస్టడీముగిసింది. విజయవాడలోని ఎసిబీ కోర్టు స్కిల్ డెవలప్‌మెంటు కేసులో రెండు రోజుల పాటు సిఐడి అధికారులకు చంద్రబాబునాయుడి కస్టడీకి ఆదేశాలు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈమేరకు శనివారం అధికారుల బృందం రాజమండ్రి సెంట్రల్ జైలుకు చేరుకుని విచారణ చేపట్టారు. సెంట్రల్‌జైలులోని కాన్ఫరెన్స్ హాలులో స్కిల్ డెవలప్‌మెంటుకు సంబంధించిన పలు రికార్డులను, డాక్యుమెంట్లను చంద్రబాబునాయుడి ముందుంచి ప్రశ్నలు సంధించినట్లు సమాచారం. సుమారు 120 ప్రశ్నలు సిద్దం చేసుకుని అధికారుల బృందం అక్కడికి చేరుకోగా మొదటి రోజు 50 ప్రశ్నలను చంద్రబాబు ముందుంచి సమాధానాలు అడిగినట్లు సమాచారం. కోర్టు ఆదేశించిన నిబంధనల మేరకు విచారణ కొనసాగించారు. ఉదయం 9 గంటల ప్రాంతంలో జైలుకు చేరుకుని తొమ్మిదిన్నరకు లోనికి ప్రవేశించారు.
అయితే పదకొండున్నర గంటల ప్రాంతంలో విచారణ ప్రారంభించినట్లు సమాచారం. ముందుగా చంద్రబాబునాయుడికి వైద్య పరీక్షలు పూర్తి చేసి విచారణ ప్రారంభించారు. అధికారులతో పాటు ఒక వీడియోగ్రాఫర్, ఇద్దరు సిబ్బంది. చంద్రబాబు నాయుడు నియమించిన ఇద్దరు న్యాయవాదులు, విచారణ సమయంలో అక్కడ ఉన్నారు. విచారణకు సంబంధించి ఫోటోలుగాని, వీడియోలు గాని బయటకు రాకూడదని కోర్టు నిబంధనతో అధికారులు అప్రమత్తతో వ్యవహరించారు. స్కిల్ డెవలప్‌మెంటు వ్యవహారానికి సంబంధించిన పలు అంశాలను చంద్రబాబునాయుడి వద్ద ప్రస్తావించారు. ముఖ్యంగా ప్రభుత్వ ఉత్తర్వులలో ఒక విధంగా, ఒప్పంద పత్రాల్లో మరో విధంగా నిబంధనలు ఉండటంపైనే ఎక్కువ దృష్టి కేంద్రీక ≫2

## న్యాయమూర్తిపై అనుచిత పోస్టింగ్‌లా?

### వారిపై చర్యలు తీసుకోవాలని సిఎస్‌కు రాష్ట్రపతి కార్యాలయం లేఖ

**విజయవాడ,సెప్టెంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ ఎసిబి కోర్టు న్యాయమూర్తిపై కొన్ని సామాజిక మాధ్యమాల్లో వచ్చిన కథనాలు, ట్రోల్స్‌పై విచారించి,తగిన చర్యలు తీసుకోవా లని రాష్ట్రపతి భవన్ కార్యదర్శి పీసీ మీనా ఎపి ప్రభుత్వ సిఎస్ డాక్టర్ జవహర్‌రెడ్డికి లేఖ రాసారు. ఎసిబి న్యాయమూర్తి హిమబిందుపై వచ్చిన కథనాలను ప్రస్తావిస్తూ పశ్చిమగోదావరి జిల్లాకుచెందిన న్యాయవాది రామానురావు ఈ- మెయిల్ ద్వారా రాష్ట్రపతికి ఫిర్యాదు చేసారు. దీనిపై ≫2



## అఖిలప్రియ అరెస్టు

### ఎస్పీ కార్యాలయం వద్ద ఆమరణ దీక్ష చేస్తానన్న మాజీ మంత్రి

**నంద్యాల, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన నంద్యాలలో మాజీ ముఖ్యమంత్రి చందబాబు అరెస్టుకు నిరసనగా మాజీ మంత్రి భూమా అఖిలప్రియ అర్‌కే ఫంక్షన్‌హాల్ వద్ద గత రెండు రోజులుగా నిరాహారదీక్ష చేపట్టారు. చంద్రబాబును నంద్యాల్లో ఎక్కడైతే అరెస్టు చేశారో ఆర్‌కె ఫంక్షన్‌హాల్ వద్ద మాజీ మంత్రి భూమా అఖిలప్రియ, ఆమె సోదరుడు జగత్ విఖ్యాత్‌రెడ్డి గత రెండు రోజులుగా నిరాహారదీక్షచేపట్టారు.శుక్రవారం తెల్ల ≫2



## సంఘీభావయాత్రలో పాల్గొంటే చర్యలు

### -డిసిపి విశాల్ గున్ని

**విజయవాడ క్రైం,సెప్టెంబరు 23,ప్రభాతవార్త:** హైదరాబాద్ నుండి రాజమండ్రి వరకు హైదరాబాద్ ఐటి ప్రొఫెషనల్స్ వారితో 'కారులో సంఘీభావ యాత్ర' కార్ ర్యాలీగా ప్రోగ్రాం తలపెట్టినట్లు కొన్ని సామాజిక మాధ్యమాల్లో ట్రోలింగ్ సాగుతోందని,దానికి ఎన్టీఆర్‌జిల్లా పోలీస్ కమిషరేట్ పరిధిలో అనుమతులు లేవని, నిబంధ ≫2

# ప్రభుత్వ ఆస్పత్రులపై పూర్తి నిఘా

### పేదలకు అందుబాటులో వైద్య సేవలు, నాణ్యమైన మందులు

### ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో విధిగా ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్లు: సిఎం జగన్



**విజయవాడ,సెప్టెంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని ఆస్పత్రుల్లో వైద్యసేవలను అత్యంత పారదర్శకంగా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది,గ్రామాల్లో ప్రయోగాత్మకంగా అమలులోకి తీసుకుని వచ్చిన ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ అమలుపై పూర్తి శ్రద్ధపెట్టింది. ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో ఉండే వైద్యుల్లో ఒకరు కచ్చితంగా నిర్దేశిత క్రమంలో గ్రామాల్లో రోగుల పర్యవేక్షణకు చర్యలు తీసుకుంది.ఈ మాసాంతం నుంచి ప్రతి విలేజ్‌క్లినిక్,పిహెచ్‌సీల పరిధిలో ఆరోగ్యశిబిరాల నిర్వాహణకు చర్యలు చేపట్టింది.
విలేజీ క్లినిక్‌లో ప్రాథమికంగా అందుబాటులో ఉండే సేవలు, మందులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉండే సేవలు,అక్కడ కనీసంగా ఉండే ఇద్దరు డాక్టర్ల ద్వారా లభించే సేవలు,ఫ్యామిలీ డాక్టర్ వ్యవస్థ, సామాజిక ఆరోగ్యకేంద్రాలు, ప్రాంతీయ వైద్య ఆరోగ్యకేంద్రాలు, జిల్లా ఆస్పత్రులు జీజీ హెచ్‌లు, బోధనాస్పత్రుల్లో అక్కడలభించే ఆధునిక, మెరుగైన వైద్యం గురించి తెలియచేయాలన్నారు. మన ఆస్పత్రుల్లో ఎటువంటి సేవలు అందు బాటులో ఉన్నాయో ప్రతి గ్రామ సచివాలయం, ప్రభుత్వ కార్యాలయాల్లో డిస్ప్లే ఉండాల న్నారు. వైద్య ప్రతిఆస్పత్రి జిఎంపి ప్రమాణాలు పాటించాలన్నారు. ఈ విషయంలో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ కోసం నిరంతర తనిఖీలు కొనసాగాలని అధికారులను ఆదేశించారు. ఆస్పత్రుల్లో నాడు-నేడు పనులను వేగంగా ముందుకు తీసుకెళ్లాలని చెప్పారు. పీడియాట్రిక్ సింప్టమ్స్(పిల్లల్లో కరోనా లక్షణాలు)ను గుర్తించడానికి ఆశావర్కర్లు. ఆరోగ్య కార్యకర్తలకు శిక్షణను ఇవ్వాలన్నారు.ఇందుకు అనుగుణంగా తక్షణం చర్యలను చేపట్టాలని అధికారులను ఆదేశించారు.రాష్ట్రంలో అన్ని బోధనాస్పత్రు(టీచింగ్ హాస్పిటల్స్)లో పిల్లల వైద్యచికిత్సను అందించేందుకు ప్రత్యేకంగా వార్డులు అందుబాటులోకి తీసుకుని రావాలన్నారు.పిల్లలకు అత్యుత్తమ వైద్యం అందించే విధంగా వాటిని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. జాతీయ ప్రమాణాలను అనుసరించి పీడియాట్రిక్ వార్డులను ఏర్పాటు చేయాలన్నారు. ప్రాథమిక,సామాజిక,ప్రాంతీయ వైద్యకేంద్రాలను పరిశీలించి అవకాశం ఉన్న చోట పిల్లలకు చికిత్సను అందించాలన్నారు.పాఠశాలలు తెరిచిన నేపథ్యంలో ఉపాధ్యాయులందరికి వ్యాక్సినేషన్ జరిగిందా!,లేదా అనే అంశంపై పర్యవేక్షణ జరగాలన్నారు. ఆస్పత్రుల్లో ఎక్కడా సిబ్బంది లేరనే మాట రాకూడదన్నారు.వైద్యసేవలు అందడంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు రాకూడదన్నారు.ఇక ఆస్పత్రుల్లో సమర్ధవంతమైన ఔషద నియంత్రణ కోసం,పరిపాలన కోసం రెండు కొత్త వెబ్‌సైట్లును అందుబాటులోకి తీసుకుని రానున్నట్లు తెలిపారు. ప్రజా సంబంధాలుండే ఉద్యోగులు,సిబ్బందికి అధిక ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో విధిగా ఆక్సిజన్ కాన్‌సన్‌ట్రేటర్లు అందు బాటులో ఉంచాలన్నారు.కోవిడ్ నివారణ చర్యల్లో భాగంగా కొనుగోలు చేసిన కాన్‌సన్‌ట్రేటర్లు.డీ-టైప్ సిలెండర్లు, ఆక్సిజన్ జనరే ≫2

## ప్రభుత్వ నిరంకుశ విధానాలను ఎదుర్కొంటాం

### - నారా లోకేష్



**విజయవాడ,సెప్టెంబరు23, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో బ్రిటిష్ పాలనను మించిన స్థాయిలో నిరంకుశ విధానాలను అమలు చేస్తున్నారని రాష్ట్ర టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ఆరోపించారు.ఆయన మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో తెలంగాణాలో లేని ఆంక్షలు,నిషేదాజ్ఞలను ఎందుకు ఎపిలో అమలు చేస్తున్నారని ప్రశ్నించారు. శాంతియుత నిరసనలపై జగన్ పాలనల పెట్టినన్ని కేసులు బ్రిటీష్ కాలంలో కుడా లేవన్నారు. రాష్ట్రంలో ప్రజలు,తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు నిర్బంధాలు ఉన్నాయని వ్యాఖ్యానించారు.చంద్రబాబుకి మద్దతుగా చేస్తున్న నిరాహార దీక్ష,కొవ్వొత్తులు ర్యాలీలపైనా హత్యయత్నం కేసులు అధికార దుర్వినియోగానికి పరాకాష్ట అని మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీ అధినేత సంఘీభావంగా సముద్రతీరంలో సైకత శిల్పం ఏర్పాటు చేసిన వారిపైనా కేసుపెట్టడం వంటిచర్య దేశంలోమరెక్కడా జరిగి ఉండదన్నారు.జగన్ ప్రభుత్వం తీరు చూస్తుంటే,సముద్రగర్భంలో అంతరిక్షంలో, భూగర్భంలో కుడా 144 సెక్షన్,30 పోలీసు యాక్ట్ ఉందనేలా ఉన్నారని ధ్వజమెత్తారు. శాంతియుత నిరసనలు జరగడానికి వీల్లేదని సిఎం జగన్ సమీక్షను నిర్వహించి డిజిపికి ఆదేశాలు ఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు.ప్రజాస్వామ్యంలో ప్రజలు తమ నిరసనలు తెలిపే హక్కు మీకెక్కడిదని ఆగ్రహం వ్యక్తం చేసారు.పొరుగు రాష్ట్రాల్లో చంద్రబాబుకు మద్దతుగా జరుగుతున్న ర్యాలీలపై లేని నిషేధం లేదన్నారు. ఏపీలో నిషేధం ఎందుకన్నారు. తెలంగాణాలోలేని నిర్బంధాలు మన రాష్ట్రంలో ఎందుకో సైకో ప్రభుత్వం సమాధానం చెప్పాలని నిలదీసారు.ప్రజల నుంచి పుట్టిన ఉద్యమాన్ని సిఎం జగన్ ప్రభుత్వం అడ్డుకోలేదన్నారు. లోకేష్ ప్రస్తుతం దేశ రాజధాని ఢిల్లీలో పర్యటిసు_న్నారు.ఆయన చంద్రబాబు అరెస్ట్,రిమాండ్,సీఐడీ కస్టడీ తదితరంశాలపై జాతీయ స్థాయి నాయకుల మద్దతును కూడగట్టే ప్రయత్నాలు సాగిస్తున్నారు.

## 'జమిలి'కి రోడ్ మ్యాప్ రెడీ చేయాలని నిర్ణయం 2లో



శనివారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతున్న నటుడు నవదీప్

## టాలీవుడ్ డ్రగ్స్ కేసు: నటుడు నవదీప్‌ను ప్రశ్నించిన నార్కోటిక్ అధికారులు

**హైదరాబాద్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** సంచలనం రేపిన టాలీవుడ్ డ్రగ్స్ కేసులో సినీ నటుడు నవదీప్‌ను నార్కోటిక్ విభాగం అధికారులు ఆరు గంటల పాటు విచారించారు. గత సెప్టెంబర్ నెల 14వతేదీన గుడిమల్కాపూర్ పరిధిలో వెలుగు చూసిన ఈ కేసులో పట్టుబడ్డ నిందితులు సినీ నటుడు నవదీప్ పేరును వెల్లడించడంతో నార్కోటిక్ విభాగం అధికారులు అతనికి సిఆర్‌పిసి 41 సెక్షన్ కింద నోటీసులు జారీ చేసి విచారణకు పిలవడం తెలిసిందే. ఇందులో భాగంగా బషీర్‌బాగ్ లోని హైదరాబాద్ నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ (హెచ్‌ఎన్‌ఇడబ్ల్యు) కార్యాలయానికి శనివారం ఉదయం వచ్చిన నవదీప్‌ను ఎసిపి నర్సింగ్ రావు నేతృత్వంలోని పోలీసు బృందం ఆరు గంటల పాటు వివిధ అంశాలపై ప్రశ్నించింది. టాలీవుడ్ డ్రగ్స్ కేసు వెలుగుచూసిన సమయంలో నవదీప్ పేరు బయటకు రావడం తెలిసిందే. దీంతో ఈ కేసును విచారించిన తెలంగాణ యాంటి నార్కోటిక్ బ్యూరో (టి.నాబ్) అధికారులు ఈ కేసులో నవదీప్‌ను ఎ29గా చేర్చారు.
డ్రగ్స్ కేసులో తన పేరును చేర్చడంతో షాక్‌కు గురైన నవదీప్ వెంటనే హైకోర్టును ఆశ్రయించి పోలీసులు తనను అరెస్టు చేయకుండా స్టే తెచ్చుకున్నారు. ఇదేసమయంలో టి.నాబ్ ≫2

## బోరు వేస్తుండగా ప్రమాదం

### విద్యుత్ షాక్‌కు గురై ముగ్గురు మృతి

**గండేపల్లి, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** పామాయిల్ తోటలో బోరుబావిలోని విద్యుత్ మోటారును బయటకు తీసేందుకు బోరుసెట్ నిలపడంతో ఆ సెట్‌కు 11 కేవీ విద్యుత్ వైర్ తగిలి రైతుతో సహా పనికి వచ్చిన మరో ఇద్దరు విద్యుత్‌ఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందిన ఘటన కాకినాడ జిల్లా గండేపల్లి మండలం ఉప్పలపాడులో శనివారం ఉదయం చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం సీతారామపురం గ్రామ శివారు గండేపల్లి మండలం ఉప్పలపాడు గ్రామపంచాయితీ పరిధిలోని సీతారామపురం గ్రామానికి చెందిన గళ్ల నాగరాజు అనే రైతు తన పామ్ ఆయిల్ తోటలో బోరుబావి మోటారు పనిచేయక పోవడంతో బోరు మోటారును పైకి తీసేందుకు జగ్గంపేట గ్రామానికి చెందిన కిల్లి నాగు, బూరుగూడి గ్రామానికి చెందిన బొద్దిరెడ్డి సూరిబాబులను పనికి పురమాయించాడు. దీనితో వీరు మోటారును బయటకు తీసేందుకు శనివారం ప్రయత్నించారు.
మోటారును కప్పీ సహాయంతో తీసేందుకు బోరుసెట్ ఐరన్ మూడు పైపులను పట్టుకుని రైతు గళ్ల నాగరాజు (26), కిల్లి నాగు (45) బొద్దిరెడ్డి సూరిబాబు (45)లు పైకి లేపుతుండగా పైనుంచి వెళుతున్న 11 కేవీ విద్యుత్ వైరుకు తగలడంతో ఒక్కసారిగా విద్యుత్ పైపుల గుండా ప్రసరించింది. దీనితో ముగ్గురు మూడు పైపుల వద్ద పడి మృతి చెందారు. ఈ ఘటన చూసిన స్థానిక రైతులు విద్యుత్ శాఖాధికారులకు, పోలీసులకు సమాచారం అందించారు. దీనితో విద్యుత్ సరఫరాను వెంటనే నిలిపివేశారు. జగ్గంపేట సిఐ ≫2

## మావోయిస్టు నేత అరెస్టు

### 37 ఘటనల్లో ఉంగాల్ నేరస్తుడని వెల్లడించిన ఎఎస్ఆర్ జిల్లా ఎస్పీ



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ (వెనక ముసుగుతో ఉంగ)

**చింతూరు సెప్టెంబరు 23 ప్రభాతవార్త :** సిపిఐ (మావోయిస్టు) పార్టీ 8వ ప్లాటూన్‌కు చెందిన డిప్యూటి కమాండర్ మడకం ఉంగను చింతూరు పోలీసులు అరెస్టు చేశారు.ఈ సందర్భంగా చింతూరు పోలీసు స్టేషన్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎఎస్ఆర్ జిల్లా ఎస్పీ తుహీన్ సిన్హా మాట్లాడుతూ మడకం ఉంగా 37 నేరాల్లో పాల్గొన్నాడని, తెలంగాణా, ఛత్తీస్‌ఘడ్,ఎపిలో అనేక నేరాల్లో పాల్గొన్నట్టు ఆయన తెలిపారు.
ఛత్తీస్ ఘడ్‌లోని సుకుమా జిల్లా కిష్టారం పోలీసు స్టేషన్ పరిధిలోని పాలోడు ≫2



శనివారం వారణాసి వచ్చిన ప్రధాని మోదీ ప్రజలకు అభివాదం చేస్తున్న దృశ్యం

## అఖిలప్రియ అరెస్టు

≫ వారుజామున 3 గంటలకు అఖిలప్రియ అమరణ నిరాహారదీక్షను పోలీసులు భగ్నం చేశారు. వందలాది మంది పోలీసులు నిరాహారదీక్ష శిబిరానికి చేరుకొని అఖిలప్రియను సోదరుడు జగత్విఖ్యాత్ రెడ్డిని పోలీసులు బలవంతంగా పోలీస్వాహనంలో తీసుకెళ్లారు. అనంతరం వారికి వైద్యపరీక్షలు నిర్వహించి ఆళ్లగడ్డలోని తమ సొంత ఇంటికి తరలించారు. సొంత ఇంటికి తరలించినా దీక్ష విరమించేదిలేదంటూ భీష్మించుకొని కూర్చున్నారు. బలవంతంగా తనను, తన సోదరున్ని పోలీసుల ద్వారా ఇంటిదగ్గరకు తీసుకెళ్లి వదలిపెట్టడం అన్యాయం అంటూ భీష్మించుకొని కూర్చున్నారు. నిబంధనల మేరకు అన్ని అనుమతులు తీసుకొని రిలేనిరాహారదీక్షకు కూర్చున్నానని అయినప్పటికీ పోలీసులు బలవంతంగా తీసుకెళ్లడం అన్యాయం అన్నారు. ఎస్పీ కార్యాలయం ఎదురుగా దీక్షకు పూనుకుంటానని ఆమె హెచ్చరించారు. ఏమైనా ప్రమాదం జరిగితే అందుకు నంద్యాల జిల్లా ఎస్పీతో పాటు పోలీసులు బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆమె పేర్కొన్నారు. వందలాది మంది కార్యకర్తలు ఆమె ఇంటివద్దకు చేరుకోవడం విశేషం. ఆళ్లగడ్డలో ఎలాంటి ఉద్రిక్తతలు నెలకొనకుండా పట్టణంలో 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు తెలిపారు.

# ప్రభుత్వ ఆస్పత్రులపై పూర్తి నిఘా

≫ షన్ (పీఎస్ఏ) ప్లాంట్ల నిర్వహణ కోసం ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. దీని కోసం ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు జిల్లాల వారీ ఆక్సిజన్ ఆక్సిజన్ ప్లాంట్లు నిర్వహణ కోసం ప్రత్యేక సిబ్బందిని నియమించాలన్నారు. జిల్లా విస్తీర్ణం, ఆస్పత్రుల సంఖ్యను బట్టి తగిన సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు. అలా నియమించే సిబ్బందికి అవసరమైన శిక్షణను అందించాలన్నారు. ఏపీఎంఎస్ఐడీసీతో ఇందు కోసం ప్రత్యేక సెల్ను ఏర్పాటు చేయాలన్నారు. శిక్షణ అనంతరం వీరిని ఆస్పత్రి మేనేజ్మెంటుకు అప్పగించాలన్నారు. ఆక్సిజన్ ప్లాంట్లు నిర్వహణకు సంబంధించి ఐటీఐ, డిప్లమో కోర్సుల్లో ప్రత్యేకత కల్పించడం ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ఆక్సిజన్ ప్లాంటు నిర్వహణ, ఎలక్ట్రికల్, ఏసీరిపేర్, ప్లంబింగ్తో పాటు ఇతర అనుబంధ వైద్య విభాగాల్లో నైపుణ్యాలను అభివృద్ధి చేయాలన్నారు. నైపుణ్యం ఉన్న మానవ వనరుల సేవల కారణంగా ఆస్పత్రుల నిర్వహణ మెరుగ్గా ఉంటుందన్నారు. అంతేకాకుండా ఉద్యోగవకాశాలు మెరుగు పడతాయన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో 2021 సెప్టెంబరు నాటికి నాడు, నేడు పనులన్ని పూర్తి చేయాలన్నారు. 2023 డిసెంబరునాటికి ఏరియా ఆస్పత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లల్లో పనులు పూర్తి అవుతాయని అంచనా జాతీయ స్థాయి ప్రమాణాలతో ఆస్పత్రులను నడపాలన్నారు. ఆస్పత్రులను ప్రమాణాలతో నడపడం అత్యంత కీలకమని ముఖ్యమంత్రి స్పష్టం చేసారు. ఆరోగ్యశ్రీ అమలు తీరును సీఎం జగన్ సమీక్షించారు. ఆరోగ్యశ్రీ బిల్లులు పెండింగ్లో లేకుండా తీసుకుంటున్న చర్యలపై ఆయన అధికారులను ఆరా తీసారు. ఆరోగ్య ఆసరా కింద ఇప్పటి వరకు 836 ప్రోసీజర్లకు ఆర్థికసాయం చేస్తున్నామన్నారు. అదనంగా 638 ప్రోసీజర్లకు సాయంపై చర్యలు తీసుకుంటున్నామన్నారు. చికిత్స అనంతరం రోగి డిశ్చార్జ్ అయ్యే సమయానికి ఆరోగ్య ఆసరా అందుతుందన్నారు. నెట్ వర్కు ఆస్పత్రుల్లో ఆరోగ్య మిత్రలతో హెల్ప్డెస్కులు ఏర్పాటు చేసినట్లు ఈ సందర్భంగా అధికారులు సీఎం జగన్కు వివరించారు. ఆరోగ్యశ్రీ హెల్ప్డెస్కులు రోగులకు సంపూర్ణ సేవలు అందించే విధంగా మార్గాలని సీఎం జగన్ సూచించారు. అన్ని ఆస్పత్రుల్లో సిసి కెమెరాలు తప్పని సరిగ్గా ఏర్పాటు కావాలని సీఎం జగన్ ఆదేశించారు. రోగుల పట్ల మన సానుకూల దృక్పథంతో ఉండాలన్నారు. ఆరోగ్యశ్రీ కింద రోగుల నుంచి డబ్బులు వసూలు చేస్తే చర్యలు తీసుకో వాలన్నారు. డబ్బు వసూలు చేసిన ఆస్పత్రుల ప్యానెల్ తొలగించి చర్యలు తీసుకోవాలన్నారు. ఆరోగ్యశ్రీ కింద చికిత్స అందించే ఆస్పత్రులపై రోగికి అవగాహన కల్పించాలన్నారు. అంబులెన్స్ల నిర్వాహణ పూర్తి సమర్థవంతంగా ఉండాలన్నారు. అంబులెన్స్లు కండిషన్లో ఉండేలా క్రమం తప్పకుండా పరిశీలించాలన్నారు. 104 నంబర్కు ఫోన్ చేసినప్పుడు ఎక్కడికి వెళ్లాలన్న దానిపై రోగికి అవగాహన కల్పించాలని స్పష్టం చేసారు.

# నార్కోటిక్ అధికారులు

≫ అధికారులు నవదీప్ వ్యవహారం పై హైకోర్టుకు నివేదిక ఇవ్వడంతో పాటు అతన్ని విచారించాల్సిన అవసరాన్ని తెలియచేశారు. దీంతో నవదీప్ మరోసారి హైకోర్టును ఆశ్రయించగా అక్కడ అతనికి చుక్కె దురయ్యింది. పోలీసుల విచారణకు సహకరించాలని హైకోర్టు ఆదేశించడంతో అతను పోలీసులు ఇచ్చిన నోటీసులను తీసుకుని ఇందులో భాగంగా శనివారం నాడు విచారణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా టాలీవుడ్ డ్రగ్స్ కేసులో పట్టుబడ్డ రాంచందర్ అలియాస్ రాంచంద్ అనే వ్యక్తితో వున్న సంబంధాలతో పాటు తెలుగు సినీ నిర్మాతల్లో మాదకద్రవ్యాల వినియోగం సాగిస్తున్న వారి గురించి నార్కోటిక్ బ్యూరో అధికారులు నవదీప్ను ప్రశ్నించినట్లు సమాచారం. గతంలో నవదీప్పై నమోదైన కేసుల గురించి కూడా ఆరా తీశారని సమాచారం. కాగా విచారణ తరువాత బయట మీడియాతో మాట్లాడిన నవదీప్ తనకు మాదకద్రవ్యాల అలవాటు లేదని తెలిపాడు. రాంచందర్ తన కు ప్రెండ్ క్రితమే పరిచయం వుందని, అయితే అతని నుంచి తాను ఎలాంటి డ్రగ్స్ ఖరీదు చేయలేదని, ఎవరికీ డ్రగ్స్ను సరఫరా చేసింది లేదని చెప్పాడు. నార్కోటిక్ వి భాగం అధికారులు డ్రగ్స్ కేసుకు సంబంధించి నోటీసులు ఇవ్వడం వల్లే తాను విచారణకు వచ్చానని తెలిపాడు. గతంలో తాను ఓ పబ్ను నిర్వహించడంతో అప్పటి ఘటనలపై ఆరా తీశారని నవదీప్ తెలిపాడు. గతంలో తనను ఈడీతో పాటు సిట్ వి చారించిందని, ఇప్పుడు నార్కోటిక్ విభాగం విచారిస్తోందని అతను తెలిపాడు. అధి కారులు అడిగిన ప్రశ్నలకు తాను సమాధానం చెప్పానని, అవసరం అయితే మరోసారి విచారణకు పిలుస్తామని చెప్పారని నవదీప్ తెలిపాడు. తన సెల్ఫోన్ను స్వాధీనం చేసుకున్నారని అతను తెలిపాడు. తన ఏడేళ్ల ఫోన్ కాల్ డే టా ఆధారంగా విచారణ చేసినట్లు అతను చెప్పాడు. డ్రగ్స్ కేసులో నార్కోటిక్ విభాగం బాగా పనిచేస్తోందని నవదీప్ కితాబునిచ్చాడు.



శనివారం చంద్రబాబును కలవడానికి రాజమండ్రి సెంట్రల్ జైలువద్దకు వచ్చిన బ్రాహ్మణి, భువనేశ్వరి, లోకేష్

# జైలులో బాబు విచారణ

≫ రెంచి ప్రశ్నలు అడిగినట్లు సమాచారం. విచారణ సాయంత్రం ఐయిదున్నర గంటలతో ముగించారు. ప్రతి గంటకు 5 నిమిషాల విరామం ఇచ్చారు. ఈ సమయంలో చంద్రబాబునాయుడు న్యాయవాదులతో మాట్లాడుకునే అవకాశం కల్పించారు. మధ్యాహ్నం ఒంటిగంట నుంచి రెండు గంటల వరకు భోజనవిరామం ఇచ్చారు. చంద్ర బాబుకు ఇంటి నుంచి వచ్చిన భోజనాన్ని అందించారు. చంద్రబాబునాయుడితో విచారణ మొత్తం వీడియో చిత్రీకరించారు. ఆయన చెప్పిన సమాధానాలను రికార్డు చేశారు. ఆదివారం నాడు రెండవరోజు విచారణ కొనసాగనుంది. సాయంత్రం ఐయిదున్నర గంటల వరకు విచారణ పూర్తి చేసిన తరువాత డాక్యుమెంట్లను, రికార్డు చేసి సమాధానా లను కోర్టుకు సమర్పించాల్సి ఉంటుంది. సిఐడికి చెందిన తొమ్మిది మంది అధికారులు ఈ విచా రణలో పాల్గొన్నారు. ప్రతి గంటకు ఇద్దరు అధికా రులు చొప్పున ప్రశ్నలు అడిగినట్లు తెలుస్తోంది. కాగా నారా లోకేష్ న్యూఢిల్లీలో ఉండి అక్కడ సీని యర్ న్యాయవాదులతో ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారు. రాజమండ్రిలో నందమూరి బాలకృష్ణతో పాటు, భువనేశ్వరి, బ్రాహ్మణిలు పరిస్థితిని పరిశీలిస్తున్నారు. తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు నేతలు రాజమండ్రిలోనే ఉంటూ వీరికి అందుబాటులో ఉన్నారు. మాజీ మంత్రి పరిటాల సునీత్ రాజమండ్రికి వచ్చి భువనేశ్వరి, బ్రాహ్మణిలను పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేశారని ఆరోపించారు. కాగా చంద్రబాబునాయుడిని విచారించిన సమయంలో జైలు పరిసరాల్లో భారీ బందోబస్తును ఏర్పాటుచేశారు. చంద్రబాబునాయుడికి ప్రత్యేక కేటగిరి భద్రత ఉన్న దృష్ట్యా పరిసరాల్లో అనుమానితులు రాకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.

**విచారణలో పాల్గొన్న సిఐడి అధికారుల బృందం**

రాజమండ్రి సెంట్రల్ జైలులో చంద్రబాబును విచా రించేందుకు 12 మందితో కూడిన సిఐడి బృందం వచ్చింది. వారిలో ముగ్గురు సిఐడి డిఎస్పీలు ఎం.ధనుంజయుడు, వి.విజయభాస్కర్, ఏ.లక్ష్మి నారాయణ, నలుగురు ఇన్స్పెక్టర్లు ఎంఎల్వి మోహన్ కుమార్, వై.రవికుమార్, ఐ.శ్రీనివాస్, సిహెచ్.సాంబశివరావు ఎఎస్ఐ పి.రంగారా యకులు, కానిస్టేబుల్ ఎం.సత్యనారా యణలు ఉన్నారు.

## 'జమిలి'కి రోడ్ మ్యాప్ రెడీ చేయాలని నిర్ణయం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 23:** జమిలి ఎన్నికల సాధ్యాసాధ్యాలను పరిశీలించడానికి ఏర్పడిన కమిటీ నేడు ఢిల్లీలో తొలిసారి సమావేశమయింది. లోక్సభకు, రాష్ట్ర అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికల జరపడానికి కావాల్సిన రోడ్మ్యాప్ను సిద్ధం చేయనున్నారు. ఒకేదేశం, ఒకే ఎన్నిక నిర్వహించడానికి రాజకీయ పార్టీలు, నిపుణుల సలహాలు స్వీకరించనున్నారు. ఒకేదేశం, ఒకే ఎన్నిక నిర్వహించడానికి ఏర్పడిన కమిటీ అధ్యక్షుడు రామ్నాథ్ కోవింద్ నిన్న ఒడిశా పర్యటనలో భాగంగా ఆయన ఈ వివరాలు వెల్లడించారు. జమిలి ఎన్నికల నిర్వహణకు సాధ్యాసాధ్యాలను పరిశీలించడానికి కేంద్రం మాజీ రాష్ట్రపతి రామ్నాథ్ కోవింద్ నేతృత్వంలో ఎనిమిది మందితో కూడిన ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఒకేసారి లోక్సభ, రాష్ట్ర అసెంబ్లీలకు ఎన్నికల నిర్వహించడానికి కావాల్సిన సర్దుబాట్లు, సూచనలను కమిటీ పరిశీలించనుంది. రామ్నాథ్ కోవింద్తో పాటు కేంద్ర మంత్రి గులాం నబీ ఆజాద్ కూడా ఈ కమిటీలో ఉన్నారు. వన్నేషన్.. వన్ ఎలక్షన్ అధ్యయనం కోసం ఏర్పాటైన కమిటీ తొలి భేటీలో కీలక నిర్ణయం తీసుకుంది. జమిలిపై అభిప్రాయాల సేకరణ చేపట్టడంతో పాటు సూచనలను తీసుకోవాలనుకుంటోంది. జమిలి కమిటీ తొలి భేటీలో సభ్యులకు సమావేశ అజెండా వివరించారు జమిలి కమిటీ చైర్మన్ కోవింద్. ఈ సమావేశంలో సభ్యులతో పాటు హోంమంత్రి అమిత్ షా, న్యాయశాఖమంత్రి మేఘ్వాలా పాల్గొన్నారు. భేటీ అంతిమంగా జమిలి ఎన్నికలపై అభిప్రాయాల కోసం గుర్తింపుపొందిన జాతీయ పార్టీలను ఆహ్వానించాలని ప్యానెల్ నిర్ణయించింది. జాతీయ పార్టీలతో పాటు రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న పార్టీలను సైతం ఆహ్వానించనున్నట్లు సమాచారం. వీళ్లతో పాటు పార్లమెంట్లో ప్రతినిధులుగా ఉన్న రాజకీయ పార్టీలకు ఆహ్వానం అందించనుంది.

# ప్రమాదం

≫ సూర్య అప్పారావు, గండేపల్లి సిఐ యర్రంశెట్టి గణేష్కుమార్ తనసిబ్బందితోకలిసి హుటా హుటిన సంఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. మృతదేహాలను పంచనామా నిర్వహించి పోస్టు మార్టం నిమిత్తం పెద్దాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**SINGAM KUIL WHITE SATURDAY**
DrawDate on:23/09/23

DAY - SINGAM SERIES Dr No:205
1st Prize Rs.100000/- 699504
2nd Prize Rs.7000/- 23489
3rd Prize Rs.3500/-
02020 02179 17095 18702 22024
23346 24347 51490 81063 96286
4th Prize Rs.200/-
0005 0553 0644 1179 1485 2798 5625
7365 7947 8175
5th Prize Rs.100/-
1883 3103 3250 3330 3400 4045 5885
8256 8511 9728
6th Prize Rs.50/-
0040 1788 3353 4875 6302 7550 8804
0114 2123 3610 4895 6555 7552 8997
0525 2148 3619 4960 6586 7561 9139
0574 2175 3724 4963 6861 7810 9176
0734 2182 3828 4973 6926 7879 9262
0740 2423 3893 5040 6932 7898 9428
0866 2502 4126 5182 7014 7925 9555
0892 2517 4163 5469 7119 8119 9817
0894 2720 4320 5480 7128 8171 9826
0971 2968 4399 5549 7279 8263 9906
1373 2969 4502 5574 7300 8309
1377 3027 4524 5697 7358 8380
1670 3114 4671 5871 7375 8558
1754 3127 4723 6077 7450 8631
1766 3182 4853 6271 7526 8704

DAY - KUIL SERIES Dr No:205
1st Prize Rs.100000/- 862263
2nd Prize Rs.7000/- 31844
3rd Prize Rs.3500/-
24019 28653 49820 52801 56928
59758 80809 85184 86850 97677
4th Prize Rs.200/-
0246 1244 1765 1980 4580 5734 6735
7972 8065 8763
5th Prize Rs.100/-
0318 0348 4321 4706 5092 5205 6683
6911 7920 9845
6th Prize Rs.50/-
0006 1427 2641 4303 5816 7018 8549
0038 1429 2750 4364 5846 7019 8635
0133 1440 2950 4666 5872 7057 9001
0401 1463 3225 4826 6095 7080 9074
0405 1467 3271 4946 6155 7146 9406
0539 1675 3386 5176 6200 7662 9754
0569 1704 3396 5204 6217 7833 9831
0600 1769 3409 5290 6254 8122 9843
0978 1779 3457 5322 6294 8175 9888
1046 1913 3480 5345 6407 8327 9955
1168 1941 3550 5372 6461 8364
1259 2326 3801 5434 6605 8390
1326 2345 4032 5634 6618 8428
1336 2504 4088 5637 6819 8457
1360 2573 4290 5704 6957 8498

**ROSA DEAR DIAMOND SATURDAY**
DrawDate on:23/09/23

DAY - ROSA SERIES Dr No:205
1st Prize Rs.100000/- 766315
2nd Prize Rs.7000/- 97862
3rd Prize Rs.3500/-
00312 22662 26966 29686 61491
63357 68745 76559 85038 92166
4th Prize Rs.200/-
0195 0503 1655 6015 6190 6199 6471
8758 8996 9699
5th Prize Rs.100/-
0633 1905 2476 2727 5015 5759 6235
7656 9082 9602
6th Prize Rs.50/-
0076 1753 3519 4567 6123 8282 9508
0155 1953 3614 4579 6188 8612 9514
0412 2104 3635 4668 6326 8626 9524
0541 2107 3656 4765 6332 8674 9604
0590 2141 3701 4810 6397 8786 9681
0765 2197 3805 4853 6664 8791 9691
0841 2315 3832 5241 6739 8845 9787
0892 2579 3880 5246 6819 8889 9790
0930 2935 3928 5311 6846 8903 9870
1097 2978 3964 5503 7427 9067 9943
1127 2994 4061 5507 7758 9125
1310 3035 4158 5617 7816 9135
1332 3121 4269 5663 8211 9188
1434 3298 4403 5762 8236 9398
1490 3459 4539 5968 8265 9407

DAY - DEAR SERIES Dr No:205
1st Prize Rs.100000/- 118476
2nd Prize Rs.7000/- 15520
3rd Prize Rs.3500/-
06220 10114 30787 65752 80138
81131 93580 95582 96089 97764
4th Prize Rs.200/-
0529 1143 2820 4556 4711 4996 8145
8167 8490 9440
5th Prize Rs.100/-
0387 1725 2822 4393 6315 6560 6691
7441 9312 9411
6th Prize Rs.50/-
0079 1530 2625 4693 6264 7392 8730
0195 1737 2755 4702 6337 7462 8782
0379 1758 2877 4729 6376 7497 8803
0407 1768 3059 4970 6567 7528 8911
0445 1776 3131 5222 6644 7580 9145
0586 1810 3136 5330 6656 7806 9360
0674 1836 3426 5338 6780 8029 9421
0936 2102 3459 5397 6827 8182 9495
0937 2142 3520 5512 6949 8223 9510
1008 2173 3564 5540 7043 8257 9837
1109 2237 3947 5767 7110 8284
1125 2322 4118 5885 7160 8475
1220 2344 4277 5891 7162 8554
1403 2401 4449 5903 7225 8669
1452 2512 4554 5927 7339 8680

**THANGAM VAIRAM SKILL SATURDAY**
DrawDate on:23/09/23

DAY - THANGAM SERIES Dr No:205
1st Prize Rs.100000/- 487100
2nd Prize Rs.7000/- 37284
3rd Prize Rs.3500/-
01034 17674 19373 26765 50518
61395 63413 73922 82552 84710
4th Prize Rs.200/-
0543 1485 2523 3715 7105 8287 9295
9484 9882 9953
5th Prize Rs.100/-
0138 0878 2914 5920 7067 7116 7140
7241 7969 9424
6th Prize Rs.50/-
0126 1665 3422 5268 6976 8521 9339
0186 1750 3620 5433 7051 8534 9480
0206 1884 3761 5452 7109 8585 9499
0241 1968 3764 5501 7159 8734 9521
0899 2150 3854 5604 7428 8743 9588
0981 2439 4034 5715 7477 8752 9680
0986 2667 4074 5748 7553 8830 9737
0994 2874 4118 5767 7625 8884 9845
1048 3005 4326 5931 7949 8900 9903
1072 3182 4432 6154 8047 8951 9927
1396 3217 4738 6195 8069 9147
1413 3233 4872 6444 8226 9148
1415 3265 4948 6658 8268 9272
1443 3293 5107 6771 8381 9288
1631 3415 5148 6847 8513 9319

DAY - VAIRAM SERIES Dr No:64
1st Prize Rs.50000/- 276572
2nd Prize Rs.7000/- 16047
3rd Prize Rs.3500/-
09347 09666 12806 34607 52113
58842 65796 72573 77024 78147
4th Prize Rs.200/-
1176 1616 1941 2035 2411 3937 7188
7259 7315 8669
5th Prize Rs.100/-
1017 1142 3397 4749 4886 5734 6406
7736 9368 9552
6th Prize Rs.50/-
0056 1222 2414 4353 6376 7497 9514
0061 1286 2665 4587 6386 8043 9525
0088 1295 2778 5012 6476 8065 9646
0089 1340 2866 5156 6524 8190 9731
0221 1375 3040 5228 6586 8259 9875
0355 1482 3173 5640 6588 8286 9894
0372 1497 3229 5702 6589 8386 9896
0375 1658 3332 5717 6596 8390 9935
0722 1855 3352 5937 6664 8489 9967
0723 1900 3641 6012 6785 8500 9990
0770 1978 3820 6084 6833 8615
0925 2123 3879 6115 6848 8632
0972 2159 3920 6195 6935 8755
1031 2283 4057 6209 7026 8826
1067 2333 4164 6295 7276 9292

**NALLANERAM MANI SKILL SATURDAY**
DrawDate on:23/09/23

DAY - NALLANERAM SERIES Dr No:205
1st Prize Rs.50000/- 557100
2nd Prize Rs.7000/- 21556
3rd Prize Rs.3500/-
14410 15548 19625 23301 26567
26943 45686 79081 83256 89675
4th Prize Rs.200/-
0101 2698 4866 6303 6491 6818 7807
9415 9567 9985
5th Prize Rs.100/-
0350 1581 2065 2441 2913 4072 4919
5762 6210 8202
6th Prize Rs.50/-
0115 1456 2604 4487 6662 7813 9077
0159 1495 2660 4626 6734 7864 9180
0169 1569 2676 4748 6746 7936 9190
0292 1594 2897 5098 6806 8019 9367
0357 1650 3044 5218 6883 8143 9380
0426 2036 3186 5324 6920 8289 9470
0652 2070 3263 5429 6930 8350 9720
0751 2077 3536 5440 7037 8353 9818
0817 2094 3797 5534 7154 8494 9861
0844 2143 3810 5748 7365 8540 9990
1151 2171 3890 5946 7387 8852
1224 2209 3967 5956 7494 8945
1340 2211 3995 6198 7503 8956
1394 2405 4012 6520 7747 9016
1406 2566 4309 6621 7791 9069

DAY - MANI SERIES Dr No:64
1st Prize Rs.50000/- 281473
2nd Prize Rs.7000/- 84849
3rd Prize Rs.3500/-
22855 35486 60312 67259 81173
83070 89157 90735 92782 98037
4th Prize Rs.200/-
0070 1363 1497 2692 2759 2773 4514
5626 5631 5636
5th Prize Rs.100/-
1183 1663 2594 2796 3233 4649 5661
6226 6483 9576
6th Prize Rs.50/-
0050 1892 3794 5216 6351 8144 9177
0084 2132 3800 5336 6360 8213 9183
0101 2181 4010 5408 6438 8228 9226
0131 2224 4061 5455 7206 8349 9418
0521 2335 4319 5560 7225 8365 9649
0551 2440 4410 5581 7298 8431 9682
0665 2498 4440 5679 7345 8441 9745
0840 2706 4621 5690 7349 8479 9785
0882 2906 4691 5794 7351 8515 9940
0976 3332 4733 5811 7511 8699 9992
1046 3490 4943 5864 7569 8806
1240 3688 4989 5962 7758 8814
1547 3703 5041 5993 7819 8863
1556 3751 5137 6138 7875 8878
1653 3792 5148 6264 7956 8916

**KUMARAN VISHNU WAVE SATURDAY**
DrawDate on:23/09/23

DAY - KUMARAN SERIES Dr No:205
1st Prize Rs.50000/- 875321
2nd Prize Rs.7000/- 83210
3rd Prize Rs.3500/-
27475 36557 39926 52733 61583
62483 70164 73329 79842 91384
4th Prize Rs.200/-
0623 1582 1838 3096 3615 4724 5520
6983 8186 8406
5th Prize Rs.100/-
0881 1015 1499 3595 3951 4515 5393
7855 8425 9768
6th Prize Rs.50/-
0005 1817 3611 4825 6536 7733 9064
0140 2029 3868 5385 6537 7735 9135
0183 2237 3892 5409 6552 7802 9205
0304 2467 3943 5444 6561 7915 9229
0667 2521 4121 5526 6567 8092 9630
0758 2549 4159 5691 6718 8297 9657
0936 2591 4166 5701 6751 8436 9816
0983 2633 4195 5733 6886 8443 9854
1005 2653 4230 5757 6931 8476 9868
1231 2667 4243 5774 7006 8523 9909
1278 2911 4314 5906 7169 8584
1376 3117 4538 5974 7392 8622
1380 3188 4540 6228 7405 8626
1481 3348 4585 6366 7431 8810
1711 3492 4682 6486 7667 9035

DAY - VISHNU SERIES Dr No:205
1st Prize Rs.50000/- 167532
2nd Prize Rs.7000/- 47948
3rd Prize Rs.3500/-
03128 04568 07991 09149 11206
15422 31982 49181 72287 94974
4th Prize Rs.200/-
0788 1786 1821 1886 2194 2782 3716
4072 9094 9951
5th Prize Rs.100/-
0585 0632 0923 2007 3794 4631 5503
6367 9082 9728
6th Prize Rs.50/-
0168 2361 3561 4849 5938 7582 9095
0173 2419 3626 4875 6010 7655 9194
0310 2491 3643 4948 6216 7685 9292
0400 2651 3650 5060 6375 7769 9386
0573 2709 3692 5189 6424 7880 9398
1160 2945 3700 5266 6532 7895 9501
1403 3149 3733 5270 6630 7911 9680
1546 3165 3881 5402 6764 8385 9783
1555 3216 3898 5430 6898 8413 9944
1604 3260 3977 5486 7051 8419 9988
1653 3427 4169 5495 7080 8598
1710 3430 4191 5506 7329 8633
1716 3481 4479 5519 7335 8649
1809 3504 4526 5708 7340 8909
1877 3556 4626 5732 7546 9057

**SWARNALAXMI LION GOLD SATURDAY**
DrawDate on:23/09/23

SWARNALAXMI SERIES Dr No:205
1st Prize Rs.50000/- 379642
2nd Prize Rs.7000/- 92203
3rd Prize Rs.3500/-
13318 24618 35948 46227 46532
57131 68616 79127 81522 81913
4th Prize Rs.200/-
0495 1447 1836 3182 4014 5862 6062
6773 7548 8976
5th Prize Rs.100/-
1651 1709 1754 2078 2289 2864 5379
7335 7928 8679
6th Prize Rs.50/-
0036 1180 2055 3831 6022 7969 8927
0252 1204 2073 4141 6374 8116 8931
0278 1257 2133 4158 6631 8127 9071
0292 1262 2212 4244 6739 8128 9289
0311 1387 2361 4346 6832 8193 9419
0442 1595 2369 4560 6840 8221 9436
0455 1626 2470 4836 7103 8428 9493
0503 1681 2506 5022 7213 8434 9529
0594 1807 2661 5046 7474 8477 9545
0911 1922 2792 5091 7584 8514 9895
0956 1932 3033 5319 7651 8519
0975 1954 3459 5380 7723 8798
0978 1965 3578 5664 7809 8900
0991 2029 3589 5776 7875 8901
0998 2035 3646 5985 7916 8924

DAY - LION SERIES Dr No:64
1st Prize Rs.50000/- 434756
2nd Prize Rs.7000/- 78479
3rd Prize Rs.3500/-
12505 23238 23718 34375 45112
56284 67871 78900 89331 91965
4th Prize Rs.200/-
1364 1514 3007 5031 5395 5507 5685
6919 8993 9934
5th Prize Rs.100/-
0802 1516 1583 1615 2663 4682 5290
7774 8818 9214
6th Prize Rs.50/-
0003 1620 3202 4028 5415 6816 8960
0040 1624 3214 4030 5417 6837 9136
0092 1712 3383 4047 5438 6852 9163
0341 1792 3386 4094 5560 6955 9418
0581 1891 3409 4130 5687 7007 9421
0620 1918 3490 4188 5824 7440 9460
0679 1931 3538 4217 5872 7470 9536
0727 1951 3647 4319 5935 7534 9684
0855 2015 3689 4474 5947 7568 9841
0948 2058 3727 4584 6062 7857 9923
0986 2170 3850 4654 6070 8064
1065 2282 3937 4812 6393 8074
1230 2535 3970 4914 6470 8327
1271 2592 3983 5008 6542 8530
1495 3151 3991 5390 6611 8942

# అనుచిత పోస్టింగ్‌లా?

≫ ముర్ము కార్యాలయం స్పందించిందిఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో మాజీ సీఎం చంద్రబాబునాయుడికి విజయవాడ ఏసీబీ కోర్టు న్యాయమూర్తి హిమబిందు రిమాండ్‌ను విధిస్తూ తీర్పును ఇచ్చారు.ఈ పరిణామం అనంతరం ఆమెపై చంద్రబాబు అనుకూల ప్రసార,ప్రచురణ మాధ్యమాల్లో పలు అనుచిత కథనాలువచ్చాయి.కొన్ని సామాజిక మాధ్యమాల్లోను రాయడానికి వీలుగాని,చూడటానికి ఇబ్బందికరమైన రీతిలో ట్రోలింగ్స్ వచ్చాయి.వీటిపై తీవ్రస్థాయిలో విమర్శలు వెల్లువెత్తాయి.చంద్రబాబు రిమాండ్‌ను రెండు రోజులు పొడిగిస్తూ,.సీఐడీ కస్టడీకి అనుమతినిస్తూ షరతులతో కూడిన ఆదేశాలను ఏసీబీ కోర్టు న్యాయమూర్తి ఇచ్చారు.ఈ సందర్భంలో చంద్రబాబుతో అన్న మాటలను వక్రీకరిస్తూ కథనాలు కొన్ని సామాజిక మాధ్య మాల్లో వస్తే,మరి కొన్ని మాధ్యమాల్లో ఆమెకు వ్యతిరేక కథనాలు వచ్చాయి.వీటిని పలువురు న్యాయవాదులు ఖండించడంతో పాటు,సైబర్ క్రైమ్ పోలీసులు.న్యాయస్థానం దృష్టికి తీసుకుని వెళ్ళారు.ఈ క్రమంలో న్యాయమూర్తిపై సామాజిక మాధ్యమాల వేదికగా చేసిన అభియోగాలను కొన్ని ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన ఒక సామాజికవర్గం నాయకులు తీవ్రంగా వ్యతిరేకించారు.న్యాయ వ్యవస్థ పరిధిలోని అంశాల్లో వెనుకబడిన తమ సామాజికవర్గానికి చెందిన న్యాయమూర్తి అవమానించడం ఎంతవరకు సమంజసమని ఆ వర్గం నేతలు వ్యాఖ్యానించారు.ఈ క్రమంలో రా ష్ట్రపతి కార్యాలయం నుంచి ఎసిబిన్యాయ మూర్తిపై అనుచిత పోస్టింగ్‌లపై చర్యలు తీసుకోవాలని ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖ వచ్చింది.

# మావోయిస్టు నేత అరెస్టు

≫ గ్రామానికి చెందిన ఉంగ 2007లో మావోయిస్టు దళంలో చేరాడని,అందుకుగాను కిష్టారం యల్‌ఓయస్ కమాండ్ సోడె చుక్క ప్రొద్బలంతో దళంలో చేరాడని.అప్పటి నుండి ఇప్పటి వరకు పార్టీలో పనిచేస్తూ ప్రస్తుతం ప్లాటూన్ కమిటీ మెంబర్ పిపిసియంగా కొనసాగుతున్నాడని తెలిపారు. 2014లో ఛత్తీస్‌ఘడ్‌లోని సుకుమా జిల్లా కల్పాడు గ్రామ సమీపంలో సిఆర్‌పియస్ బలగాలపై దాడిచేసి 14 మంది సిఆర్‌పియఫ్ జవాన్లను హతమార్చిన ఘటనలో పాల్గొన్నాడని, 2017లో బుర్కపాల్ దాడితో 25 మంది సిఆర్‌పియప్ జవాన్ల ప్రాణాలు కోల్పోయారని, ఈ దాడిలో ఉంగ కీలకపాత్ర పోషించాడని ఆయన తెలిపారు.2017లోనే సుకుమా జిల్లా బెజ్జిపోలీసు స్టేషన్ పరిధిలోని గూర్బ గ్రామములో సిఆర్‌పియఫ్ బలగాలపై దాడిజరి పారని,ఈ ఘటనలో 12 మంది జవాన్లు మృతిచెందారని,ఈ ఘటనలో కూడా ఉంగ పాల్గొన్నట్టు తెలిపారు.అంతెగాక 2018లో కిష్టారం పియస్ పరిధిలో కాసారం గ్రామములో అంబుష్ ఏర్పాటుచేసి 9మంది సిఆర్‌పియఫ్ జవాన్లను హతమార్చరని, 2021లో బెరమెట్ట వద్ద అంబుష్ ఏర్పాటుచేసి 17 మంది జవాన్ల హతమార్చరని ఈ ఘటనలో కూడా ఉంగ పాల్గొన్నాడని, 2021 ఎప్రిల్ 3న జీరగూడ అటవి ప్రాంతంలో 22 మంది సిఆర్‌పియఫ్ జవాన్లను హతమార్చారని, 2021 అక్టోబర్‌లో చింతూరు మండలం మల్లపేట సమీపంలో కూంబింగ్ బలగాలు లక్ష్యంగా భూబి ట్రాప్ ఏర్పాటు చేశారని, దాంట్లో ఉంగ ప్రధాన పాత్రదారుడు అని, ఎటపాక మండలం చెరువు గుంపు గ్రామానికి చెందిన రాజ్‌కుమార్‌ను అపహరించి ఛత్తీస్‌ఘడ్‌లో హతమార్చిన ఘటనలో పాల్గొన్నాడని,2022 ఎప్రిల్ 24 కెవిఆర్ ట్రావెల్స్‌కు చెందిన బస్సును చింతూరు మండలం సర్వేల వద్దయన్.హెచ్.30పై దగ్ధం చేసిన ఘటనలో పాల్గొన్నాడని, చెన్నాపురం పోలీస్ క్యాంప్‌పై దాడి ఘటనలో పాల్గొన్నాడని,కుర్నపల్లి శివారుల్లో ఇర్పారాము అనే వ్యక్తిని హతమార్చరని,ఇదే ఏడాది జనవరి నెలలో చింతూరు మండలం బుర్కనకోట గ్రామములో సోయం సుబ్బయ్యను పోలీస్ ఇన్‌ఫార్మర్ అనే నెపంతో హతమార్చిన ఘటనలో పాల్గొన్నాడని,ఇటువంటి అనేక నేరాల్లో ఉంగపాత్ర కీలమని,మావోయిస్టు కార్యకలపాల అదుపులోభాగంగా స్పెషల్‌పార్టీ పోలీసులు, సిఆర్‌పియఫ్ బలగాలు,చింతూరు పోలీసులు కూంబింగ్ చేపడుతుండగా లంకపల్లి అటవి ప్రాంతంలో ఉంగ పట్టుబడ్డాడని,పోలీసులు లక్ష్యంగా మందుపాతరలు అమర్చే ప్రయత్నం చేస్తుండగా పట్టుబడ్డాడని, ఇతనితోపాటు ఉన్న మావోయిస్టులు,మిలీషియా సభ్యులు పారిపోయారని,పట్టుబడ్డ ఉంగవద్ద రెండు డిటోనేటర్లు,కుక్కర్,గ్రేనేడ్లు,పేలుడు పదార్థాలుస్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు.ఉంగను అరెస్టు చేయటంలో కీలకపాత్ర పోషించిన చింతూరు సిఐ అప్పలనాయుడు,యస్.ఐ.శ్రీనివాస్,సిఆర్‌పియఫ్ సిబ్బందిని ఆయన అభినందించారు.ఈ సమావేశంలో యస్.పి.తో పాటు ఒయస్‌డి మహేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మావోయిస్టులకు ఎవరైన సహకరిస్తె కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# సంఘీభావయాత్రలో పాల్గొంటే చర్యలు

≫ నలు అతిక్రమించిన వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని విజయవాడ డిసిపి విశాల్‌గున్ని తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమీషనర్ పరిధిలో ఏ విధమైన అనుమతులివ్వలేదని,నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై ఐపిసి సెక్షన్లు,సెక్షన్ 30 పోలీస్ యాక్ట్,పిడిపిపి చట్టం సెక్షన్ 3 క్రింద కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు వాహనాల యజమానులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

**అంగన్ వాడి,మిడ్ డే మీల్స్ వర్కర్స్ తలపెట్టిన ఆందోళనకు అనుమతి లేదు**

ఈ నెల 25న అంగన్‌వాడి,సిఐటియు,ఎఐటియుసి,ఐఎఫ్‌టియు,మిడ్ డే మీల్స్ వర్కర్స్ వారి అధ్వర్యంలో విజయవాడలో చేయ తలపెట్టిన ధర్నా కార్యక్రమానికి ఎటువంటి అనుమతులు లేవని,నగరంలో సెక్షన్ 144 సిఆర్‌పిసి,పోలీస్ యాక్ట్ సెక్షన్-30 ప్రకారం నిషేధాజ్ఞలు అమలులో ఉన్నాయని డిసిపి విశాల్ గున్ని తెలిపారు. ఈ రోజు నుండి విజయవాడ వైపు వచ్చే అన్ని వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తామని, విస్తృత నిఘా పెట్టి పటిష్టమైన పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

## వారం - వర్జ్యం

**24-9-2023 ఆదివారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
భాద్రపద మాసం, వర్షఋతువు, శుక్ల పక్షం
నవమి ఉ.10.23, దశమి తె.4.21
పూర్వాషాఢ మ.1.41
వర్జ్యం: రా.9.06-10.35
దుర్ముహూర్తం: సా.4.25-5.13
శుభ సమయం: లేదు
రాహుకాలం: సా.4.30-6.00 వరకు

## వార్తాఫలం

**మేషం:** శ్రమకు ఫలితం దక్కుతుంది. పనులలో పురోగతి ఉంటుంది. క్రయ-విక్రయాల్లో లాభాలు పొందుతారు.

**వృషభం:** నూతన ప్రయత్నాలు అనుకూలించవు. రాబడి తగ్గుతుంది. సోదరుల నుండి ధన లాభం.

**మిథునం:** చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు. శుభ కార్యాల ప్రస్తావన ఉంటుంది. కాంట్రాక్టులు దక్కుతాయి.

**కర్కాటకం:** మనస్పర్థలు తొలగుతాయి. ఆర్థికంగా బాగుంటుంది. భాగస్వామ్య వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

**సింహం:** పనులలో విజయం సాధిస్తారు. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. అరుదైన ఆహ్వానం అందుకుంటారు.

**కన్య:** మిత్రుల నుండి కీలక సమాచారం అందుకుంటారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**తుల:** ఆకస్మిక ధన లాభం. ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి. వ్యాపారం విస్తరిస్తారు.

**వృశ్చికం:** పనులలో విజయం సాధిస్తారు. ప్రయత్నాలు ఫలిస్తాయి. మీ మాటకు విలువ పెరుగుతుంది.

**ధనుస్సు:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ప్రముఖుల నుండి ఆహ్వానాలు అందుతాయి. ఆకస్మిక ధన లాభం.

**మకరం:** సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. కాంట్రాక్టులు దక్కుతాయి. వ్యాపారులకు లాభం.

**కుంభం:** శత్రువులు సైతం మిత్రులుగా మారతారు. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. వివాదాలు తీరుతాయి.

**మీనం:** వృత్తి, వ్యాపారాలు విస్తరిస్తారు. ఆకస్మిక ధన లాభం పొందుతారు. నూతన వస్తువులు కొనుగోలు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# బాలికల ఆరోగ్యంపై దృష్టిపెట్టండి



## ● ఆరోగ్య పరిశుభ్రతకోసం స్వేచ్ఛ కార్యక్రమం ● పాఠశాలలు, కళాశాలలకు చెందిన 10లక్షల మంది కిశోర బాలికలకు శానిటరీ నాప్‌కిన్స్ ● రక్తహీనత సమస్య ఉన్న బాలికలకు ఫోలిక్ యాసిడ్ టాబ్లెట్లు: సిఎం జగన్

**విజయవాడ,సెప్టెంబరు 23, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని పాఠశాలల, జూనియర్ కళాశాలల్లో విద్యను అభ్యసించే బాలికల ఆరోగ్య విషయంలో అత్యంత శ్రద్ధపెట్టాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు ఆదేశించారు. బాలికల వ్యక్తి ఆరోగ్య పరిశుభ్రత విషయంలో వారికి ప్రభుత్వపరంగా సహకారం అందిస్తామన్నారు. ఈ విషయంలో ఎటువంటి అలసత్వం, నిర్లక్ష్యం ఉండకూడదన్నారు. కిశోర బాలికల ఆరోగ్య పరిశుభ్రత దిశలో చర్యలు వేగవంతంగా ఉండాలన్నారు. సమాచార, పౌరసంబంధాల శాఖ నుంచి అందిన వివరాలను అనుసరించి ఇందుకుఅనుగుణంగా అన్ని ఏర్పాట్లును విద్యాశాఖ అధికారయంత్రాంగం, వైద్య ఆరోగ్యశాఖ సమన్వయంతో చేపట్టారు. 'స్వేచ్ఛ' పథకం కింద శానిటరీ న్యాప్కిన్స్ పంపిణీకి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతి సంవత్సరం విడుతల వారిగా వీటిని బాలికలకు అందిస్తారు. 2023-24 విద్యాసంవత్సరానికిగాను ఇప్పటికే నాలుగు నెలల కాలానికిగాను మొదటి విడుతగా జూన్‌లో 'స్వేచ్ఛ' పథకం విద్యార్థినిలకు జూన్‌లో ప్యాడ్స్ అందించారు.

రెండో విడుత పంపిణీని అక్టోబరు నెలల్లో ప్రారంభించనున్నారు. బాలికల స్కూల్ డ్రాప్ అవుట్‌కు కారణమవుతున్న రుతు క్రమ సమయంలో ఇబ్బందులను పరిష్కరించేందుకు 2020-21 విద్యాసంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం "స్వేచ్ఛా" పథకాన్ని సిఎం జగన్ ఆదేశాలతో ప్రారంభించింది. దేశంలో 23శాతం మంది విద్యార్థినిలు రుతు క్రమ కాలంలో పాఠశాలలకు, కళాశాలలకు దూరంగా ఉంటున్నారన్న విషయాన్ని విద్యా,ఆరోగ్యశాఖల అధికారుల నిర్వహించిన సర్వేల నివేదికలు తెలిపాయి,దీంతో ప్రభుత్వం వారిలో ఆత్మస్థయిర్యాన్ని కలిగించేందుకు సిఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా ప్రభుత్వం 'స్వేచ్ఛ' పథకాన్ని అమలు చేస్తుంది. రాష్ట్రంలోని 10,144 పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో 7 నుంచి 12వ తరగతి చదువుతున్న 10 లక్షల మంది విద్యార్థినిలకు ఒక్కొక్కరికి 10 ప్యాడ్స్ చొప్పున ఏడాది 12 కోట్ల ప్యాడ్స్‌ను ప్రభుత్వం పంపిణీచేస్తోంది. ఇందు కోసం ప్రభుత్వం ఈ ఏడాది రూ.35కోట్లు నిధుల వెచ్చింది. ప్రతి నాలుగునెలలకు ఒక పర్యాయం పంపిణీ కార్యక్రమం చేపడుతోంది.

ఈ విద్యాసంవత్సరంలో సెప్టెంబరు వరకు అవసరమైన ప్యాడ్స్‌ను జూన్ నెలలో అందించగా, రెండో విడుత పంపిణీని అక్టోబర్‌లో ప్రారంభించనున్నారు. దీంతో రుతుక్రమంలో ఎదురయ్యే సమస్యలు,నివారణ చర్యలపై విద్యార్థినుల్లోను అవగాహన కల్పించేందుకు ప్రతి పాఠశాలల్లోను నెలకు ఒక సారి మహిళా ఉపాధ్యాయులు,పోలీసుల ద్వారా సదస్సులు నిర్వహిస్తున్నారు. వినియోగించిన ప్యాడ్స్‌ను పర్యావరణ హితంగా నాశనం చేసేందుకు ప్రత్యేక డస్ట్‌బిన్లు,యంత్రాలను కూడా అందుబాటులోకి తెచ్చారు.

పాఠశాలల బాలిక ఆరోగ్యరక్షణలో భాగంగా తరచు వారి ఆరోగ్యస్థితిగతులను పర్యవేక్షణకు ఆరోగ్య సిబ్బంది తరచు పర్యవేక్షణ చేయాలన్నారు. కచ్చితంగా వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకోవాలన్నారు. సాధారణంగా బాలికల్లో రక్తహీనత కారణంగా తలెత్తున్న సమస్యలను గుర్తించి వారి పోలిక్ యాసిడ్ మాత్రలను అందించడంతో పాటు,వారిని బలవర్ధక ఆహారం తీసుకునే దిశలో ప్రోత్సహించాలన్నారు. ఈ విషయంలో ఒక కార్యచరణ అమలు కావాలన్నారు. మహిళా ఉపాధ్యాయులు,విద్యార్థినీలకు కచ్చితంగా దిశ యాప్‌పై అవగాహన కల్పిస్తామని సీఎం జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ప్రతి మహిళా పోలీసుకు విద్యావ్యవస్థలలో నిర్వర్తించాల్సిన విధులుపై ప్రత్యేకం మార్గదర్శకాలు జారీ చేస్తున్నామన్నారు. ప్రతి పాఠశాలల్లోను విద్యార్థులకు మత్తు మందుల వలన కలిగే అనర్థాలు,ఇతర ప్రమాదాల పైన, ఫ్యోక్సో చట్టంపైన అవగాహన కల్పిస్తామన్నారు.


## జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోండి - కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి



**తాడిపత్రిఅర్బన్, సెప్టెంబరు 23 ప్రభాతవార్త:** ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్య క్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని యువనాయకులు కేతిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని 26వ వార్డులో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష డోర్ టు డోర్ కార్య క్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన జగనన్న ఆరోగ్య సురక్ష కార్య క్రమం గురించి ప్రజలకు వివరించారు. అదేవిధంగా వార్డులోని అండర్‌డ్రైనేజి పైపుల్లో పేరుకపోయిన పూడికతీత పనులను పరిశీలించారు.

## సర్వేపల్లి అభివృద్ధిని సోమిరెడ్డి అడ్డుకోలేరు: మంత్రి కాకాణి

**పొదలకూరు(నెల్లూరు) సెప్టెంబరు 23 ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా సర్వేపల్లి నియోజకర్గ అభివృద్ధిని అడుగడుగున అడ్డుకోవాలని సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ప్రయత్నిస్తున్నాడని సోమిరెడ్డి లాంటి వాళ్లు వంద మంది వచ్చినా నియోజకవర్గ అబివృద్ధిని అడ్డుకోలేరని రాష్ట్ర వ్యవసాయ మంత్రి కాకాణి గోవర్దన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. పొదలకూరు మండలంలోని తాటిపర్తి గ్రామంలో ఇండ్ల పట్టాలు పంపీణి చేసి ఇండ్ల నిర్మాణాలకు భూమి పూజ చేసే కార్యక్రమానికి శనివారం శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఇండ్ల పట్టాలు పంపీణి చేసి గ్రామంలో ఎన్నో సంవత్సరాలుగా కోర్డు పెండింగ్‌లో ఉన్న వివాదాన్ని పరిష్కరించి అర్హులందరికి ఇండ్ల పట్టాలు పంపీణి చేశామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సర్వేపల్లికి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి చీడ పురుగులా తయారు అయ్యాడని ధ్వజమెత్తారు. పేదలకు ఇండ్ల పట్టాలు అందిస్తుంటే అడ్డుకునేందుకు సోమిరెడ్డి ప్రతిపక్షపార్టీ టిడిపి నేతలు చేస్తున్న ప్రయత్నాలు చూస్తే పేదలపట్ల వీరికి ఉండే వక్రబుద్ది అర్ధమౌతుందని అన్నారు. గ్రామాలలో కొందర్ని రెచ్చగొట్టి కోర్టులలో సోమిరెడ్డి కేసులు వేయిస్తున్నాడని వీరు ఎంత దిగజారుడు ప్రయత్నాలు చేసిన సర్వేపల్లి అభివృద్ధి అపడం ఎవ్వరి తరం కాదని అన్నారు. అనంతరం పట్టణం నుండి మనుబోలు వెళ్లే మార్గంలో ముస్లీం సశ్మాన వాటిక ప్రహరి గోడకు ఆయన మంజూరు చేసిన నిధులతో పనులు ప్రారంభానికి శ్రీకారం చుట్టారు. ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలలో తాను బిజిగా ఉన్నానని సర్వేపల్లి ప్రజల ముఖాలలో సంతోషాన్ని చూడాలనే లక్ష్యంతోనే వివాదాలలో ఉన్న కోర్టు సమస్యలు పరిష్కారం కాగానే ఇండ్ల పట్టాలు పంపీణి కార్యక్రమానికి హుటాహుటీన హాజరైనట్లు తెలిపారు.



శనివారం తాటిపర్తి గ్రామంలో ఇండ్ల పట్టాలు పంపీణి కార్యక్రమంలో మంత్రి

## తంగిరాల సోనికి గుర్రం జాషువా పురస్కారం



తంగిరాల సోనీ

**విజయవాడ, సెప్టెంబరు 23, ప్రభాతవార్తప్రతినిధి:** బహుజన రచయితల సంఘం (బరవే) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తంగిరాల సోనీ(నవీన్)కు కార్డ్ స్వచ్ఛంధం సంస్ద ఆధ్వర్యంలోని దరసం గుర్రం జాషువా పురస్కారాన్ని ప్రకటించింది. ఆ మేరకు కార్డ్ స్వచ్చంద సంస్థ, దరసం కన్వీనరు డాక్టర్ స్వర్ణలతాదేవి సోనీకి సమాచార పత్రాన్ని పంపించారు. ఈ నెల 25వ తేదిన గుంటూరులో జరిగే జాషువా సాహిత్య సభలో సోనీకి పురస్కారం అందిస్తారు. గుర్రం జాషువా పురస్కారం అందుకోనున్న సోనీ అరసం జిల్లా అధ్యక్షుడు శిఖాకాష్, కృష్ణా జిల్లా రచయితల సంఘం కార్యవర్గ సభ్యుడు సరికొండ నరసింహరాజు, పండిత్ పరిషత్ అధ్యక్షులు జోశ్యుల లక్ష్మీకాంత్‌శర్మ, జాషువా సాహిత్య అకాడమీ అధ్యక్షుడు మట్టా ప్రభాత్ కుమార్. జాషువా సేవాసమితి అధ్యక్ష, కార్య దర్శులు కన్నెకంటి సజ్జన్‌రావు,కార్యదర్శి పెసర మిల్లి శేఖరరావులు అభినందించారు. సోనీ విజయ వాడ కేంద్రంగా పలు సాహిత్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

## చంద్రబాబు కుటుంబాన్ని క్షోభపెడుతున్నారు: కొత్తపల్లి విమర్శ



### కొత్తపల్లి సైకిల్ ఎక్కబోతున్నారా?

**నరసాపురం సెప్టెంబరు 23 ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు కుటుంబాన్ని వైఎస్సార్సీ ప్రభుత్వం రాజకీయ దురుద్దేశ్యంతో క్షోభపెడుతోందని రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపించిన వ్యక్తిని జైలుపాలుచేసి హింసించడం దారుణమని మాజీమంత్రి సీనియర్ నాయకుడు కొత్తపల్లి సుబ్బారాయుడు అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా కొత్తపల్లి తెలుగుదేశంపార్టీకి దూరంగావున్నారు. దాదాపు ఏడాదిగా ఏరాజకీయపార్టీలోనూ లేరు. అయితే జనసేన తెలుగుదేశం కలవడంతో ఆయనకూడా తన రాజకీయ లైనును బయటపెట్టారు. చంద్రబాబు అరెస్టు అయిన తరువాత 2వ సారి తిరిగి మీడియా ముందుకు వచ్చారు. దీంతో కొత్తపల్లి తిరిగి సైకిలెక్కుతారని అంతా భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో చంద్రబాబు తెలుగుదేశంపార్టీ నిరాహారదీక్ష శిబిరానికి వెళ్లి మాట్లాడడంపై రాజకీయ చర్చమొదలైంది. నిరాహారదీక్ష చేస్తున్న వారికి ఆయన నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపచేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చంద్రబాబు ఏనాడు సుఖాన్ని సంతోషాన్ని చూసుకోలేదని స్వార్థాన్ని దరిచేరనీయలేదన్నారు. అలాంటి వ్యక్తిని అరెస్టుచేయడమే కాకుండా ఆయన కుమారుడిని కూడా కటకటాలపాలు చేస్తానని చెప్పడం అత్యంత దుర్మార్గమైన ఆలోచనన్నారు. ఆయన సతీమణి భువనేశ్వరి ఈ 40 ఏళ్ల రాజకీయ సమయంలో ఏనాడు కూడా బయటకు రాలేదని ఆమెను సైతం హీనంగా మాట్లాడి రోడ్డుమీదకు వచ్చేలా చేసారన్నారు.

భర్తను చూడడానికి అనుమతి ఇవ్వకపోవడం అత్యంత హేయమైన రాజకీయమన్నారు. వారి పెళ్లిరోజున అరెస్టు చేయడం ప్రీప్లాన్డ్ కాదాని ప్రశ్నించారు. బ్రాహ్మిణిసైతం ఈరోజున బయటకు రావల్సివచ్చిందని దీనికి వైఎస్సార్సీ కుట్ర రాజకీయాలే కారణమన్నారు. వారిదుర్మార్గాలకు అక్రమాలకు అంతే లేకుండా పోతోందన్నారు. తాను ఎం.ఏ షరీఫ్ దాదాపు 30 ఏళ్లగా చంద్రబాబు వెన్నంటివున్నామని ఆయన కష్టాన్ని శ్రమను కంటిన్యూగా చూసినవాళ్లమని అటువంటి వ్యక్తిని అక్రమ కేసుల్లో ఇరికించి వారు ఆనందపడడం బాధాకరంగా వుందన్నారు. తన సొంత పనులకు ఏనాడు ఒక్కఅరగంటను కూడా వాడు కోని నాయకుడు చంద్రబాబు అన్నారు. మల్లెపూడి చినబాబు, దొండపాటి స్వాములు, వన్నెంరెడ్డి శ్రీనివాస్, గుగ్గిలపు మురళి, కొప్పినీడి గోపి తదితరులు ఆయన వెంటవున్నారు. శిబిరంలోఉన్నవారికి నిమ్మరసంయిచ్చి దీక్షను విరమింపచేసారు.

## భవిష్యత్‌లో జగన్‌రెడ్డి, అతని కేబినెట్ మొత్తం జైలుకే

### బెయిల్‌పై పదేళ్లు బయట ఉన్న అవకాశం జగన్‌కే దక్కింది

### మీడియాతో టిడిపి నేతలు అశోక్‌బాబు, ద్వారపురెడ్డి జగదీష్



శనివారం మీడియాతో మాట్లాడుతున్న అశోక్‌బాబు, ద్వారపురెడ్డి జగదీశ్

**అమరావతి, సెప్టెంబరు 23, ప్రభాతవార్త ప్రతినిధి:** అవినీతి కేసుల్లో పదేళ్ల బెయిల్‌పై బయట ఉన్న జగన్‌రెడ్డి, ప్రజాసేవ తప్ప మరోకటి తెలియని చంద్రబాబును అన్యాయంగా జైలుకు పంపి, టిడిపికి కొత్తదారి చూపించారని టిడిపి ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు, మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీశ్ పేర్కొన్నారు. భవిష్యత్తులో జగన్‌రెడ్డి అతని కేబినేట్ మొత్తం జైలులో చిప్పకూడు తింటారని అన్నారు.. చంద్రబాబుతో పెట్టుకుని జగన్ తప్పుచేశారని, వైఎస్సార్సీ వాళ్లు అంటున్నారని అన్నారు. శనివారం ఇక్కడి టిడిపి జాతీయ కార్యాలయంలో మీడియాతో వారు మాట్లాడారు.. స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఏర్పాటుపై జీవోలు ఇచ్చిన నీలం సహాని, నిధులు విడుదల చేసిన ప్రేమచంద్రారెడ్డిలను ఎందుకు విచారించలేదో బుర్రకథల 'బుగ్గన' చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రపంచంలో ఎవరికీ దొరకని అరుదైన అవకాశం జగన్‌రెడ్డికే దక్కిందన్నారు. జైల్లో ఉండాల్సిన వ్యక్తి బెయిల్‌పై పదేళ్లపాటు బయట ఉండటం, చూస్తే న్యాయవ్యవస్థ రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి పనిచేస్తోందనే సందేహం ఎవరికైనా కలుగుతుందని అశోక్‌బాబు అభిప్రాయంవ్యక్తం చేశారు. న్యాయవ్యవస్థలో ఎవరి విషయంలోనూ ఇంతకాలం జాప్యం జరగలేదని, కేవలం అంది ఈ సిఎం విషయంలోనే సాధ్యమైందనాననరు. పదేళ్ల బెయిల్‌పై ఉండటం ఎలా సాధ్యమైందని అందూ సిఎంను అభినందిస్తున్నారని అన్నారు. ఇలాంటి ముఖ్యమంత్రి ప్రజాసేవతప్ప మరోకటి తెలియని చంద్రబాబును అన్యాయంగా జైలుకు పంపి వికృతానందం పొందుతున్నారని అన్నారు. చంద్రబాబుతో పెట్టుకుని జగన్‌తప్పుచేశారని, వైఎస్సార్సీ వాళ్లే అంటున్నారని అన్నారు. చట్టపరంగా న్యాయంగా జగన్‌రెడ్డిచేసింది తప్పని వారే ఒప్పుకుంటున్నారని చెప్పారు. ఎపి స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కేసుపై బుర్రకథల మంత్రి 'బుగ్గన' ఇచ్చిన వివరణలు చూస్తే నవ్వొస్తోందని అన్నారు. ప్రభుత్వం యొక్క వాటా 10శాతం మించకుండా, ఒక్కోక్లస్టర్‌ను రూ.546 కోట్లతో సిమెన్స్ సంస్థతో కలిసి నైపుణ్యాభివృద్ధి క్లస్టరును నెలకొల్పారని నాటి మంత్రి మండలి 2015 ఫిబ్రవరి 12న కేబినేట్‌లో తీర్మానించటం జరిగిందని చెప్పారని, అదే బుగ్గన మరలా 2015 మార్చి4న కేబినేట్ రిజల్యూషన్ 47లో సిమెన్స్ కేంద్రాల ఏర్పాటుకు బడ్జెట్ కేటాయించాలని మంత్రి మండలి తీర్మానించిందని చెప్పారన్నారు. మంత్రి మండలి పాలసీ డెసిషన్స్ ఇలా ఉంటే, వాటిని జీవోల రూపంలో అమలు చేసేది అధికారులేనని బుగ్గనకు తెలియదా? అని ప్రశ్నించారు.. మంత్రిమండలిలో రెండు తీర్మానాలు అయ్యాక ఎపి స్కిల్‌డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఏర్పాటుకు సంబంధించి అప్పటి విద్యాశాఖ కార్యదర్శిగా ఉన్న నీలం సహానీ రెండు జీవోలుఇచ్చారని, ఆ పని ఎందుకు చేయలేదో బుగ్గన సమాధానం చెప్పరని, ఇతర మంత్రులు మాట్లాడరని అన్నారు. నాడు జీవోలుఇచ్చిన నీలం సహానీని వైకాపా ప్రభుత్వం, సిఐడి ఒక్కసారి కూడ విచారించలేదన్నారు. డిజైన్ టెక్ సంస్థతోవ్యాపార వ్యవహారాలు నడిపిన స్కిల్లర్ సంస్థ ఇతర కంపెనీలతో సంప్రదింపులు జరిపితే అవన్నీషెల్‌కంపెనీలా.. వాటిలోఏదో ఒక కంపెనీ తప్పుచేస్తే దానికి చంద్రబాబు బాధ్యుడా? అని ప్రశ్నించారు. స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌తో ముడిపడిన అనేక ప్రధానాంశాలను పక్కనబెట్టి, కేవలం ఎవరో ఒక అధికారి నోట్‌ఫైల్‌లో రాసిన దాన్ని పట్టుకుని చంద్రబాబు చెబితేనే డబ్బులు విడుదల చేశారంటూ ఆయన్ని అరెస్టు చేయటం దుర్మార్గం కాదా? అని ప్రశ్నించారు. ఇదే పద్దతి భవిష్యత్తులో వచ్చే ప్రభుత్వాలు అనుసరిస్తే జగన్‌రెడ్డి,అతని కేబినేట్ జైల్లోచిప్పకూడదు తింటారని అనాననరు. ఈ విధంగా వ్యవహరించి ఈ ప్రభుత్వమే కొత్తదారి చూపించిందన్నారు. ఇదే దారిలోరేపు టిడిపి ప్రభుత్వం వెళితే ఇపుడున్న కేబినేట్‌లో ఏ ఒక్కరూ ఇంట్లో అన్నం తినలేరని సిఎంతో సహా అందరూజైల్లో చిప్పకూడు తినాల్సిందే అని అన్నారు.

**మంత్రి బొత్స..చంద్రబాబు గురించిమాట్లాడటం సిగ్గుచేటు: ద్వారపురెడ్డి జగదీశ్**

వోక్స్ వ్యాగన్ వ్యవహారంలోరూ.18 కోట్ల ప్రజలసొమ్ము దుర్వినియోగం చేసిన మంత్రి బొత్స ఇపుడు చంద్రబాబు గురించి మాట్లాడటం సిగ్గుచేటని మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీశ్ అన్నారు. తెలుగు రాష్ట్రాలకు షెల్‌కంపెనీలు, క్విడ్ ప్రోకో.. మనీ ల్యాండరింగ్ వంటి పదాలను పరిచయం చేసింది జగన్‌రెడ్డి అన్నారు. నేడు అధికారంలో ఉన్నామని అహంకారంతో విర్రవీగే జగన్‌రెడ్డి అండ్ కంపెనీ భవిష్యత్‌లో చరిత్రహీనులుగా మిగిలిపోవటం ఖాయం అని వ్యాఖ్యానించారు.

## 'బెయిల్ డే' పదో వార్షికోత్సవ శుభాకాంక్షలు జగన్

### నారా లోకేష్ ట్వీట్



**అమరావతి, సెప్టెంబరు 23, ప్రభాతవార్త ప్రతినిధి:** సిఎం జగన్‌మోహన్‌రెడ్డిపై టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ శనివారం ఆసక్తికరమైన ట్వీట్ చేశారు. 'బెయిల్ డే పదో వార్షికోత్సవ శుభాకాంక్షలు జైలు మోహన్' అంటూ పేర్కొన్నారు. రూ.42 వేల కోట్ల ప్రజాధనం దోచేసి, సిబిఐ, ఇడి పెట్టిన 38 కేసుల్లో ఏ1 అయినా పదేళ్లుగా బెయిల్‌పై ఉన్న ఆర్థికఉగ్రవాది జైలుమోహన్ ప్రజాస్వామ్య వ్యవస్థలను ధ్వంసం చేస్తూ, రాజ్యాంగాన్ని కాలరాస్తూ, నీతిమంతుల్ని జైలుకు పంపుతున్నారని పేర్కొన్నారు..'జైలులో ఉండాల్సిన జగన్ పదేళ్లుగా బెయిల్‌పై ఉంటే, జనంలోఉండాల్సిన నిజాయితీపరుడు సిబిఎన్ (చంద్రబాబు నాయుడు) జైలులో ఉన్నారు'.. అంటూ లోకేష్ ట్వీట్ చేశారు. ప్రస్తుతం ఇది అంతర్జాలంలో వైరల్ అవుతోంది.

## తిరుమలేశుని బ్రహ్మోత్సవాలు



### 'దాస భక్తునిపై భగవంతుడి విహారం'

### హనుమంతవాహనంలో వేంకటాద్రిరాముడు

**తిరుమల,సెప్టెంబరు 23 ప్రభాతవార్తప్రతినిధి:** త్రేతాయుగంలో...ద్వాపరయుగంలో.....చివరకు కలియుగంలోనూ తనకు దాసానుదాసుడైన...నమ్మినభంటుగా ఉన్న హనుమంతునిపై శ్రీవేంకటేశ్వరుడు వేంకటాద్రిరాముడి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చాడు. భగవత్‌భక్తులలో అగ్రగణ్యుడు హనుమంతుడు. రామాయణంలో మారుతిస్థానం అద్వితీయం. చతుర్వేద నిష్ణాతుడుగా, నవవ్యాకరణ పండితుడుగా, లంకాభీకరుడుగా ప్రసిద్ధుడైన ఆంజనేయుడు వేంకటాద్రిరాముని మూపునవహించి తిరువీధులలో గోవిందనామస్మరణల మధ్య శనివారం ఉదయం దర్శనమివ్వడంతో భక్తకోటికి ఆనందంకలిగించింది. హనుమంతుడు చిరంజీవి. తనను సేవించే భక్తులకు ఆత్మోన్నతి ప్రసాదిస్తున్నాడు. బుద్ధి, బలము, యశస్సు,ధైర్యము, నిర్భయత్వం, ఆరోగ్యం, అజాఢ్యం,వక్తృత్వం హనుమంతుని స్మరిస్తే లభిస్తాయి. సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఆరవరోజు శనివారం ఉదయం హనుమంతవాహనంపై వేంకటాద్రి రాముడుగా మలయప్ప ఊరేగి భక్తులకు దర్శనమిచ్చాడు. స్వామివారి వాహ్దంముందు భక్తులు ఆపద మొక్కులవాడా....గోవిందా...వేంకటరమణ గోవిందా అంటూ నామస్మరణలతో తన్మయత్వం పొందారు. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి దంపతులు, ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, ఢిల్లీ స్థానిక సలహామండలి అధ్యక్షురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలదీక్షితులు,సివిఎస్ఒ నరసింహకిశోర్, భక్తులు పాల్గొన్నారు.



### 'స్వర్ణరథంపై కరుణించిన సప్తగిరీశుడు'

**తిరుమల,సెప్టెంబరు 23 ప్రభాతవార్తప్రతినిధి :** సప్తగిరుల్లో అంగరంగవైభవంగా జరుగుతున్న శ్రీనివాసుడి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఆరవరోజు శనివారం సాయంత్రం శ్రీదేవిభూదేవిసమేతుడైన మలయప్పస్వామి బంగారురథంపై భక్తులకు దర్శనమిచ్చాడు. సంధ్యాసమయంలో చల్లటిగాలులు వీస్తుండగా స్వర్ణరథోత్సం ఒక విశిష్టమైనవాహనం. స్వర్ణమయమైన రథం ఆలయం వద్దనుంచి బయలు దేరింది. అన్ని వాహనాలు వాహనమండపం వద్ద నుండి బయలుదేరితే స్వర్ణరథం ఆలయంముందు నుండి కదిలింది. సాయంత్రం 4గంటలకు శ్రీదేవిభూదేవి మలయప్ప స్వామివారిని అర్చకులు విశేషాభరణాలతో అలంకరించారు. విశేషించి దాసభక్తుల నృత్యాలు ఆకర్షణీయంగా కనువిందుచేశాయి. ఈ స్వర్ణరథోత్సవంలో కల్యాణ కట్టమిరాశీదారులు సమర్పించిన ఒక సువర్ణఛత్రాన్ని తొలుత రథంపై అలంకరించారు. ఈ రథంమీద కొలువుదీరి ఊరేగిన మలయప్పను దర్శించిన భక్తులు గోవిందనామంతో పునీతులయ్యారు. స్వర్ణరథాన్ని మహిళా భక్తులు అశ్వాలుగా లాగారు. స్వర్ణరథోత్సవంలో పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి సతీమణి, ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, ఢిల్లీ స్థానిక సలహామండలి అధ్యక్షురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, విజిఒ బాలిరెడ్డి, పిఆర్ఒ డాక్టర్ తలారి రవి,మహిళా ఉద్యోగినులు తదితరులు పాల్గొన్నారు.



### గజవాహనంపై కలియుగదేవుడు

**తిరుమల,సెప్టెంబరు 23 ప్రభాతవార్తప్రతినిధి:** ద్వాపరయుగంలో మొసలిబారినుంచి గజేంద్రుడ్ని కాపాడిన శ్రీమహావిష్ణువు కలియుగంలో భక్తులు పాపాలను తొలగించే వరదహస్తుడిగా శ్రీవేంకటేశ్వరుడు పూజలందుకుంటున్నాడు. తిరుమలలో దేవదేవుడు శ్రీనివాసుడి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో శనివారం రాత్రి సాక్షాత్తు శ్రీవేంకటేశ్వరుడే మలయప్పస్వామిగా గజవాహనంపై భక్తులకు దర్శనమిచ్చాడు. వాహన మండపం వద్దకు వేంచేపుచేసిన స్వామిని వాహనంపై కొలువుదీర్చిన అర్చకులు వేదమంత్రోచ్చరణల నడుమ కర్పూరహారతులిచ్చి స్వామివారుఆలయమాఢవీధుల్లో ప్రదక్షణగా బయలుదేరారు. గజవాహనంపై శ్రీనివాసప్రభువు భక్తులను ఆనందింపజేశాడు. పూర్వం యుద్ధాలలో రథగజాశ్వాలను వాహనాలుగా ఉపయోగించేవారు. రాజుల పట్టాబిషేకసమయంలో గజాధిష్టితులను చేసి ఊరేగిస్తారు. ఈ వాహనసేవలో జీయర్‌స్వాములు, టిటిడి ఇఒ ఏవిధర్మారెడ్డి దంపతులు, బోర్డుసభ్యుడు యానాదయ్య, టిటిడి సివిఎస్ఒ నరసింహకిశోర్, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, టిటిడి పిఆర్‌వో డాక్టర్ తలారి రవి, ఏపిఆర్‌వో నీలిమారావు తదితరులు పాల్గొన్నారు.

### గరుడసేవ విజయవంతంపై సంతృప్తి!

### చక్కటి ప్రణాళిక.. సమష్టికృషి..భక్తుల పరవశం

**తిరుమల,సెప్టెంబర్ 23ప్రభాతవార్తప్రతినిధి:** ఏడాదిలో తొమ్మిదిరోజులు పాటు ఏడుకొండదేవుడికి జరిగే బ్రహ్మోత్సవాల్లో అత్యంత విశిష్టమైన....ప్రాధాన్యత వున్న ఐదవరోజురాత్రి గరుడవాహనసేవ అశేషభక్తకోటికి దర్శనంచేసుకునేలా ఏర్పాట్లు చేయడంలో తిరుమల తిరుపతి దేవస్థానం విజయవంతమైంది. రోజుకు రెండు వాహనాల్లో ఊరేగే స్వామివారి వివిధ అలంకారాలు వీక్షించి ముక్తిని పొందే భక్తులు గరుడసేవలో ప్రత్యేకంగా లక్ష్మీకాసులహారం, పచ్చలహారం, హారాలు ధరించి భక్తులకు దర్శనమిచ్చే మలయప్పను కన్నులారా చూసి తమ కోరిక విన్నవిస్తే మంచి జరుగుతుందని భక్తుల విశ్వాసం. అందుకే గంటలతరబడి మాఢవీధుల్లో, గ్యాలరీల్లో రాత్రి 7-12గంటల మధ్య దర్శనమిచ్చే గరుడాద్రి వాసుడి కోసం ఉదయంనుండే 2లక్షమంది భక్తులు వేచివుంటున్నా చిన్నపాటి అసౌకర్యం కూడా కలగకుండా టిటిడిఅధికారులు, డిప్యూటేషన్ అధికారులు అంకితభావంతో ప్రణాళికా బద్ధంగా సేవలందించడం ప్రత్యేకత. అలాంటిది శుక్రవారం రాత్రి తిరుమలకొండపై జరిగిన గరుడవాహనసేవను 2లక్షల మంది భక్తులు ప్రశాంతంగా వీక్షించేలా సౌకర్యాలు కల్పించి,భక్తులు సంతృప్తిచెందడం వెనుక కృషి, సహకారం అందించిన పోలీసు,టిటిడి,విజిలెన్స్,శ్రీవారిసేవకులు, ఆలయం ఉద్యోగులు, ఆరోగ్యవిభాగం పనితీరును టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి, అనంతపురం డిఐజి అమ్మిరెడ్డి అభినందించారు. గరుడవాహనసేవ ప్రశాంతంగా ముగిసేలా స్వయంగా ఏర్పాట్లు పర్యవేక్షించడంలో ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డి, ఇఓ ధర్మారెడ్డి తమదైన సేవను చాటుకున్నారు. దాదాపు 10-12గంటలు గ్యాలరీల్లో సామాన్యభక్తులు వేచివున్నా చిన్నపాటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా ,పూర్తిస్థాయిలో భద్రత, నిరంతరాయంగా అన్నప్రసాదాలు, అల్పాహారం, మంచినీరు.పాలు,టీ పంపిణీ తదితర సేవలందించి భక్తుల మన్ననలు అందుకున్నారు. ఇదేరీతిలో అక్టోబర్‌లో జరగనునన్న నవరాత్రి బ్రహ్మోత్సవాలనువిజయవంతంచేయాలని అధికారులకుఇఒ ధర్మారెడ్డిసూచించారు.

పేద, మధ్య తరగతి వర్గాలను ఎవరిని కదిలించినా పదిమాటల్లో కనీసంరెండు మూడు అయినా పెరిగిన ధరల గురించే ఉంటున్నాయి. బియ్యానికి రెక్కలొచ్చాయి. పెద్ద ఎత్తున పెంచిన కరెంటుబిల్లులు షాక్ ఇస్తున్నాయి. పాల ధరలు పెరిగాయి. పప్పుల రేట్లు అందకుండా పోయాయి. పెరిగిన ఛార్జీలతో బస్సుల్లో ప్రయాణించడం సామాన్యునికి పెద్ద భారంగా పరిణమించింది. మాగీ, టీ, కాఫీ ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. వంట నూనెల ధరలు తారాస్థాయిలో ఉన్నాయి. పెట్రోలు, డీజిల్ ధరలు చుక్కలు చూపిస్తున్నాయి. వీటన్నింటి కొద్దిసేపు మరచిపోవడానికి సినిమా థియేటర్‌కు వెళదామనుకుంటే అక్కడ కూడా భారీగా పెంచిన టికెట్, స్నాక్స్, పార్కింగ్ ధరలు సగటు మనిషిని భయపెడుతున్నాయి. ఆస్తిపన్ను దగ్గర నుండి రవాణా వాహనాల పన్ను, వాణిజ్య పన్నులు, రిజిస్ట్రేషన్ల చార్జీలు ఇలా ఏది టచ్ చేసినా సామాన్యుడు విలవిల్లాడాల్సిన పరిస్థితి. ఇప్పటికే కరోనా వైరస్ ఆర్థికంగా చిదిగిపోయిన పలు కుటుంబాలు అర్ధాకలితో నెట్టుకొస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో అన్నిరకాలుగాను ప్రజలపై భారాలువేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోటీపడుతున్నాయి. వీటికి తోడు చమురు సంస్థలు కూడా ప్రజలపై కన్నెర్ర చేస్తున్నాయి. ఎడాపెడాపన్నులు, ఛార్జీలు పెంచుతూ ప్రభుత్వాలు సామాన్యుల నడ్డివిరుస్తున్నాయి. కేంద్రం తమ పరిధిలోఉన్న వాటిధరలు పెంచుకుంటూ పోతుండగా, ఇందులో తామేమీ తీసుపోమన్నట్లుగా రాష్ట్ర ప్రభుత్వాలు తమకు అవకాశం ఉన్నంత మేరకూ ప్రజలపై ఛార్జీలు, పన్నులు వంటి భారాలను పెంచుకుంటూ పోతున్నాయి. జీఎస్టీ తదితర పన్నులు పెంచడంతో దాని ప్రభావం వివిధ వస్తువుల ధరలపై తీవ్రంగా పడుతుండగా, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్, బస్ చార్జీలు, భూముల రిజిస్ట్రేషన్ చార్జీలు, వాహనాల పన్నులు, మున్సిపల్ పన్నులు వంటి వాటిని పెంచుతూ ప్రజలను లక్ష్యంగా చేసుకుంటున్నాయి. మొత్తానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ భారాలు వేస్తూ ప్రజలను పీల్చి పిప్పి చేస్తున్నాయి.

# ధరలతో బతుకు భారం

**సిహెచ్ వి వి రఘుబాబు**

ధరల పెరుగుదల సామాన్య కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తున్నాయి. ఇద్దరు పిల్లలు కలిగిన ఒక సాధారణ కుటుంబానికి మూడేళ్ల క్రితం 3 నుండి 4 వేల రూపాయలు అయ్యే నెలవారీ ఒక్క కిరాణా బడ్జెట్ ఇప్పుడు 13 వేల రూపాయలకు భారీగా పెరిగింది. ఇంకా స్కూలు ఫీజులు, ఒక మాదిరి ఇంటి అద్దెతో కలిపితే మరో 15 వేల రూపాయలకు చేరింది. కడుపు నింపుకోవాలంటే ముఖ్యంగా అవసరమైంది బియ్యం. వాటి ధరలు కూడా ఇప్పుడు భారీగా పెరుగుతున్నాయి. సన్న బియ్యం ధరలు పెరగడంతో సామాన్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నెల రోజుల వ్యవధిలో సన్నరకం బియ్యం ధరలు అమాంతంగా పెరిగాయి. బీపీటీ, సాయిరాం, హెచ్‌ఎంటి తదితర రకాల బియ్యం ధరలు క్వింటాలుకు 500 రూపాయలకు పైగానే పెంచారు. నెల రోజుల క్రితం క్వింటాల్ సాయిరాం రకం సన్న బియ్యం పాతవి 5,600 రూపాయల ఉండగా, ఇప్పుడు వాటిని వ్యాపారులు 6 వేల రూపాయలకు పైగా పెంచి అమ్ముతున్నారు. అదే హెచ్‌ఎంటి 4,600 రూపాయలు ఉండగా, అది 4,900 రూపాయలు, బీపీటీ 4 వేల రూపాయలు ఉన్న ధర 4,500 రూపాయలకు పెంచి విక్రయిస్తున్నారు. అలాగే ఫిబ్రవరి నెలలో కిలో 110 రూపాయల నుండి 120 రూపాయలు ఉన్న కందిపప్పు ప్రస్తుతం 170 రూపాయలకు చేరింది. తెలంగాణకు మహారాష్ట్ర నుంది కందిపప్పు దిగుమతి అవుతుంది. అయితే మహారాష్ట్రలో వర్షాలు లేక దిగుబడి తగ్గింది, దీంతో అక్కడి నుండి దిగుమతి చేసుకుంటున్న తెలంగాణలో కంది పప్పు ధరల్లో పెరుగుదల చోటు చేసుకుంటోందని మార్కెట్ వర్గాలు వెల్లడిస్తున్నాయి. దీంతో కంది పప్పు కొనుగోలు చేయలేక సమాన్యులు దానికి ప్రత్యమ్నాయంగా ఎర్రపప్పు, పెసరలను వినియోగిస్తున్నారు. ఇక వంటకాల్లో నిత్యం వినియోగించే జీలకర్ర ధరలు సైతం భారీగానే పెరిగాయి. ఈ ఏడాది మొదట్లో కిలో జీలకర్ర 250రూపాయల నుండి 300 రూపాయల వరకూ ఉండగా, ప్రస్తుతం కిలో జీలకర్ర 700 రూపాయలకు పైగా ధర పలుకుతోంది. శనగపప్పు కిలో 65 రూపాయల ఉండగా, ప్రస్తుతం అది 75 నుండి 80 రూపాయలకు పెరిగింది. చింతపండు కిలో 120 రూపాయల నుండి 150 రూపాయలకు, పాలు లీటరుకు 5 రూపాయలు చొప్పున పెరిగింది. కాగా పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలతో ఇంట్లోనుండి వాహనాలను బయటకు తీసే పరిస్థితిలేదు. వాటి ప్రభావం నిత్యావసర సరుకుల పైనా పడుతోంది. పెట్రోల్, డీజిల్‌తోపాటు, గ్యాస్ ధరలు పెంచి తారెత్తిస్తున్నాయి. హైదరాబాద్‌లో గృహావసరాలకు వినియోగించే సిలెండర్ ధర 1,055 రూపాయల నుండి 1,105 రూపాయలు చేరింది. అయితే తాజాగా 300



రూపాయలు తగ్గించడం ఒకింత ఉపశమనం కలిగించింది. కాగా ఇటీవల అమూల్ పాలు, మదర్ డెయిరీ ధరలు పెరిగాయి. పెరుగుతున్న సేకరణ ధరలు, ఇంధన ఖర్చులు, ప్యాకేజింగ్ మెటరియల్ ఖర్చుల దృష్ట్యా పాల ధరలను పెంచాల్సి వచ్చిందని ఆయా సంస్థలు ప్రకటించాయి. వీటితో పాటు నెస్కేఫ్, బ్రూ, తాజ్‌మహల్ టీ, బ్రూక్ బాండ్ ఉత్పత్తుల ధరలు కూడా భారీగానే పెరిగాయి. మ్యాగీ మసాలా 560 గ్రాముల నూడుల్స్ ప్యాకెట్ ధర 96 రూపాయలు ఉండగా, దాన్ని ఆ సంస్థ 105 రూపాయలకు పెంచింది. మరోపక్క గత కొంత కాలంగా వంట నూనెల ధరలు భగ్గుమంటున్నాయి. దీంతో సామాన్యులు వంట నూనెలు కొనాలంటే వణికిపోతున్నారు. 2019 ప్రాంతంలో 90 రూపాయలు సుమారుగా ఉండేది, తరువాత 120 రూపాయలు అయింది. ఇటీవల 220 రూపాయలకు చేరింది. అయితే కొన్ని రోజులుగా అంతర్జాతీయ మార్కెట్‌లో ఎడిబుల్ ఆయిల్ ధరలు కాస్త తగ్గడంతోపాటు, కేంద్ర ప్రభుత్వం దిగుమతి సుంకాలను తగ్గించడంతో దేశంలో పామాయిల్, సోయా తదితర వంట నూనెల ధరలు ఇప్పుడిప్పుడే నెమ్మదిగా తగ్గుముఖం పడుతున్నాయి. దీంతో ప్రస్తుతం సన్‌ఫ్లవర్ వంట నూనె లీటరు 130 రూపాయలుగా ఉంది. ఇది ఇంకా తగ్గాల్సి ఉంది. ఇక ప్రజలపై కేంద్ర ప్రభుత్వం పన్నుభారం వేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ఎన్నో వస్తువులపై పన్నువేసింది. ఇప్పుడు సామాన్యులకు అవసరమైన వాటిపై కూడా పాలు, పెరుగులపై కూడా పన్ను విధించింది. 14.4 శాతంగా ఉన్న సగటు జీఎస్టీ రేటు ప్రస్తుతం 11.6 శాతానికి పడిపోయిన నేపథ్యంలో దీన్ని హేతుబద్ధీకరణ చేసేందుకు ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగానే జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో తీసుకున్న నిర్ణయం ప్రకారం కొన్ని ఆహార పదార్థాలు, పాల ఉత్పత్తులపై ఉండే మినహాయింపులను తొలగించడంతో గత కొంతకాలంగా వీటి ధరలు పెరిగాయి. ప్రీప్యాక్డ్, ప్రీ లేబుల్డ్ పెరుగు, లస్సీ, బటర్‌మిల్క్ లాంటి వస్తువుల ధరలు పెరుగుతున్నాయి. పెరుగు, లస్సీ లాంటి పాల ఉత్పత్తులపై 5 శాతం జీఎస్టీ వర్తించుతుంది. దీంతో పాలు, పెరుగు లేనిదే పూట గడవని వారికి మరింత భారం అయ్యాయి. పెరుగు, వ్యవసాయ ఉత్పత్తులు, పండ్లు, గుడ్లను శుభ్రపరిచేందుకు ఉపయోగించే యంత్రాలు, డెయిరీ పరిశ్రమలో వాడే మెషీన్లు, ఎల్ఈడీ బల్బులు, లైట్లు, ఇతర పరికరాలు, విత్తనాలు, ధాన్యం కోసం ఉపయోగించే యంత్రాలు, మిల్లింగ్ పరిశ్రమలో వాడే యంత్రాలు వంటి వాటిపై జీఎస్టీని పెంచారు. ఆహార పదార్థాలపై కూడా పన్ను విధించారు. అందులో ముఖ్యంగా మాంసం, చేపలు, తేనె వంటి ఆహార పదార్థాల విషయంలో ముందే ప్యాక్ లేదా లేబుల్ చేసినవి ఉన్నాయి. ఈ పన్ను వల్ల ఆ వస్తువుల ధరలు మరింత పెరిగాయి. చెక్కుల జారీకి బ్యాంకులు వసూలు చేసే రుసుముపై కూడా జీఎస్టీ అమలవుతోంది. మరోపక్క తెలుగు రాష్ట్రాల్లో కరెంటు, బస్, రిజిస్ట్రేషన్ చార్జీలు, మున్సిపాలిటీ పన్నులు, వాహనాలకు సంబంధించిన పన్నులు, చివరకు సినిమా, కరెంట్ పట్టుకుంటే కొట్టే షాక్ కంటే వాటి బిల్లుల ద్వారా ఇచ్చే షాక్ హై వోల్టేజ్ (హెచ్‌టి) రేంజ్‌లో ఉంటూ వినియోగదారులను కోలుకోలేని దెబ్బతీస్తున్నాయి. అదే కరెంట్, అదే వాడకం కానీ బిల్లులు మాత్రం గుండెలు బాదుకునేలా చేస్తోంది. ఇప్పటికే గ్యాస్, పెట్రోల్, నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోవడంతో సతమతమవుతున్న సామాన్యులకు భారీగా వస్తున్న కరెంటు బిల్లులు మూలిగే నక్కపై తాటిపండు పడిన చందంగా తయారైంది. వందలమీద ఉండే బిల్లులు ఇప్పుడు వేల మీదకు పెరిగాయి. అలాగే ఆర్టీసీ బస్ చార్జీలు సైతం భారీగా పెరిగాయి. టికెట్ రౌంటప్, టోల్ ప్లాజాలు, ప్యాసింజర్స్ సెస్, డీజిల్‌సెస్ ఇలా రకరకాల పేర్లతో బస్ చార్జీలను పెంచి సామాన్య ప్రయాణీలకు ప్రయాణం చేయడం అంటే భయం కలిగించే పరిస్థితికి చేరుకుంది. వీటితోపాటు, పెంచిన భూముల విలువతో సామాన్యులు సెంటు స్థలాన్ని కూడా కొనలేని పరిస్థితి నెలకొంది. స్కూలు ఫీజులు అయితే కరోనా తరువాత సామాన్యులు వాటిల్లో చదివించే పరిస్థితి లేకుండా పోయింది. ఇలా పెరిగిన ధరలు సామాన్య, మధ్య తరగతి ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. కొద్దికాలంపోతే మనం నిలబడే స్థలానికి, పీల్చే గాలికి కూడా బిల్లు చెల్లించాల్సిన పరిస్థితి వచ్చినా ఆశ్చర్య పోనక్కర లేదు. ●

# యాత్రల 'పోటీ'!

మధ్యప్రదేశ్

**ఎ.వి.వి ప్రసాద్**

ఎన్నికలొస్తున్నాయంటే రాజకీయ నాయకులకు పండుగ వచ్చినట్లే. వారికి ఇది యాత్రల పండుగ. ఛోటామోటా నాయకుల నుంచి బడా నాయకుల వరకు అందరు యధాశక్తి యాత్రల బాట పడుతూంటారు, ఆ బాటలో పోటీలు పడుతూంటారు. పాద యాత్రలు, సైకిల్ యాత్రలు, రిక్షా యాత్రలు, బస్సు యాత్రలు, రథయాత్రలు.. ఇలా ఎవరిశక్తి కొద్దీ వారు ఏదో ఒకయాత్రను ఎంచుకొంటూ ఉంటారు. వీటన్నిటిలో ఎక్కువ మంది చేపట్టేవి పాదయాత్రలు. మిగిలిన యాత్రల కంటె సౌకర్యంగా ఉండేవి పాద యాత్రలే. ఎక్కడ కావాలంటే అక్కడ ఆగిపోయి ఓ ప్రసంగం ఇచ్చేయవచ్చు. ప్రజల నుంచి 'సానుభూతి' కూడా వీలయినంత ఎక్కువగా పొందడా నికి పాదయాత్రలే అనుకూలంగా కనిపిస్తాయి. కన్యా కుమారి నుంచి కాశ్మీర్ దాకా ఈ మధ్య రాహుల్ సుదీర్ఘ పాదయాత్ర చేసింది అందుకే. ఐదు రాష్ట్రాలలో ఎన్నికలు మూడు, నాలుగు నెలల్లో జరుగనుండడంతో ఆయా ప్రాంతాలలో అందుకే యాత్రలజోరు ఇప్పుడు ఎక్కువగా కనిపిస్తోంది. రాహుల్ గాంధీ జాతీయ స్థాయి నాయకుడు కనుక 'భారత్ జోడో యాత్ర-2' కూడా ఆయన సుదీర్ఘంగానే ప్లాన్ చేస్తున్నారు. బిజెపిలో నడ్డా, రవిశంకర్‌ప్రసాద్ వంటి జాతీయ నాయకులు కూడా సుదీర్ఘయాత్రలనే చేపడుతున్నారు. వారు ఒక రాష్ట్రంనుంచి మరో రాష్ట్రంలోకి యాత్రలను సాగిస్తుండగా, కొందరు నేతలు రాష్ట్రానికే పరిమితమైవారి సొంత రాష్ట్రంలోనే వీలయినన్ని ఎక్కువ పర్యటనలు చేస్తూ ప్రజలను వీలయినంత ఎక్కువగా ఆకర్షించే ప్రయత్నాలు చేస్తున్నారు. తాము చేపట్టబోయే కొత్త పథకాల గురించి ఈ యాత్రలలోనే వారు ఎక్కువగా వివరిస్తుండడంతో 'మౌత్ పబ్లిసిటీ' ఎక్కువగా జరిగి, ప్రజలకు ఎక్కువ సన్నిహితం కావడానికి కూడా తోడ్పడుతోంది. యువనేతల సందడి కూడా యాత్రల్లో ఎక్కువ కావడం ఇప్పుడు కొత్తగా కనిపిస్తున్న 'ట్రెండ్' అనవచ్చు. తండ్రులు పోటీలో ఉంటే, వారి కొడుకులు పాదయాత్రలు చేస్తూ ఆకట్టుకోవడం రాజస్థాన్, తెలుగు రాష్ట్రాలలో మొదలయింది. గతంలో యాత్రలు చేపట్టినవారు సాధారణంగా తమనియోజకవర్గాలలోనో, లేక 'జనరల్' మార్గంలోనో చేసేవారు. ఇప్పుడు ఆ 'మార్గం'లో కూడా కొంతమార్పువచ్చి 'ప్రత్యర్థుల' నియోజక వర్గాలలో యాత్రలు చేయడానికి ఎక్కువ ప్రాధాన్యమిస్తున్నారు. మరోమూడు నెలల్లో ఎన్నికలు జరిగే మధ్య ప్రదేశ్‌లో ఈపరిస్థితి ఎక్కువగా కనిపిస్తోంది. అధికార బిజెపి ఈరాష్ట్రంలో 'జన్ ఆశీర్వాద్ యాత్ర'ల పేరుతో విస్తృతంగా యాత్రలు చేపడుతోంది. ముఖ్యమంత్రి, ఉప ముఖ్య మంత్రులు, కేంద్రమంత్రులు, ఎంపిలు రంగంలోకిదిగిపోయారు.



బిజెపి

ఎమ్మెల్యేల స్థాయి నాయకులు సరేసరి. కాస్తంత 'నాయకుడు 'అనిపించుకొంటున్న ప్రతి నాయకుడు ఏదోరకమైన యాత్రలు చేయడమే ఇప్పుడు మధ్యప్రదేశ్‌లో కనిపిస్తున్న దృశ్యం. గత రెండు, మూడు రోజులుగా అసోం సిఎం హిమంత బిశ్వశర్మ, కేంద్రమంత్రి స్మృతిఇరానీ, కేంద్ర మాజీమంత్రి రవిశంకర్ ప్రసాద్ మరికొందరు జాతీయస్థాయి నేతలు మధ్యప్రదేశ్‌లోనే తిష్టవేసి వరసగా యాత్రలు చేపడుతూ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు 'సాయం' చేస్తున్నారు. గతంలో కాంగ్రెస్ అగ్రనేతగా రాష్ట్రంలో చక్రంతిప్పిన కమల్ నాథ్ నియోజకవర్గం, ఆయన అనుచరుల నియోజక వర్గాలపై దృష్టికేంద్రీకరించి యాత్రలు చేయడం బిజెపి నేతల 'ప్రత్యేకత'గా ఈఎన్నికల్లో కనిపిస్తోంది. రాష్ట్రంలోని పెద్దజిల్లా అయిన చింద్వారా కమల్‌నాథ్ 'అడ్డా'గా ఉండడంతో స్మృతి ఇరానీ, రవిశంకర్ ప్రసాద్ పట్టువదలకుండా ఆ నియోజకవర్గం నుంచే తమ పాదయాత్రలను ప్రారంభించడం విశేషం. మరో మాజీ సిఎం, రాజ్యసభ సభ్యుడైన కాంగ్రెస్ అగ్రనేత దిగ్విజయ్‌సింగ్ 'అడ్డా' అయిన గుణాజిల్లాలో అసోం సిఎం శర్మవిస్తృతంగా ఇప్పటికే పాదయాత్రలు చేపట్టికాంగ్రెస్ నేతలలో గుబులు పుట్టించారు. హర్యానా సిఎం మనోహర్‌లాల్ ఖట్టర్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ డిప్యూటీ సిఎంలు దేవేంద్ర ఫడ్నవిస్, బ్రిజేష్ పాఠక్ కూడా దిగ్విజయ్, కమల్ నాథ్ నియోజకవర్గాలపైనే దృష్టి కేంద్రీకరించి పాద యాత్రలు చేస్తున్నారు. తమిళనాట డిఎంకె మంత్రి, ముఖ్యమంత్రి కుమారుడైన ఉదయనిధి స్టాలిన్, కర్ణాటకమంత్రి మల్లికార్జున్ ఖర్గే కుమారుడైన ప్రియాంక ఖర్గే 'సనాతన ధర్మా'నికివ్యతిరేకంగా చేసిన వ్యాఖ్య లను తిప్పికొడుతూ బిజెపి నేతలుతీవ్ర విమర్శలు చేస్తుండడంతో కాంగ్రెస్ నేతలు అయోమయంలో పడుతున్నారు. ఆ వ్యాఖ్యలతో తమకు సంబంధం లేకపోయినా 'ఇండియా కూటమి'లో డిఎంకె ఉన్నది గనుక కాంగ్రెస్ కూడా విమర్శలను భరించవలసిందే అనే ధోరణిలో వారుసాగుతున్నారు. హిందూమతాన్ని అవమానించడమే కాంగ్రెస్ నాయకులకు తెలిసిన విషయమంటూ అసోం ముఖ్యమంత్రి శర్మ చేస్తున్న ఆరోపణలు యువ ఓటర్లపై ఎక్కువ ప్రభావం చూపే అవకాశం కనిపిస్తోంది. ఇదిలాఉండగా ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ కూడా భారీస్థాయిలోనే యాత్రలు చేపట్టడం గమనించవలసిన అంశం. బిజెపికి ఎంత మాత్రం తగ్గకుండా ప్రత్యారోపణలు చేయడం, పాదయాత్రలు చేపట్టి ఎలాగైనా అధికారంలోకి రావాలని బలాన్ని, బలగాన్ని పూర్తిస్థాయిలో వినియోగిస్తోంది. బిజెపి 'జన్ ఆశీర్వాద్‌యాత్ర'లునిర్వహిస్తుంటే, దానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ 'జన్‌ఆక్రోశ్ యాత్ర'లు జరుపుతోంది. మాజీ సిఎం కమల్‌నాథ్ కాలికి బలపం కట్టు కొని యాత్రలు నిర్విరామంగా సాగిస్తుండగా, మాజీ విపక్ష నేతలైన గోవింద్‌సింగ్, అజయ్‌సింగ్, కేంద్ర మాజీమంత్రి అరుణ్‌యాదవ్, మరికొందరు నేతలు యాత్రలు సాగిస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు. వారు సాగిస్తున్న పోటాపోటీ యాత్రలు చూస్తుంటే అధికారంకోసం వారు పడే 'కష్టం'ఆశ్చర్యం కలిగిస్తుంది. ఈ యాత్రలు ముందు ముందు మరింత ఉధృతమయ్యే అవకాశం కూడా ఉంది. ●

# ట్రూడోకు కొత్త చిక్కులు!

కెనడా

**గన్ని మోహన్**

జి20 దేశాల్లో ఆర్థికంగా అభివృద్ధిచెందిన దేశం. మరోపక్క సిక్కుజనాభా కూడా అత్యధికంగా ఉన్న దేశం. ఆర్థికంగా దినదినప్రవర్ధమానం అవుతున్న తరుణంలో ఆదేశంలో ఏర్పడిన ఖలిస్థానీ ఏర్పాటువాదం దేశ పాలకులకు ముప్పు తెచ్చిపెడుతోంది. ఖలిస్థాన్ టైగర్ ఫోర్స్ చీఫ్ అని పేర్కొంటున్న హర్‌దీప్‌సింగ్ నిజ్జర్‌ను కెనడాలోని సర్రే ప్రాంతంలో మసీదువద్దనే దుండుగులు హత్యచేసారు. దీనితో ఒక్కసారిగా కెనడా ఇంటెలిజెన్స్, భద్రతా బలగాలు అప్రమత్తం అయ్యాయి. కెనడాలోని భారత దౌత్యకార్యాలయాలపై దాడులు జరుగుతున్నాయి. దౌత్యవేత్తల సిబ్బందికూడా కొంతమందికి గాయాలయినట్లు భారత విదేశాంగ సైతం కెనడాను దౌత్యస్థాయిలో హెచ్చరించింది. ఇదిలా ఉంటే నిజ్జర్ హత్యతో ఇపుడు రెండు దేశాలమధ్య దౌత్య బంధాలకు బ్రేక్ పడింది. ఉగ్రవాదులకు, వేర్పాటువాదులకు అడ్డాగా కెనడా నిలుస్తోందని, ఖలిస్థానీ వేర్పాటువాదులకు అడ్డాగా కెనడా మారిందని, ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కెనడాకు అల్టిమేటమ్ ఇచ్చింది. అయితే ఈ తరుణంలో కెనడా ప్రధాని జస్టిన్‌ట్రూడో చేసిన వ్యాఖ్యలు ఇపుడు రెండుదేశాల దౌత్యబంధాలను దెబ్బ తీసాయనే చెప్పాలి. నిజ్జర్ హత్యలో భారత ప్రభుత్వ ఏజెన్సీల హస్తం ఉందని చేసిన వ్యాఖ్యలు భారత్‌కు గుస్సా తెప్పించాయి. భారత సార్వభౌమత్వాన్ని దెబ్బతీసే ఎలాంటి చర్యలనైనా ఉపేక్షించబోమని, విదేశీ గడ్డపైనుంచి భారత్‌కు ముప్పుతెచ్చే ఎలాంటి చర్యలకైనా మద్దతివ్వవద్దని కెనడాకు గట్టిగా అల్టిమేటమ్ ఇచ్చింది. ఇదే వాగ్వాదాలు రెండువైపులా కొనసాగుతూ రెండుదేశాలు కూడా దౌత్యవేత్తలపై వేటు వేసాయి. భారత్ మరో అడుగు ముందుకేసి కెనడా పౌరులకు వీసాలను నిలిపివేసింది. భారత కార్యాలయాల్లో వీసాల ప్రక్రియను తదుపరి ఉత్తర్వులు వచ్చేంతవరకూ నిలిపి వేయడంతో లక్షలాదిగా ఉన్న కెనడా పౌరులకు ఇపుడు సంకటపరిస్థితి ఎదురైంది. కెనడా భారత్‌ల మధ్య జరగాల్సిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కూడా నిలిచిపోయింది. ఇదిలా ఉంటే ఖలిస్థానీ నేత నిజ్జర్ హత్యకు కుట్ర జరుగుతున్నట్లు ఒక విదేశీ గడ్డపై ఉన్న ప్రైవేటు నిఘా వ్యవస్థనుంచి సమాచారం అందిందని కెనడా ఇంటెలిజెన్స్ పేర్కొంటోంది. ఫైవ్ ఐస్ ఇంటెలిజెన్స్ అలయన్స్ "పేరిట ఉన్న కెనడా, అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్" ఈ ఐదు దేశాల్లోని ఏదో ఒక దేశంనుంచి ఈ కీలక సమాచారం వెలువడిందని, ఇదే అంశాన్ని తాము భారత్‌తోకూడా పంచుకున్నట్లు కెనడా చెపుతోంది. జి20 సమావేశాలపరంగా భారత ప్రధానికిసైతం ఈ సమాచారం తెలిపినట్లు కెనడా ప్రధాని చెపుతున్నారు.



ప్రధాని జస్టిన్‌ట్రూడో

అంతేకాకుండా కెనడా జాతీయ భద్రత నిఘా సలహాదారు జోడీ థామస్ రెండుసార్లు భారత్‌కు వచ్చి నిజ్జర్ హత్యపై దర్యాప్తులో సహకారం కోరారని చెపుతున్నారు. అలాగే జి20 సదస్సుకు కూడా కెనడా ప్రధాని ట్రూడోతో కలిసి జోడీథామస్ వచ్చారని కేవలం నిజ్జర్ హత్యకు సంబంధించిన వివరాల కోసమేనని తెలుస్తోంది. ఐక్య రాజ్యసమితిలో కూడా కెనడా ప్రధాని నిజ్జర్ హత్యోదంతాన్ని భారత ప్రధాని వద్ద ప్రస్తావించానని చెప్పారు. అయితే హత్యకుగల నిజనిజాలు నిగ్గుతేల్చేందుకు దర్యాప్తులో భారత్ సహకరించాలని ప్రధాని సమితి వేదికగానే స్పష్టం చేసారు. వాస్తవానికి హర్‌దీప్‌సింగ్ నిజ్జర్‌పై భారత ప్రభుత్వం పదిలక్షల రివార్డును కూడా ప్రకటించింది మోస్ట్ వాంటెడ్ వేర్పాటువాదుల జాబితాలో ఉన్నాడు. అందుకోసమే జాతీయ దర్యాప్తుసంస్థ నిజ్జర్ కోసం వేట కూడా ముమ్మరం చేసింది. చట్టపరంగానే నిజ్జర్‌ను భారత్‌కు రప్పించేందుకు ప్రభుత్వం తనవంతు ప్రయత్నాలు చేస్తున్న క్రమంలోనే నిజ్జర్ హత్య జరిగింది. హత్యపరంగా అమెరికా సాయంతో భారత్‌పై ఒత్తిడి తెచ్చేందుకు కెనడా ప్రధాని ట్రూడో చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. దర్యాప్తులో సహకరించాలని మాత్రమే సూచన చేసింది. కెనడా తమ దేశ అంతర్గత దౌత్యవ్యవహారాల్లో మితిమీరిన జోక్యం చేసుకుంటున్నదని భారత్ ప్రత్యారోపణలు చేసింది. వారం రోజుల నుంచి కొనసాగుతున్న ఈ ఉద్రిక్తతల నేపథ్యంలో ఖలిస్థానీ వేర్పాటు వాదులు ఇచ్చిన పిలుపు కూడా ఇపుడు మరోసారి మతపరమైన విద్వేషాలను రెచ్చగొడుతోంది. ఈ దౌత్య విభేదాలకు బీజం పడింది కూడా జి20 సదస్సులోనే. భారత ప్రధాని నరేంద్రమోడీ మాట్లాడుతూ ఖలిస్థానీ వాదులు కెనడాలోని భారత దౌత్యకార్యాలయాలపై దాడులు చేస్తున్నారని ఆరోపించారు. సదస్సు జరిగిన వారం రోజుల తర్వాత ప్రధాని నిజ్జర్ హత్యలోభారత ప్రభుత్వ ఏజెంట్ల హస్తం ఉందని ఆరోపణలు చేసారు. నిజ్జర్ కెనడా పౌరసత్వం ఉన్నవాడని, నిరసన తెలిపే స్వేచ్ఛ ఉందని, సిక్కుమతస్తులకు వారి భావప్రకటనా స్వేచ్ఛ వారికి ఉందని చెపుతూ భారత్ వైఖరివల్లనే నిజ్జర్ హత్య జరిగిందన్న భావన తెరపైకి తెచ్చారు. కెనడాలో సిక్కు వేర్పాటువాదులకు స్థావరాలు ఎక్కువ ఉన్నాయి. గడచిన కొన్నేళ్లుగా ఖలిస్థానీ కార్యకలాపాలు ఉధృతం అయ్యాయి. అలాగే ఉగ్రవాదం కూడా వేళ్లూనుకుంటున్నదని నిఘా ఏజెన్సీల సమాచారం. భారత్ జాతీయ దర్యాప్తుసంస్థ ఎన్ఐఎ పదిమంది వాంటెడ్ ఖలిస్థానీ వాదుల ఫోటోలను విడుదలచేసి సంచలనం సృష్టించింది. ఇవన్నీ దర్యాప్తులో తేలాల్సిన అంశాలే. ఎటొచ్చీ రాజకీయంగా కెనడాలో ప్రతిపక్షాలకు బ్రహ్మాస్త్రం లభించినట్లయింది. ట్రూడోపై విమర్శలు ఎక్కుపెడుతున్నారు. విదేశాంగ విధానం వైఫల్యం వల్లనే నిజ్జర్ హత్య జరిగిందని, భారత్ జి20 సదస్సులో కెనడా ప్రధానికి ప్రోటోకాల్ పరంగాకూడా అవమానం జరిగిందంటూ విమర్శల స్వరం పెంచారు. ఏది ఎలా ఉన్నా ఈ ఖలిస్థానీ వేర్పాటు వాదుల హబ్‌గా నిలుస్తోందని చెపుతున్న కెనడాలో ప్రస్తుత ప్రధాని ట్రూడోకు రాజకీయంగా మరిన్ని సవాళ్లు ఎదురవుతాయనడంలో ఎలాంటి సందేహంలేదు. ●

# దేశాభివృద్ధికి రాజ్యాంగమే గీటురాయి



డా॥ కత్తి పద్మారావు

భారతీయులు లౌకికవాదులు, అనేక జాతుల సంస్కృతుల, జీవన విధానాల సమ్మేళనంతోనే భారతీయులు రూపొందారు. గోల్వాల్కర్ రాసిన 'వి అండ్ పవర్ నేషన్ హుడ్ డిఫైన్డ్' పుస్తకంలో ఒక వాక్యం చూడండి 'మనం పుట్టకముందే తల్లి గర్భంలోనే హిందువులుగా ఉన్నాం. మనం హిందువులుగానే పుట్టాం. కాని మిగిలిన వాళ్లందరూ అంటే ముస్లింలు, క్రైస్తవులు ఊరూ పేరూలేని అనామకులుగా భూమి మీదకు వచ్చారు. సున్తీ జరిగితే ముస్లిం అవుతారు. బాప్తిజం జరిగితే క్రైస్తవులు అవుతారు. పుట్టుకతో వారేమికాదు. హిందువులుగా మనం మాత్రం గర్భంలో ఉన్నప్పుడే అనేక సంస్కారాలు పొంది, హిందువులుగా తయారై అప్పుడు జన్మిస్తాం' అని గోల్వాల్కర్ రాశాడు. ఎంతఅమానుషం! ఎంత అవాస్తవం. అసలు మనిషి పుట్టుక గురించి శాస్త్ర పరిజ్ఞానం గురించి తెలిసిన ఎవరైనా అబద్ధాలు రాయగలరా? నమ్మగలరా? బంచ్ ఆఫ్ థాట్స్‌లో ఇటువంటి విషయాలెన్నో ఎదురవుతాయి. బంచ్ ఆఫ్ థాట్స్ గ్రంథమంతా విద్వేషంతో కూడి ఉంది. కాని అన్ని మతాల వారు భారతదేశంలోనే పుట్టారు. ఆయా కాలాల్లో ఆయా మతాలు స్వీకరించారు. మతం అనేది ఒక విశ్వాసానికి సంబంధించింది. మతం విద్వేషానికెళ్తే భారత దేశంలో అంతః సంఘర్షణలు పెరుగుతాయి. నిజానికి భారత దేశంలో ఆర్‌ఎస్‌ఎస్ శక్తులు ఉత్పత్తి క్రమంలో లేవు. ఉత్పత్తి అనేది మానవాభ్యుదయానికి సోపానం. ఉత్పత్తేతరమైన జీవితం అభ్యర్థనకు దారి తీస్తుంది. అందుకనే ఆర్‌ఎస్‌ఎస్, భజరంగ్‌దళ్, బిజెపి శక్తులు దేవాలయాలను, స్వాములను, యోగులను, బాబాలను, ఆశ్రమాలను ఆశ్రయించి బతుకుతున్నారు. ఆర్‌ఎస్‌ఎస్ విశ్వహిందూ పరిషత్, బిజెపి ప్రభావం తెలుగు రాష్ట్రాల మీద కూడా ఉంది. చిరుతపులులు పిల్లల్ని వేటాడుతున్న తిరుపతిలో రోజుకి 20 కోట్ల రూపాయల ఆదాయాన్ని పొందుతూ తిరుపతి లడ్డులతో, ఊరేగింపు సేవలో ప్రజలను రెచ్చగొడుతున్నారు. ప్రజలకు రక్షణ లేదు. పార్లమెంటులో ఉండే వారి ఆస్తుల మీద పరిశోధన చేసినా అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రీఫార్మ్స్ ఇలా వివరాలు వస్తున్నాయి. పెద్దల సభలో అత్యధిక ఆస్తులున్న ఎంపిలుగా తొలి రెండు స్థానాల్లో భారాస ఎంపి బండి పార్థసారధిరెడ్డి, వైకాపా ఎంపి ఆళ్ల అయోధ్య రామిరెడ్డిలు నిలిచారు. పార్థసారధి రెడ్డి ఆస్తుల విలువ రూ. 5,300 కోట్లు కాగా అయోధ్యరామిరెడ్డి ఆస్తుల విలువ రూ. 2,5,77 కోట్ల మేర ఉంది. రాజ్యసభలో 225 మంది సభ్యుల ఆస్తుల విలువ రూ. 18,210 కోట్లు కాగా, అందులో వీరిద్దరి సంపదే 43.25 శాతం ఉంది. భారాస, వైకాపాలకు చెందిన 16 మంది ఆస్తుల విలువలో వీరి వాటా ఏకంగా 86.02 శాతం. తర్వాతి స్థానంలో రూ.1001 కోట్లతో అమితాబ్ బచ్చన్ భార్య, సమాజ్‌వాది పార్టీ ఎంపి జయాబచ్చన్ నిలిచారు. ప్రస్తుత రాజ్యసభకు ప్రాతినిధ్యం వహిస్తున్న 233 మంది సభ్యుల్లో 225 మంది అఫిడవిట్‌లను పరిశీలించి ఏడిఆర్ సంస్థ ఈ వివరాలు వెల్లడించింది. రాజ్యసభలో అతిపెద్దపార్టీలుగా ఉన్న బిజెపి 85, కాంగ్రెస్ 30లకు చెందిన 115 మంది సభ్యుల మొత్తం ఆస్తుల విలువ రూ. 4.128 కోట్లయితే భారాస (7) వైకాపా (9)లకు చెందిన 16 మంది సభ్యుల ఆస్తి విలువ రూ. 9157 కోట్ల మేర నమోదైంది. ఈ వివరాలను మనం చూస్తే పార్లమెంట్ నిండా పెట్టుబడిదారులు, కాంట్రాక్టర్లు, బ్యాంకులకు డబ్బులు ఎదగోసిన వారు పార్లమెంట్‌ను ఆక్రమించారని మనకర్థమవుతుంది. ఆయా రాష్ట్రాల్లో పరిపాలిస్తున్న ముఖ్యమంత్రులను, మంత్రులను అవినీతి ఊబి కేసుల్లో ఇరికించి వారిని కూడా తమ గుప్పెట్లో



*జాతిద్వేషం, భాషా ద్వేషం, కులద్వేషం, ప్రాంతీయ ద్వేషం, మాండలిక ద్వేషం, మత ద్వేషాలతో నిరంతరం పోట్లాడుకుంటూ ఉన్న దేశాన్ని గూర్చి అంబేద్కర్ లోతుగా సామాజిక సమతా భావనలను విశ్లేషణాత్మకంగా వివరించారు. కులాన్ని ఆధునికంగా పరిశోధిస్తున్న పరిశోధకులు వెలువరి స్తున్న చారిత్రక సత్యాలన్నిటికి పునాదులు అంబేద్కర్ కూర్చారు. డా॥ బి.ఆర్ అంబేద్కర్ తన అపూర్వ పరిశోధనలో తేల్చిన అంశం అస్పృశ్యత కుల నిర్మూలన కాకుండా నాశనం కాదు. కులం, హిందూ మతం నిర్మూలింపబడకుండా నిర్మూలించబడదు. అందువలన సాంఘిక విప్లవం ద్వారా హిందూమతాన్ని కులాన్ని, అస్పృశ్యతను నిర్మూలించాలని ఆయన సిద్ధాంతీకరించారు.*

పెట్టుకోవడం మనం చూస్తున్నాం. నిజానికి కులాంతర వివాహం అనేది రాజ్యాంగ బద్ధమైన చర్య. ఎంతో మంది దళిత విద్యార్థులను అగ్రవర్ణాల, అగ్రకులాల వారిని ప్రేమించారని నెపంతో దారుణంగా చంపి కులాంతర వివాహ వ్యవస్థను ధ్వంసం చేయాలని చూస్తున్నారు. నిజానికి భారతీయ రుషులుగా చెప్పబడుతున్న వారు ఎవరిని వివాహమాడారు? వశిష్టుడు అరుంధతిని పెళ్లాడలేదా? మనం చరిత్రలోకి వెళ్తే అంబేద్కర్ అన్నట్లు భారత 'దేశమంతా సంకరజాతే. ఆ విషయాన్ని ఒప్పుకోలేక హిందువులందరు ఒక జాతని చెప్పుకున్నారు. ఇకపోతే ఈ వంశతత్వం, జాతితత్వం, వర్ణతత్వాలే భారతదేశంలో విభిన్న జీవన విధానాలకు పునాదులు వేశాయి. ఈ దేశానికి ఆర్యులు, పార్శీకులు, యవనులు, శకులు, కుషానులు, హుణులు, అహోములు, అరబ్బులు, తురుష్కులు ఇంకా ఎందరో వచ్చి స్థిరపడ్డారు. జాతి వైవిధ్యం, భాషా వైవిధ్యం అందువల్లనే కొట్టవచ్చినట్లు కనబడుతోంది. 280 భాషలు, 500 మాండలీకాలు వాడుకలో ఉన్నాయి. జాతిద్వేషం, భాషా ద్వేషం, కులద్వేషం, ప్రాంతీయ ద్వేషం, మాండలిక ద్వేషం, మత ద్వేషాలతో నిరంతరం పోట్లాడుకుంటూ ఉన్న దేశాన్ని గూర్చి అంబేద్కర్ లోతుగా సామాజిక సమతా భావనలను విశ్లేషణాత్మకంగా వివరించారు. కులాన్ని ఆధునికంగా పరిశోధిస్తున్న పరిశోధకులు వెలువరిస్తున్న చారిత్రక సత్యాలన్నిటికి పునాదులు అంబేద్కర్ కూర్చారు. డా॥ బి.ఆర్ అంబేద్కర్ తన అపూర్వ పరిశోధనలో తేల్చిన అంశం. అస్పృశ్యత కుల నిర్మూలన కాకుండా నాశనం కాదు. కులం, హిందూ మతం నిర్మూలింపబడకుండా నిర్మూలించబడదు. అందువలన సాంఘిక విప్లవం ద్వారా హిందూమతాన్ని కులాన్ని, అస్పృశ్యతను నిర్మూలించాలని ఆయన సిద్ధాంతీకరించారు. ఈ శాస్త్రీయ సిద్ధాంతానికి హిందూ సమాజమంతా తల్లడిల్లింది. దీనికి ప్రత్యామ్నాయంగా బౌద్ధ మతాంతీకరణ చెందాలనే అంబేద్కర్ పిలుపు మొత్తం మౌఢ్య కుడ్య ప్రాకారాలను కుదిపివేసింది. కుల నిర్మూలనే ప్రధానమైన పరిష్కారం రక్త సమ్మేళనం. కులాంతర, వర్ణాంతర వివాహ ఆచరణ కుల నిర్మూలనకు ప్రధాన వాహిక అని అంబేద్కర్ చేసిన సిద్ధాంతాలకు హిందూ ధార్మిక లోకం హతాహతం అయింది. ఈ సిద్ధాంతాలకు ప్రత్యామ్నాయ ప్రబోధాన్నివ్వాలని గాంధీ ప్రయత్నం చేశాడు. 1936 ఆగస్టు 15న గాంధీ అంబేద్కర్ కుల నిర్మూలనా సిద్ధాంతాన్ని విభేదిస్తూ ఇలా రాశారు. వర్ణం, ఆశ్రమం అనేవి కులాలతో సంబంధం లేని వ్యవస్థలు. వర్ణం చెబుతున్నదేమిటంటే అనువంశికమైన వృత్తులను అనుసరించి ఎవరి తిండిని వారు సంపాదించుకోవాలని, మన హక్కుల్నికాక, మన బాధ్యతల్ని వర్ణధర్మం నిర్వచిస్తుంది. మానవ సంక్షేమానికి అనుకూలంగా ఉండే వృత్తులను ప్రతి మానవుడు అనుసరించాలని దీని ఉద్దేశ్యం. గాంధీ గారి ఆలోచనలను అంబేద్కర్ ఆనాడే ఖండించాడు. మీరు వైశ్యులైనప్పుడు మీరువ్యాపార వృత్తినే చేయాలి కదా? రాజకీయాలలోకి ఎందుకు వచ్చారని ప్రశ్నించారు. అంతేకాదు జవహర్‌లాల్‌నెహ్రూ కాశ్మీర్ పండిట్ కాదా? పౌరోహిత్యం చేయకుండా ప్రధానమంత్రిని ఎందుకు కోరుకుంటారు? అలాగే రాజేంద్రప్రసాద్‌గారు కాయస్తుడు కదా! వ్యవసాయం చేయకుండా ఆయన ఎందుకు రాజకీయ పదవులు కోరుకున్నారు? నీకొక న్యాయం? దళిత బహుజన స్త్రీలకు ఒక న్యాయమా? ఆనాడే అంబేద్కర్ నిలదీశారు. ఈనాడు ఆర్‌ఎస్‌ఎస్, బిజెపి రాజ్యాంగాన్ని రద్దు చేసి మతోన్మాద, కులోన్మాద సౌధం మీద భారతదేశాన్ని చీకటి రాజ్యంగా చేయాలని చూస్తున్నారు. కానీ అది వారికి సాధ్యం కాదు. ఎందుకంటే ప్రపంచమంతా ఈ రోజు అంబేద్కర్ భావజాలంలోకి ప్రజాస్వామ్య, లౌకికవాద, సామ్యవాద, శాస్త్రీయవాద, సిద్ధాంత భూమిక మీద పునర్నిర్మించబడుతుంది. అందుకే ఈ సందర్భంగా లౌకికవాద, పురోగామి శక్తులందరు అంబేద్కర్ ఆలోచనా విధానంలో, భారతదేశ పునరుజ్జీవనానికి పాటుపడాల్సిన సమయం ఆసన్నమైంది. పోరాడితే ఏమీ లేదు బానిస సంకెళ్లు తప్ప. ●

# గుంటూరు వార్త

## వివిటి ఏపి విశ్వవిద్యాలయం మూడవ స్నాతకోత్సవం

మంగళగిరి, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్,అమరావతిలోని వివిటి ఏపి విశ్వవిద్యాలయ మూడవ స్నాతకోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిటైర్డ్ జడ్జ్,చైర్మన్,జ్యూడిషియల్ ప్రివ్యూ కమిటీ డాక్టర్ జస్టిస్ బి.శివశంకరరావు,గౌరవాతిథిగా డైరెక్టర్ మైక్రోసాఫ్ట్ ఆశిష్‌శర్మ హాజరయ్యారు.వివిటి విశ్వవిద్యాలయ ఫౌండర్ అండ్ చాన్సలర్ డాక్టర్ జి.విశ్వనాథన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ముఖ్యఅతిథిగా డాక్టర్ జస్టిస్ బి.శివశంకర రావు మాట్లాడుతూ స్నాతకోత్సవంలో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు.నిరంతర శ్రమ,అంకితభావం విద్యార్థుల విజయానికి కృషిచేస్తాయని వారు సాధించిన విజయాలకు ప్రతీకగా ఈ స్నాతకోత్సవం నిలుస్తుందన్నారు.గౌరవాతిథి ఆశిష్‌శర్మ మాట్లాడుతూ కష్టపడి,అంకితభావంతో పనిచేసే విద్యార్థులు సవాళ్ళు,సమస్యలు ఎదైనా వాటినుంచి తమ విజయాలకు బాటలు వేసుకొని జీవితంలో అభివృద్ధి చెందుతారని స్నాతకోత్సవం అనేది అంతం కాదని అది నిరంతర అభ్యాసానికి నాంది అని తెలియజేశారు.వివిటి ఫౌండర్ అండ్ చాన్సలర్ డాక్టర్ జి.విశ్వనాథన్ మాట్లాడుతూ వివిటి-ఏపి విశ్వవిద్యాలయంలో స్నాతకోత్సవంలో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు.వివిటి




విశ్వవిద్యాలయం అకడమిక్ ఎక్సలెన్సను పెంపొందించడం భవిష్యత్ నాయకులను రూపొందించడంలో అంకితభావం కలిగి ఉందన్నారు.ఈ స్నాతకోత్సవం 2023బ్యాచ్ విద్యార్థులు ప్రదర్శించిన కృషి,సంకల్పం,స్థితిస్థాపకతకు స్నాతకోత్సవం నిదర్శనంగా నిలుస్తుందని తెలిపారు.ఈ స్నాతకోత్సవంలో క్లాస్ ఆఫ్ 2023 చెందిన 1611మంది పట్టభద్రులు డిగ్రి పట్టాలను అందుకున్నారు.అలాగే 16మంది బంగారు పతకాలు,70మంది ర్యాంకులు సాధించారు.పిహెచ్‌డి -34, ఎంటెక్ (విఎల్ఎస్ఐ)-6, ఎంటెక్(5ఇయర్స్ ఇంటిగ్రేటెడ్ సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్)-246, బిటెక్ (కంప్యూటర్ సైన్స్)-547, బిటెక్ (కంప్యూటర్ సైన్స్-ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్)56 , బిటెక్ (కంప్యూటర్ సైన్స్-డెటా అనలిటిక్స్) -167, బిటెక్ (కంప్యూటర్ సైన్స్-నెట్‌వర్కింగ్ సెక్యూరిటీ -208 , బిటెక్ (ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ -119, బిటెక్ ((ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విత్ ఎంబెడెడ్ సిస్టమ్స్) - 51, బిటెక్ (ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విత్ విఎల్ఎస్ఐ) -29, బిటెక్ (మెకానికల్ ఇంజనీరింగ్)-22, బిబిఏ -29, బిబిఏ (బిజినెస్ అనలిటిక్స్') -14, ఎమ్మెస్సీ(ఫిజిక్స్) -5, ఎమ్మెస్సీ (కెమిస్ట్రీ) 27, ఎమ్మెస్సీ (డేటా సైన్స్) -51 మంది డిగ్రీలు పొందాలని తెలిపారు.కార్యక్రమంలో వివిటి వైస్ ప్రెసిడెంట్ శంకర్ విశ్వనాథన్,విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ డాక్టర్ ఎస్‌వి కోటారెడ్డి,రిజిస్ట్రార్ డాక్టర్ జగదీష్ చంద్ర ముదిగంటి, డీన్ అకాడమిక్స్ డాక్టర్ ఎన్ మధుసూదనరావు,డిప్యూటి డైరెక్టర్,స్టూడెంట్ వెల్ఫేర్ డాక్టర్ ఖాదీర్‌పాషా విద్యార్థులు,అధ్యాపకులు పాల్గొన్నారు.

## 'ఎస్సీ,ఎస్టీ,బిసి మైనార్టీ మహిళలకు బిల్లులో ప్రాధాన్యత ఉండాలి'

గుంటూరు విద్య, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త : మహిళా రిజర్వేషన్ బిల్లులో ఎస్సీ,ఎస్టీ,బిసి మైనార్టీ మహిళలకు ప్రత్యేక వాటా కల్పించాలి .. --భీమ్ భారత్ రాష్ట్ర అధ్యక్షులు పాగళ్ళ ప్రకాష్ డిమాండ్ చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లులో ఎస్సీ,ఎస్టీ,బిసి మైనార్టీ మహిళలకు ప్రత్యేక వాటా కల్పించాలని శుక్రవారం అరండల్‌పేటలోని భీమ్ భారత్ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది.కార్యక్రమంలో పాగళ్ళ ప్రకాష్ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజల్ని మభ్య పెట్టేందుకు మహిళా రిజర్వేషన్ బిల్లును తెరపైకి తెచ్చి పాత విధానాన్ని



అమల్లోకి తెస్తున్నట్లు ఎస్సీ,ఎస్టీ,బిసి మైనార్టీ మహిళలను విస్మరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.1996లో ప్రవేశపెట్టిన బిల్లునే అందులో ఉన్న లోపాన్ని సవరించకుండానే పాతబిల్లుని యధాతధంగా ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం బిజేపి లోకసభలో ప్రవేశపెట్టింది.నూటికి 80మందిగా ఉన్నటువంటి బహుజన మహిళలకు ప్రాతినిధ్యం లేని మహిళా చట్టం 20శాతం గా ఉన్నటువంటి ఆధిపత్య కులాల మహిళలకు పరిమితం అవుతుందని ఆవేదన వ్యక్తంచేశారు. భీమ్ భారత్ రాష్ట్ర నాయకులు బోరుగడ్డ విల్సన్‌రాజు,దొడ్డ రాజేంద్రప్రసాద్,భీమ్ భారత్ జిల్లా నాయకులు ఎర్రగుంట్ల సుజాతరావు,పసుమర్తి రమేష్,భీమార్మ మహిళా నాయకులు ఎస్‌కె బాజీ,డి.పద్మ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## కళ్ళంలో ఘనంగా సంకల్ప్ వేడుకలు ప్రారంభం

గుంటూరు కల్చరల్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త : కళ్ళం హరనాధరెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల్లో సంకల్ప్-2023 జాతీయస్థాయి విద్యార్థుల టెక్నికల్,మేనేజ్‌మెంట్ సదస్సు



వేడుకలు గొప్పగా ప్రారంభమైనట్లు కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం.ఉమాశంకర్‌రెడ్డి తెలిపారు.ఈ వేడుకల సందర్భంగా రాష్ట్ర,జాతీయ స్థాయిలో ఇంజనీరింగ్,మేనేజ్‌మెంట్ విద్యార్థులు 2500మందికి పైగా పాల్గొని వివిధ విభాగాల్లో పేపర్ ప్రజంటేషన్,టెక్నికల్ క్విజ్,హేకథాన్,కోడింగ్ టెస్ట్ ట్రెజరర్ హంట్,మార్కెట్ మేకర్స్,బిజినెస్ క్విజ్ మొదలైన పోటీల్లో పాల్గొన్నారు.ఈ సంకల్ప్-2023ప్రారంభ వేడుకలకు ముఖ్యఅతిధిగా ప్రొఫెసర్ డి.వి.రామకోటిరెడ్డి పాల్గొని ప్రసంగిస్తూ ప్రస్తుత సాంకేతిక పురోగతిలో ఐటి రంగంలోనే కాకుండా వివిధ పారిశ్రామిక వస్తు ఉత్పత్తి,గిడ్డంగి,ఫుడ్ ప్రాసెసింగ్ తదితర విభాగాల్లో ఐటి ఆధారిత ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవడానికి విద్యార్థులు వివిధ సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని తెలియజేశారు.సభలో కళాశాల చైర్మన్ కళ్ళం మోహనరెడ్డి,వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్వరరెడ్డి,ప్రిన్సిపాల్ డాక్టర్ బిఎస్‌బి రెడ్డి,సంకల్ప్ సదస్సు కన్వీనర్ జెవికె రత్నం,కళాశాల డీన్ ఉపాధి కల్పన విభాగం డాక్టర్ పిఎల్ మాధవరావు,కళాశాల మరియు 50కళాశాలలకు పైగా ఇంజనీరింగ్ విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## 'చెంచాలే నేతలయితే .. సభను జయప్రదం చేయండి'

గుంటూరు కల్చరల్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త : ప్రజలు విలువలతో కూడిన పరిపాలన దక్షత కలిగి ఉన్న నేతలను కోరుకుంటున్నారని భారతదేశ చరిత్రలో 24సెప్టెంబర్ 1932 అనేది చీకటి రోజు,తెల్లదొరల నుంచి నల్లదొరలు అధికారాన్ని పొందడానికి ఎస్సీ,ఎస్టీల రాజకీయ స్వేచ్ఛను హరించడం జరిగిందని బీమ్ భారత్ రాష్ట్ర అద్యక్షులు పాగళ్ళ ప్రకాష్ తెలిపారు.స్థానిక అరండల్‌పేటలోని భీమ్ భారత్ కార్యాలయంలో చెంచాలే నేతలయితే అనే కరపత్రాలు ఆవిష్కరించడం జరిగింది.డాక్టర్ సిహెచ్ శివరామకృష్ణ (చీఫ్ అడ్వయిజర్ బ్లూ వింగ్స్ ఫౌండేషన్) అధ్యక్షతన నిర్వహిస్తున్న "చెంచా లే నేతలైతే" అనే రాష్ట్ర సదస్సు విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో ఈనెల 24ఆదివారం ఉదయం 10గంటలకు సదస్సు జరుగును.కార్యక్రమంలో ముఖ్యఅతిధులుగా సతీష్‌చంద్ర (సీనియర్ జర్నలిస్టు,ఇండియన్ పొలిటికల్ లీడర్‌షిప్ వ్యవస్థాపకుల) మెకా సత్యబాబు (డిసిపి విజయవాడ),డాక్టర్ పులిదిండి వేణుగోపాల్ (పొ.విఐటి యూనివర్సిటీ తమిళనాడు), బొనిగల రామరావు (దళిత హిస్టరీ),ఉన్నవ వినయ్ (డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏపి ట్రాన్స్‌కో),సుక్కరామ్ నర్సయ్య(కవి,సింగర్) పాల్గొంటారు.ఈ కరపత్రావిష్కరణ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు బత్తుల అనిల్,భీమ్‌సేన సేవాదళ్ నలుపు నీలాంబరం,బత్తుల విల్సన్ అంబేద్కర్ ఫూలే లీటరేచర్,సునీల్ మామిడి రీసెర్చ్ స్కాలర్ నాగార్జున యూనివర్సిటీ,బోరుగడ్డ విల్సన్‌రాజ్,దొడ్డ రాజేంద్రప్రసాద్,భీమ్ భారత్ మహిళా నాయకులు ఎస్‌కె బాజీ,బి.పద్మ తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ సంగీతం అజరామరం

### --ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ ఓఎస్డీ డాక్టర్ ఎం.ప్రభాకర్

గుంటూరు కల్చరల్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త : భారతీయ సంగీతానికి పశుపక్షాదులు ప్రకృతి పరవశిస్తుండడం జగమెరిగిన సత్యం అని ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఓఎస్డీ డాక్టర్ ఎం.ప్రభాకర్ అన్నారు.ప్రముఖ డోలు విద్వాంసులు,లయబ్రహ్మ భూసురపల్లి ఆదిశేషయ్య ఆరాధన ఉత్సవం స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలోని పద్మావతి కళ్యాణ వేదికపై ఘనంగా




నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మ తలపులు పుస్తకాన్ని ఆవిష్కరించిన అనంతరం భూసురపల్లి ఆదిశేషయ్య సంగీత పురస్కారం కేంద్ర సంగీత నాటక అకాడమీ పురస్కార గ్రహీత నాధ భగీరధ ద్వారం దుర్గా ప్రసాదరావు కు అందజేశారు.సభకు సాహిత్య వేత్త మోదుగుల రవికృష్ణ అధ్యక్షత వహించగా కార్యక్రమంలో నాగార్జున విశ్వవిద్యాలయం విశ్రాంత ఆచార్యులు ఎం.కోటేశ్వరరావు,డాక్టర్ సెట్లం చంద్రమోహన్,ఆలయ కమిటీ అధ్యక్షులు చిట్టిపోతు మస్తానయ్య,డాక్టర్ భూసురపల్లి వెంకటేశ్వర్లు విజయలక్ష్మీ,రాహుల సురేష్‌బాబు,ప్రదీప్తి ప్రహ్లాదుడు,మౌనిక వేదవ్యాసుడు,తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ అభ్యర్థుల దేహదారుఢ్య పరీక్షలు

గుంటూరు క్రైమ్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త : గుంటూరు రేంజ్ పరిధికి సంబంధించి ఎస్సై ఉద్యోగాల ప్రాధమిక రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు గుంటూరు పోలీసు పెరేడ్ గ్రౌండ్స్ మైధానంలో పురుషులు,మహిళల అభ్యర్థుల దేహదారుఢ్య పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతూ ఉన్నాయి.ఈ సందర్భంగా గుంటూరు రేంజ్ ఐజి పాల్‌రాజు మాట్లాడుతూ వర్షం కారణంగా వాయిదా పడిన ఎస్సై అభ్యర్థుల సెలక్షన్స్ పెరేడ్ గ్రైండ్స్‌లో శనివారం పురుషులు మరియు



మహిళలకు దేహదారుఢ్య పరీక్షలు నిర్వహిస్తునానమన్నారు.అదేవిధంగా ఈ పరీక్షలకు రేంజ్ పరిధిలోఉన్న డిఎస్పీలు,ఇన్‌స్పెక్టర్స్,ఎస్సైలు,ఎఆర్ ఆర్ఐలు ,పోలీసు సిబ్బంది ద్వారా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటుచేసి ఎటువంటి అనుమానాలకు నిష్పక్షపాతంగా పారదర్శకంగా పోటీ నిర్వహిస్తున్నామని అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకొని తగిన ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు.దేహ దారుఢ్య పరీక్షలకు పురుషుగు,మహిళా అభ్యర్థులు కలసి 915మంది హాజరైయ్యారని వీరందరికీ ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్టులు 1600మీ పరుగు,100మీటర్ల పరుగు,లాంగ్ జంప్ పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు.హాజరైనప 915మంది లో 415మంది అర్హత సాధించినట్లు తెలిపారు.పరీక్షల సమయంలో రేంజ్ ఐజి పాల్‌రాజు,మంగళగిరి కమాన్‌డెంట్ సుబ్బారెడ్డి,అడ్మిన్ ఏఎస్పీ సుప్రజ,డిసిఆర్‌బి డిఎస్పీ శ్రీనివాసరావు,ఎఆర్ డిఎస్పీ చంద్రశేఖర్‌రావు,ఆర్ఐ లు రాజారావు,థామస్‌రెడ్డి,రమేష్ కృష్ణన్,రాఘవయ్య,నగరంపాలెం సిఐ హైమారావు,సిఐ టు ఐజి సుధాకర్,శ్రీనివాసరావు,బ్రహ్మ నాయుడు,మినిస్టీరియల్ సిబ్బంది అధికారులు సిఐలు,ఎస్సైలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు శ్రీకృష్ణదేవరాయ, కాపు సేవా సమితిచే ఉపకారవేతనాల పంపిణీ

గుంటూరు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త ప్రతినిధి: స్థానిక అరండల్‌పేట తులసి భవన్‌లో కాపు సేవా సమితి పొన్నూరు శాఖ ప్రతినిధులు శనివారం తులసి సంస్థల అధినేత తులసి రామచంద్రప్రభుని మర్యాదపూర్వకంగా కలిశారు. కాగాఆదివారం పొన్నూరుసాయి దివ్య ఫంక్షన్ హాలులో జరిగే పేద విద్యార్థుల ఉపకారవేతనాల పంపిణీకి తులసి రామచంద్రప్రభుని ఆహ్వానించారు. కృష్ణదేవరాయ ఎయిర్ ఫర్ పూర్ అండ్అండర్ ప్రివిలైజ్డ్ ట్రస్టీ తులసి రామచంద్రప్రభు రూ.2లక్షలు, మరియు కాపుసేవా సమితి పొన్నూరుశాఖ రూ.2లక్షలు అందజేయనున్నారు. 120 మంది విద్యార్థులకు రూ.4లక్షల ఉపకారవేతనాలు పంపిణీ జరగనున్నట్లు తెలిపారు.

## ప్రజల నుంచి చంద్రబాబును విడదీయం ఎవరితరం కాదు

గుంటూరు క్రైమ్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రజల నుంచి చంద్రబాబును విడదీయం ఎవరితరం కాదని తెలుగుదేశం పార్టీ గుంటూరు నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ అన్నారు.పొన్నూరు నియోజకవర్గం,గుంటూరు తూర్పు,పశ్చిమ నియోజకవర్గంలలో జరిగిన బాబుతో నేను నిరసన దీక్షల్లో డేగల ప్రభాకర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా డేగల మాట్లాడుతూ చంద్రబాబును ఎదుర్కోలేక ప్రజల నుంచి ఆయన్ను దూరం చేయాలనే అక్రమంగా అరెస్టు చేశారని మండిపడ్డారు.అవినీతి కేసుల్లో పదేళ్ళు బెయిల్‌పై బయట ఉన్న జగన్‌రెడ్డి ప్రజాసేవకుడైన చంద్రబాబుని అన్యాయంగా జైలుకు పంపాడు.టిడిపి హాయాం లో యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా ఎంతోమంది యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చారన్నారు.రాజకీయ కక్ష్యతోనే చంద్రబాబుపై అక్రమ కేసు పెట్టారు.టిడిపి నేతలపై అక్రమ కేసులు పెట్టి



జగన్ ఇబ్బందులకు గురిచేస్తున్నారు.సిఐడి అనే వ్యవస్థను వైసీపీ సొంతజాబు సంస్థగా ఉపయోగించుకుంటుందని మండిపడ్డారు.సిఐడి చీఫ్ యూనిఫామ్‌కి బదులుగా వైసీపీ కండువా కప్పుకోవాలన్నారు.వైసీపీ అధినేత వారి అనుచరగణం తగుమూల్యం చెల్లించుకునే సమయం త్వరలోనే ఉందని హెచ్చరించారు.చంద్రబాబు నిర్ధోషిగా బయటకు వచ్చిన రోజున ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఎక్కడ ఉంటాడో కూడా తెలియని పరిస్థితి నెలకొంటుందని గుర్తుచేశారు.కడిగిన ముత్యంలా చంద్రబాబు బయటకు వస్తారన్నారు.

## నేడు 'అవగాహన'లో ఆరోగ్యసభ

గుంటూరు కల్చరల్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త : అవగాహన సంస్థ గత పది సంవత్సరాలనుండి క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న ఆరోగ్యసభల్లో భాగంగా ఈవారం నేత్ర సమస్యలు,వ్యాధులు,చికిత్సలపై ఆరోగ్యసభ ఏర్పాటు చేయబడిందని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు.24వ తేది ఆదివారం ఉదయం సంస్థ కార్యాలయంలో నిర్వహించబడే ఆరోగ్యసభకు డాక్టర్ జి.రాజేష్ ప్రధాన వక్తగా పాల్గొంటారన్నారు.

## (తెలుగు సాహిత్యానికి వెలుగుజాడ గురజాడ'

గుంటూరు కల్చరల్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త : తెలుగువారి వెలుగుజాడ మన గురజాడ అని,నవ్య కవిత్వానికి వేగుచుక్కలా నిలిచి మూఢ నమ్మకాలను ఎదిరించి సత్యం బోధించి శాస్త్రజ్ఞానాన్ని సమూలంగా అభ్యసించాలని చాటిన క్రాంతదర్శి గురజాడ అప్పారావు అని అవగాహన సంస్థ సభ్యులు నివాళులర్పించారు.కార్యక్రమంలో విశ్రాంత ప్రిన్సిపాల్,సాహితీవేత్త ముప్పాళ్ళ వి.ఎస్.ప్రసాదరావు,రచయిత్రి పింగళి భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

## 'జాషువా పద్యరచన ఆదర్శనీయం'

గుంటూరు కల్చరల్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త : చక్కటి తేటతెలుగు పదాలతో పద్యరచనను చేసిన జాషువా పద్యరచన తర్వాత తరం పద్యకవులకు ఆదర్శనీయం అని కేంద్ర విశ్వవిద్యాలయం,హైదరాబాద్ విశ్రాంతాచార్యులు బేతవోలు రామబ్రహ్మం అన్నారు.స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలోని అన్నమయ్య కళావేదికపై




జాషువా కళాపీఠం ఆధ్వర్యంలో మహాకవి జాషువా 129వ జయంతి వారోత్సవాల్లో భాగంగా జాషువా పద్యానికి పట్టాభిషేకం కార్యక్రమం జరిగింది.తొలుత జాషువా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ముఖ్యఅతిథిగా ఆచార్య రామబ్రహ్మం మాట్లాడుతూ పద్యరచన పదికాలలపాటు సజీవంగా ఉండేలా తెలుగు భాషాభిమానులు కృషిచేయాలన్నారు.తెలుగు పద్యం బ్రతకాలంటే పద్యరచన చేసిన కవియో,పఠించినవారో కాదని వేదికపై గొంతెత్తి ఆలాపించిన వారే పద్యాన్ని బ్రతికిస్తారన్నారు.సభకు మాజీ ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్ అధ్యక్షత వహించారు.సభలో

## విద్యార్థులు సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలి

మంగళగిరి, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త : విద్యార్థులు చదువుతోపాటు సామాజిక స్పృహ కలిగి సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలని విజే డిగ్రీ కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ ప్రెగడ రాజశేఖర్ తెలిపారు.గణపతి నగర్‌లోని విజే డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్1 మరియు 2 యూనిట్ల ఆధ్వర్యంలో ఆపద్బాంధు సేవాసమితి సహకారంతో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని శనివారం రాజశేఖర్ ప్రారంభించారు.కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రక్తదానం చేయడం అంటే మరో




మనిషికి ప్రాణం పోయడమేనని,మనిషి ప్రాణాలుఎంతో విలువైనవని,విద్యార్థులు ప్రతి 3నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చని కుల,మత,ధనిక,పేద,తేడాలు లేకుండా మనిషిని రక్తం కాపాడుతుందని తెలియజేసి రక్తదానం చేస్తున్న విద్యార్థులను అభినందించారు.కార్యక్రమానికి హాజరైన ఆపద్బాంధు సేవా సమితి ప్రెసిడెంట్ జె.అంజనేయులు మాట్లాడుతూ రక్తదానం వల్ల ఆరోగ్యంపూ ఎలాంటి ప్రభావం ఉండదని సమాజాభివృద్ధిలో పాలుపంచుకోవడం తమ బాధ్యతగా విద్యార్థులు గుర్తుంచుకోవాలని తెలియజేశారు.కళాశాల విద్యార్థిని విద్యార్థులకు బ్లడ్ గ్రూప్ పరీక్షలు నిర్వహించి వారి గ్రూపులను తెలియజేశారు.సుమారు 50మంది రక్తదారనం చేసి స్ఫూర్తిగా నిలిచారు.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నాదేళ్ళ శ్రీనివాసరావు,వైస్ ప్రిన్సిపల్ గంజి లక్ష్మీ,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు శిఖా శంకర్,సురేష్‌బాబు,ఆపద్బాంధు సేవా సమితి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీల్లో మధుబాబుకు ద్వితీయస్థానం

మంగళగిరి, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త : గుంటూరు జిల్లా మంగళగిరి-తాడేపల్లి నగర కార్పొరేషన్ పరిధిలో గల నవులూరు కు చెందిన మెడకాయల మధుబాబు జిల్లా,రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ క్రీడల్లో కొన్నాళ్ళుగా వరుస విజయాలు సాధిస్తున్నాడు.ఈ నేపధ్యంలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో జరుగుతున్న 36వ ఇంటర్ డిస్ట్రిక్ట్ స్టేట్ లెవల్ అథ్లెటిక్ మీట్ హార్డిల్స్‌లో మధుబాబు పాల్గొనడం జరిగింది.వర్సిటీ క్రీడా ప్రాంగణంలో జరిగిన అండర్ 18పురుషుల విభాగంలో 400మీ,హార్డిల్స్‌లో మధుబాబు ద్వితీయ స్థానం కైవశం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కొంతకాలంగా అథ్లెటిక్స్ క్రీడల్లో రాణిస్తూ వరుస విజయాలు సాధిస్తున్న మధుబాబుకు విజేత స్పోర్ట్స్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పివిఎస్‌బి సత్యనారాయణ, వెంకట్రావులు అభినందనలు తెలిపారు.అలాగే




మధుబాబుకు శిక్షణ ఇస్తూ తన విజయానికి కారణమైన కోచ్ కృష్ణమోహన్‌కు ఈ సందర్భంగా ప్రత్యేక అభినందనలు తెలిపారు.అలాగే మంగళగిరి కి చెందిన పలువురు మాజీ క్రీడాకారులు,మంగళగిరి కి చెందిన పలువురు సీనియర్ జర్నలిస్టులు,మధుబాబు స్నేహితులు,బంధువులు అభినందనలు తెలిపారు.

## ఏపి సమాజ్‌వాది తాత్కాలిక రాష్ట్ర సమన్వయ కమిటి ఎంపిక

మంగళగిరి, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త : సమాజ్ వాది పార్టీ (ఏపి) రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ బాడీ సమావేశం మంగళగిరి-చినకాకాని వివాహ భోజనంబు హోటల్లో శనివారం జరిగింది.సమావేశానికి



రాష్ట్ర అధ్యక్షులు పాశం వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు.సమావేశంలో బి.మధు ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా తాత్కాలిక రాష్ట్ర సమన్వయ కమిటిని ప్రకటించారు.అన్ని జిల్లాల నుండి జిల్లా అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.సమావేశంలో రవికిరణ్ యాదవ్,అంగడాల పూర్ణచంద్రరావు,ఆకురాతి మురళీకృష్ణ,బాజీ,శివరామ్ ,తేజోవతి,పాండురంగారావు ,గొర్ల శ్రీనివాస్,కళ్యాణ్,దినేష్,సదాశివరావు,సాంబశివరావు,ముస్తఫా పాల్గొన్నారు.సమావేశంలో 12 విభాగాలకు తాత్కాలిక కమిటీలను ప్రకటించారు.సమావేశంలో సమాజవాది పార్టీ ఎపీ ఇన్‌చార్జ్ జగదీష్,మనోహర్,దుర్గారావు,బొంత చందు,ఫరీదా,మాణిక్యాల వెంకటేశ్వరరావు,మర్రి వెంయ్య,మర్రి మోహనరావు,మర్రి వెంకటాద్రి,రామ్మోహనరావు,నాగరాజు,పిన్నబోయిన శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ

## సంబరంగా వినాయక వేడుకలు ...లడ్డూ ప్రసాదం వేలం

గుంటూరు కల్చరల్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త : స్థానిక రాజేంద్రనగర్ రెండోలైన్ లోని యాగంటి క్యాజిల్ అసోసియేషన్ 9వ గణపతి మహోత్సవాలు 3రోజులపాటు నిర్వహించి,డప్పువాయిద్యాలతో సంబరంగా అమరావతి కృష్ణానదిలో నిమజ్జనానికి బయలుదేరారు.అసోసియేషన్ ప్రెసిడెంట్ కె.బి.నందికేశ్వరరావు,వైస్ ప్రెసిడెంట్ కె.వి.రమణ,కార్యదర్శి వై.రమణల ఆధ్వర్యంలో వినాయకుడికి విశేష పూజలు జరిగాయి.అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు విశేష అన్నప్రసాద్ వితరణ జరిగిందిన.కృష్ణారావు దంపతులు లడ్డును వేలంలో రూ.10వేలకు గెలుచుకున్నారు.అనంతరం నిమజ్జనానికి సాగారు.సాంస్కృతిక కార్యక్రమాల్లో మొదటిరోజు లక్ష్మీలత సంకీర్తన గానం జరిగింది.రెండోరోజు సినీ సంగీత విభావరి జరిగింది.

# కొనసాగుతున్న తెదేపా శ్రేణుల నిరసన

## రోజురోజుకూ పెరుగుతున్న మద్దతు

చిలకలూరిపేట,సెప్టెంబర్23,ప్రభాతవార్త: పట్టణంలో టిడిపి కార్యాలయంలో టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహారదీక్ష నేటికి 11వరోజుకు చేరుకుంది. కాగా జరుగుతున్న రిలేనిరాహారదీక్షకు వివిధ పార్టీలు, ప్రజాసంఘాల నుంచి రోజురోజుకు మద్దతు



పెరుగుతుందని టిడిపి నాయకులు తెలిపారు. శనివారం టిడిపి కార్యాలయంలో జరుగుతున్న రిలేనిరాహార దీక్షకు టిఎన్ఎస్ఎఫ్ తన మద్దతు ప్రకటించి దీక్షలో పాల్గొనటం జరిగింది. అదేవిధంగా సిపిఐ, ఏఐటియుసిలు నాయకులు కూడా సంఘీభావం ప్రకటించి దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దీక్షలో పాల్గొన్న వివిధ పార్టీల నాయకులు మాట్లాడుతూ ఢిల్లీలో దండాలు పెట్టి తన జోలికి రాకుండా జగన్ చూస్తున్నారన్నారు. 11వరోజు చేపట్టిన రిలేనిరాహారదీక్షకు మద్దతుగా సిపిఐ నాయకులు పేలూరి రామారావు, చెరుకుపల్లి నిర్మల, తాళ్లూరి బాబూరావు, దాసరి వరహాలు తదితరులు పాల్గొని మద్దతు తెలియచేశారు.

## 'వ్యాసనాలకు యువత దూరంగా ఉండాలి'

చిలకలూరిపేట,సెప్టెంబర్23,ప్రభాతవార్త: మన దేశ సంపద అయిన యువత వ్యసనాలకు లోనై భవిష్యత్‌ను ఆరోగ్యాన్ని చెడగొట్టుకుంటుందని ప్రముఖ స్వచ్ఛంద సేవాసంస్థ ఓయాసిస్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ అధ్యక్షురాలు, మాజీ శాసనసభ్యురాలు డాక్టర్ కందిమళ్ల జయమ్మ అన్నారు. ఓయాసిస్ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని వాసవీ



గ్రాండ్ నందు సేవ్‌ద యూత్–సేవ్‌ద ఫ్యూఛర్ అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన డాక్టర్ జయమ్మ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ వ్యసనాలకు లోనయిన యువత కుటుంబానికి, సమాజానికి ఉపయోగపడకుండా నిర్వీర్యం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మోడరన్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూట్ విద్యాసంస్థలకు చెందిన 400మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఓయాసిస్ సలహాసంఘ సభ్యులు మానం శ్రీనివాసరావు, మోడరన్ విద్యాసంస్థల అధినేత చేబ్రోలు మహేష్, ఓయాసిస్ ప్రధాన కార్యదర్శి కరణం విజయలక్ష్మి, ఓయాసిస్ డైరక్టర్లు కోలా విజయలక్ష్మి, డాక్టర్ పి ప్రఫుల్లాదేవి, డాక్టర్ అశ్విని, మారెళ్ల ఇందిర, సంధ్య, ఎస్‌కె సుభాని, కందిమళ్ల నారాయణమూర్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రోడ్డుప్రమాదంలో విద్యార్థి మృతి

చిలకలూరిపేట,సెప్టెంబర్23,ప్రభాతవార్త: పట్టణంలోని అడ్డరోడ్డు సెంటర్‌వద్ద జాతీయరహదారిపై శనివారం ఉదయం 7గంటలకు రోడ్డు ప్రమాదం జరిగింది. ఒంగోలు వైపునుంచి గుంటూరు వెళుతున్న కేరళ ట్రావెల్స్ బస్ అడ్డరోడ్డ వద్ద ఇద్దరు విద్యార్థులను ఢీ కొట్టడంతో ఒక విద్యార్థిని అక్కడికక్కడే మృతిచెందగా, మరొక విద్యార్థికి తీవ్రగాయాలు అయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని సుబ్బయ్యతోటకు చెందిన షేక్ రహీదా ఆర్‌విఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో రెండవ



సంవత్సరం చదువుతున్నది. మరొక విద్యార్థి నారాయణ విద్యాసంస్థలలో ఇంటర్ చదువుతున్నారు. కాగా కళాశాల బస్‌కోసం రోడ్డు ప్రక్కన వేచియున్న సమయంలో ఒంగోలు వైపునుంచి వచ్చిన ట్రావల్స్ బస్ అతి వేగంగా వచ్చి ఆ విద్యార్థులను ఢీ కొట్టడంతో రహీదా అక్కడికక్కడే మృతిచెందింది. రెండవ విద్యార్థి తీవ్రగాయాలు అవడంతో గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘటనా స్థలాన్ని పట్టణ పోలీసులు సందర్శించి, కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. కాగా 24వ వార్డుకు చెందిన టిడిపి నాయకుడు షేక్ అబ్దుల్‌భాష మనవరాలు అయిన షేక్ రహీదా రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన విషయాన్ని తెలుసుకొని మాజీమంత్రి ప్రత్తిపాటి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. అదేవిధంగా టిడిపి నాయకులు షేక్ కరిముల్లా, నెల్లూరి సదాశివరావు, పఠాన్ సమద్‌ఖాన్, గంగా శ్రీనివాసరావు, ఆరె మల్లిఖార్జునరావు, పఠాన్ జాఫర్‌ఖాన్, ఎస్‌కె ఉమర్, ఎస్‌కె బాబావలి, ఎస్‌కె కరిముల్లా లు వారి నివాసానికి వెళ్లి రహీదా భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు.

## 'ఆయుష్మాన్ భారత్' కార్డుల పంపిణీ

చిలకలూరిపేట,సెప్టెంబర్23,ప్రభాతవార్త: ప్రధాని నరేంద్రమోడీ పుట్టినరోజు పురస్కరించుకొని పక్షం రోజులు నిర్వహించే కార్యక్రమాలలో బాగంగా శనివారం బిజెపి నియోజకవర్గ కన్వీనర్ టి జయరామిరెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలో ఆయుష్మాన్ భారత్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జయరామిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజలకోసం ఆయుష్మాన్ భారత్ చేపట్టిందని తెలిపారు. ఈ కార్డువలన భారతదేశంలో ఏ ఆసుపత్రిలోనైనా రూ5లక్షల వరకూ ఉచిత వైద్య సౌకర్యం ఉంటుందన్నారు. ఈ



కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ అన్నపరెడ్డి లక్ష్మణ్,జిల్లా మీడియా ఇన్‌చార్జి వంకాయలపాటి వంశీ, మాజీ పట్టణ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, పొత్తూరి బ్రహ్మానందం, బందారు నాగరాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

## వ్య.కా.స రాష్ట్ర మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

చిలకలూరిపేట,సెప్టెంబర్23,ప్రభాతవార్త: ఎపి వ్యవసాయ సంఘాల రాష్ట్ర 22వ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ సిపిఐ కార్యాలయంలో నాయకులు శనివారం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార ్యదర్శి నాగభైరు సుబ్బాయమ్మ మాట్లాడుతూ ఈనెల 25,26,27 తేదీలలో బాపట్ల జిల్లా కేంద్రమైన బాపట్ల పట్టణంలో జరగనున్న ఆంధ్రప్రదేశ్ వ్యవసాయకార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను అందరూ జయ ప్రదం చేయాలని కోరారు. సిపిఐ



పట్టణ కార్యదర్శి పేలూరి రామారావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడుజిల్లా అధ్యక్షులు తాళ్లూరి బాబూరావు, వేలూరు గ్రామ లెనిన్ యూనిట్ పార్టీశాఖ కార ్యదర్శి బొంతా భగత్‌సింగ్, పార్టీ నాయకులు చంద్ర కొండలరావు, కార్మికులు, వ్యవసాయ కూలీలు పాల్గొనా న్నరు. వేలూరు గ్రామంలో జిరిగిన కార్యక్రమంలో వ్యవసాయ సంఘాల 22వ రాష్ట్ర మహాసభ పోస్టర్‌ను వ్యవసాయసంఘం ఏరియా కార్యదర్శి సొటుపల్లి నాగేశ్వరరావు ఆవిష్కరించారు. ఈనెల 25,26,27 తేదీలలో జరిగే రాష్ట్ర వ్యవసాయ కార్మికసంఘ సభలను అందరూ పాల్గొని భూమికోసం,భుక్తికోసం జరిగే ఈ పోరాటాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సిపిఐ వేలూరు కార్యదర్శి కందిమళ్ల వెంకటేశ్వర్లు, ఎఐవైఎఫ్ పల్నాడుజిల్లా కన్వీనర్ షేక్ సుభాని, మాజీ ఎంపిటిసి బొంతా సుబ్బారావు, బొంత రోశయ్య, పావులూరి వెంకటేశ్వర్లు, రాంకూరి ఆదం తదితరులు పాల్గొన్నారు

## 'మునిసిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి'



చిలకలూరిపేట, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త: మున్సిపల్ కార్మికుల సమస్యలను సత్వరమే పరిష్క రించాలి అని సిపిఐ ఏరియా కార ్యదర్శి నాగభైరు సుబ్బాయమ్మ డిమాండ్‌చేశారు. శనివారం పురపాలక సంఘ కార్యాలయం ఆవరణలో ఏఐటియుసి అనుభంద సంస్థ అయిన మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు మున్సిపల్ కార్మికులు చేపట్టిన ధర్నా కార్యక్రమంలో సుబ్బాయమ్మ పాల్గొని మాట్లాడారు. ఈమేరకు మున్సిపల్ కమీషనర్‌కు వినతిపత్రం అందించారు.

# పల్నాడు జిల్లా వార్త



## గణనాధునికి సుగంధ ద్రవ్యాలతో పంచామృతాలతో అభిషేకాలు



నరసరావుపేట టౌన్, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త : స్థానిక టెలిఫోన్ ఎక్స్చేంజ్ వద్ద యంగ్‌స్టార్స్ హెల్పింగ్ సర్వీసెస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయకచవితి వేడుకలు ఐదవ రోజు ఘనంగా జరిగాయి. స్వామివారికి వైభవంగా సుగంధ ద్రవ్యాలతో, పంచామృతాలతో, అనేక రకాల పండ్ల రసాలతో భారీ అభిషేకాన్ని నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో ఈ కార ్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలను కన్వీనర్ వనమా పవన్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు నిర్వహించారు.

## ఉచిత వైద్య శిబిరం విజయవంతం

నరసరావుపేట, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త : వెన్నెల చిల్డ్రన్ హాస్పటల్ ఎం.డి. డాక్టర్ లంకా ప్రత్యూష ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. పాతూరు సచివాలయంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వంద మందికి పైగా చిన్నారులు, వారి తల్లిదండ్రులు శిబిరానికి హాజరయ్యారు. కార్యక్రమాన్ని నిర్వహించిన ప్రముఖ



న్యూరాలజిస్ట్, మహాత్మాగాంధీ న్యూరో సెంటర్ వైద్యులు డాక్టర్ సూరా ప్రదీప్‌కుమార్‌రెడ్డి వైద్య శిబిరాన్ని పర్యవేక్షించారు. శిబిరంలో డాక్టర్ లంకా ప్రత్యూష మాట్లాడుతూ వంద మంది చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించి వారు ఆరోగ్యపరంగా ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలను గుర్తించడం జరిగిందన్నారు.

## 'జాబ్ మేళాతో ఉద్యోగావకాశాలు'

నరసరావుపేట, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త : ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాబ్ మేళా కార్యక్రమాలతో నిరుద్యోగ యువతకు మేలు జరుగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం స్థానిక ఎన్ఈసి కళాశాలలో మెగా జాబ్‌మేళాను జిల్లా అధికారి కె.సంజీవరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెగా జాబ్‌మేళాకు 18 ప్రముఖ కంపెనీలు హాజరు కావడం జరిగిందన్నారు. 270 మంది నిరుద్యోగ యువత హాజరు కాగా వారిలో 119



మంది ఆయా సంస్థల ఉద్యోగాలకు ఎంపిక కావడం జరిగిందన్నారు. ఇటువంటి జాబ్‌మేళా కార్యక్రమాలు గతంలోనూ నరసరావుపేటలో నిర్వహించామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ కల్పశ్రీ, పూడా ఛైర్మన్ మిట్టపల్లి ఛైర్మన్, పిడి డిఆర్‌డిఏ బాలు నాయక్, అధికారులు పద్మ, కళాశాల ఛైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు, ప్రిన్సిపాల్ ఎం.శ్రీనివాసకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పలపాడులో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

నరసరావుపేట, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త : మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో గల జిల్లా పరిషత్ హైస్కూల్లో శనివారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ యూనివర్శిటీ ఇంజనీరింగ్ విద్యార్థులు పాల్గొన్నారు. పాఠశాల విద్యార్థులకు గర్భాశయ, రక్త కణిత క్యాన్సర్, కిషోర గర్భవంతులు తదితర ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించారు. అనారోగ్యానికి గురి కాకుండా భవిష్యత్తులో పలు రోగాల భారిన పడకుండా ముందస్తుగా తీసుకోవాల్సి న జాగ్రత్తలను వివరించారు. సమాజంలో మహిళలు ఎక్కువగా గురవుతున్న వ్యాధులను వివరించారు. జిల్లా సైన్స్ కోఆర్డినేటర్ ఏప మధుకుమార్, పాఠశాల హెచ్‌ఎం కె.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు వీరారెడ్డి, రామకృ ష్ణారెడ్డి, విజ్ఞాన్ కళాశాల విద్యార్థులు వీణామాధురి, వెంకట్, గాయత్రి, ప్రణతి, పావని, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## గోగులపాడులో చంద్రబాబు కోసం మహాయాగం

రొంపిచర్ల, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త : మండలంలోని గోగులపాడు గ్రామంలో తెలుగుదేశంపార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు కోసం టిడిపి నాయకులు మహాయాగం నిర్వహించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు, టిడిపి డాక్టర్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు డాక్టర్ కడియాల లలిత్, నల్లపాటి రాము, కోటేశ్వరరావు తదితరులు పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి నియంత పాలన, కక్ష్య రాజకీయాలు కాలగర్భంలో కలిసిపోతాయన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ వ్యవహారం లో ఎలాంటి అక్రమాలు లేవన్నారు. చంద్రబాబును ఇబ్బంది పెట్టేందుకే జైలుకు పంపడం జరిగిందన్నారు.



## టిడిపి ఆధ్వర్యంలో 11వ రోజుకు చేరిన రిలే దీక్షలు

నరసరావుపేట, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే దీక్షలు శనివారం 11వ రోజుకు చేరాయి. తెలుగుదేశం అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్ట్‌ను దీక్షా శిబిరంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఖండించారు. దీక్షా కార్యక్రమాలకు హాజరైన మాజీ కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులను ఆయన అభినందించారు. నరసరావుపేట



నియోజకవర్గంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా రిలే నిరాహారదీక్షలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయని తెలిపారు. ఆయా దీక్షలను విజయవంతం చేస్తున్న పార్టీ శ్రేణులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. అదే విధంగా చంద్రబాబుపై అవినీతి కేసులు పెట్టడాన్ని రాష్ట్రంతో పాటు దేశంలోని నాయకులు, ప్రముఖులు ఖండించారని తెలిపారు. పార్టీ నాయకులు కొల్లి బ్రహ్మయ్య, పులిమి రామిరెడ్డి, శీలు బాబూరావు, కడియం కోటి సుబ్బారావు, మన్నెం మోహనకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నైస్ పాఠశాలలో సేవా కార్యక్రమాలు

నరసరావుపేట, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త : ఎంఏఎం కళాశాల ఛైర్మన్ ఎం.ఆర్.శేషగిరిరావు జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. మైనంపాడు గ్రామంలోని నైస్ పాఠశాలలో 200 మంది విద్యార్థులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎం.ఆర్.శేషగిరిరావుతో పాటు కుటుంబసభ్యులు అనంతలక్ష్మి, దరువూరి శ్రావ్య, పిన్నింటి సత్యప్రసాద్, కృష్ణవేణి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు, డైరెక్టర్ నాసరయ్య, పృథ్వీ సంస్థ అధినేత దరువూరి నాగేశ్వరరావు, కోటేశ్వరమ్మ ఈ



కార్యక్రమంలో పాల్గొన్నారు. నైస్ పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్.రాజ్యలక్ష్మి, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.ప్రసాదరావు, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.రామారావులు పాల్గొని ఎం.ఆర్.శేషగిరిరావుకు జన్మదిన శుభాకాంక్షలను తెలియజేశారు. అదే విధంగా విద్యాసంస్థల ద్వారా, ఇతర సేవా కార్యక్రమాల్లో సమాజానికి అందిస్తున్న మంచిని ఈ సందర్భంగా వారు అభినందించారు. భవిష్యత్తులోనూ ఆయన పూర్తి ఆరోగ్యం, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు.

## ఘనంగా గణేష్ ఉత్సవాలు

వినుకొండ,సెప్టెంబర్23,ప్రభాతవార్త: గణేష్ ఉత్సవాల్లో భాగంగా స్థానిక రంగనాయక స్వామి గుడి వద్ద బంగారు కొట్ల సెంటర్ నందు ఏర్పాటు చేసిన 14 అడుగుల గణనాధునికి పదిహేను లక్షల



రూపాయిలతో ధనసేవ కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేక పూజలు చేసి స్వామివారి ప్రసాదాలు పంపిణీ చేశారు. మోహనరావు, రాధాకృష్ణ, శేషు తదితరులు పాల్గొన్నారు.

## కోటేశ్వరరావుకు ఘన సన్మానం

ఈపూరు,సెప్టెంబర్23,ప్రభాతవార్త: ఈపూరు మండల పాత్రికేయుడు దేవిశెట్టి బాల కోటేశ్వరరావు ఎల్ఎల్‌బి పూర్తి చేసుకొని పట్టా అందుకున్న సందర్భంగా ఆయనకు సన్మాన కార్యక్రమం నిర్వహిం చారు. మండల సిపిఐ నాయకులు, ఏరియా కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు తది తరులు పాల్గొన్నారు.



## తలార్లపల్లిలో 'స్వచ్ఛత హి సేవ '

నూజెండ్ల,సెప్టెంబర్23,ప్రభాతవార్త: స్వచ్ఛభారత్ మండల రిసోర్స్ సమన్వయకర్త కంచర్ల సుబ్బరామయ్య ఆధ్వర్యంలో మండలంలోని తలార్లపల్లి గ్రామపంచాయితీలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమం ర్యాలీ నిర్వహించారు. గ్రామస్తులకు అవగామన కల్పించే రీతిలో నినాదాలు చేసి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఆయుష్ వైద్యులు శ్రీనివాస్, పంచాయితీ కార్యదర్శి చెన్నారావు తదితరులు పాల్గొన్నారు.



## 'మునిసిపల్ కార్మిక సమస్యలు పరిష్కరించాలి'

వినుకొండ,సెప్టెంబర్23,ప్రభాతవార్త: మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారం కార్యాలయం వద్ద గేట్ మీటింగ్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా



కార్యదర్శి మారుతీ వర ప్రసాద్ హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలు తక్షణమే అమలు చేయాలన్నారు. హెల్త్ కార్డులు, పెండింగ్ బకాయిలు చెల్లించాలన్నారు. కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహార మాసోత్సవాలు

వినుకొండ,సెప్టెంబర్23,ప్రభాతవార్త: పురపాలక సంఘం పరిధిలోని బి సెక్టార్‌లోని 3,4,5,8 వార్డుల్లో పోషకాహార మాసోత్సవాలు శనివారం నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కె. శ్రీలత



ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అంగన్‌వాడీ సెంటర్ల ద్వారా అందించే పౌష్టికాహారాని ్న సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో అంగన్‌వాడీలు, తల్లులు పాల్గొన్నారు.

## జగన్ దురాగతాల నుంచి రాష్ట్రాన్ని కాపాడాలి : కన్నా

సత్తెనపల్లి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త : ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి దురాగత పాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సి న సమయం ఆసన్నమైందని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం క్యాంప్ కార్యాలయంలో చిరంజీవి యువత జిల్లా కార్యదర్శి



వల్లూరి అనీల్, జనసేన నాయకులు సోమిశెట్టి సుబ్రహ్మణ్యం, కుడుతిరి సిసింద్రీ, రెహమాన్, సోమిశెట్టి రత్నంలు కన్నాను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కన్నా మాట్లాడుతూ రాష్ట్రంలో ఏర్పడిన పరిస్థితుల దృష్ట్యా ప్రతిపక్షాలు పోరాడాల్సి న అవసరం ఎంతైనా ఉందన్నారు. టిడిపి, జనసేన పొత్తుతో వైసీపీలో వణుకు మొదలైందన్నారు. వైకాపా చేస్తున్న ప్రజా వ్యతిరేక పాలనపై ప్రతి ఒక్కరూ మౌనం వీడాలని పిలుపునిచ్చారు.

## గణపతి మండపాలను సందర్శించిన కన్నా

సత్తెనపల్లి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త : పట్టణంలోని పలు వినయకస్వామి మండపాలను శనివారం టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కన్నా లక్ష్మీనారాయణ సందర్శిం చారు. ఆ మండపాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్దోషిగా జైలు నుండి బయటకు రావాలని విఘ్నేశ్వం స్వామిని వేడుకున్నట్లు కన్నా తెలిపారు. కన్నా వెంట పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



## 10వ రోజుకు చేరిన 'బాబుకు తోడుగా' రిలే దీక్షలు

సత్తెనపల్లి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త : తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడు అరెస్ట్‌ను నిరసిస్తూ ఆ పార్టీ పిలుపు మేరకు పట్టణంలోని కన్నా కార్యాలయంలో నిర్వహిస్తున్న బాబుకు తోడుగా రిలే నిరాహారదీక్షలు శనివారం 10వ రోజుకు చేరాయి. నియోజకవర్గంలోని ఎస్.సి. సెల్ ఆధ్వర్యంలో చేపట్టిన 10వ రోజు దీక్షలో ఇన్‌ఛార్జి కన్నా లక్ష్మీనారాయణ పాల్గొని మద్దతు ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం చంద్రబాబుపై అక్రమంగా కేసును బనాయించి జైలులో ఉంచడం దుర్మార్గమైన చర్య అని, దీనిని ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు. నిరాహారదీక్షలు చేస్తున్న

## 'ఎన్‌సిసితో నాయకత్వ లక్షణాలు'

నరసరావుపేట, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త : ఎన్‌సిసి శిక్షణతో విద్యార్థులలో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు అలవడతాయని 23 ఆంధ్రా బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ సునీల్ గౌతమ్ అన్నారు. ఎస్ఎస్ఎన్ కళాశాలలో 2023–2024 సంవత్సరానికి ఎన్‌సిసి క్యాడెట్ల ఎంపిక కోసం ముఖ్యఅతిథిగా సునీల్‌గౌతమ్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. మేజర్ బిఎస్‌ఆర్‌కె రాజు ఎన్‌సిసి క్యాడెట్ల ఎంపిక కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్‌సిసి విద్యార్థులు ఆర్మీ, న్యావీ, ఎయిర్‌ఫోర్స్, సిఆర్‌పిఎఫ్, బిఎస్ఎఫ్, పోలీస్ డిపార్ట్‌మెంట్‌లలో మంచి ఉద్యోగాలు సాధిస్తున్నారని తెలిపారు. అదే విధంగా ఎంసెట్, నీట్, పిజి సెట్, ఐ సెట్ తదితర ప్రవేశ పరీక్షల్లోనూ ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అనంతరం సునీల్ గౌతమ్‌ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్.మల్లయ్య, వైస్ ప్రిన్సిపాల్ సుధీర్, సుబేదార్ లక్ష్మణ్‌సింగ్, రమేష్, సుఖరామ్, సంషేర్ పాల్గొన్నారు.

# పాక్‌లో భారత్ తొలి అధికారిణి !

విదేశాల్లో భారత రాయబార కార్యాలయాలు.. వాటిల్లో మన అధికారులు విధులు నిర్వర్తించడం తెలిసిందే! ఇతర దేశాలు ఒకెత్తు. దాయాది దేశమైన పాకిస్థాన్‌లో చేయడం మరొకెత్తు. ఆ అవకాశాన్నే అందుకున్నారు గీతికా శ్రీవాస్తవ. అలా నియమితు రాలైన తొలి భారత మహిళగానూ నిలిచారామె.



గీతికా శ్రీవాస్తవది ఉత్తర్‌ప్రదేశ్. 2005 బ్యాచ్.. ఇండియన్ ఫారిన్ సర్వీస్ (ఐఎఫ్ఎస్) ఆఫీసర్ దౌత్యరంగంలో దశాబ్దాల అనుభవం తనది. చైనాలోని భారత ఎంబసీలో సెక్రటరీగా చేశారు. కోల్‌కతాలో ప్రాంతీయ పాస్‌పోర్ట్ అధికారిగా, విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలోని ఐఓఆర్ విభాగంలో డైరెక్టర్‌గా కూడా పనిచేశారు. ప్రస్తుతం విదేశాంగశాఖలోని ఇండో-పసిఫిక్ డివిజన్ జాయింట్ సెక్రటరీగా విధులు నిర్వర్తిస్తున్నారు. జమ్మూకశ్మీర్ ప్రత్యేక హోదా రద్దు అనంతరం భారత్-పాక్‌ల మధ్య సంబంధాలు మరింత దెబ్బతిన్నాయి. భారత్ నిర్ణయానికి పాకిస్థాన్ తీవ్ర నిరసన తెలిపింది. సరిహద్దు ప్రాంతాల్లో సమస్యలనూ సృష్టించింది. ఈ పరిణామాలతో అప్పటి భారత హైకమిషనర్ భారత్‌కు తిరిగొచ్చేచారు. దీంతో 2019 నుంచి రెండు దేశాల్లోనూ పూర్తిస్థాయి హైకమిషనర్లు లేరు. డిప్యూటీ హైకమిషనర్లే బాధ్యతలు నిర్వహిస్తున్నారు. తాజాగా కేంద్ర ప్రభుత్వం పాకిస్థాన్‌లోని రాయబార కార్యాలయంలో డిప్యూటీ హై కమిషనర్‌గా గీతికను నియమించింది.

స్వాతంత్ర్యం తర్వాత ఈ బాధ్యతలను 22 మంది నిర్వర్తించగా.. అందరూ మగవారే ఇన్‌ఛార్జ్ బాధ్యతలు చేపట్టిన తొలి భారత మహిళగా నిలిచారు గీతిక. భారత్ గతంలోనూ కొందరు మహిళలను పాకిస్థాన్‌కు దౌత్యవేత్తలుగా పంపినా.. అవన్నీ చిన్న హోదాలే. ఊహించని సవాళ్లే అందుకు కారణం. ముఖ్యంగా కొన్నేళ్ల క్రితం పాకిస్థాన్ 'నాన్ ఫ్యామిలీ పోస్టింగ్ (కుటుంబం లేకుండా అధికారి మాత్రమే విధులు నిర్వహించాలి) విధానాన్ని ప్రవేశపెట్టింది. కుటుంబాన్ని వదిలి ఏళ్లపాటు ఉండటం సాధ్యం కాక మహిళలెవరినీ నియమించలేదు. భారత్, పాక్ చరిత్రలో దౌత్యంలో మహిళలు ప్రధాన పాత్ర పోషించారు. ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు తీవ్రస్థాయిలో నెలకొన్న తరుణంలో గీతిక పాకిస్థాన్‌లో నియమితులవడం ఒకరకంగా సాహసమే. ఈమె నియామకంతో ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు మెరుగవుతాయన్న ఆశా నెలకొంటోంది. ❑

# ముగ్గులు వేయడమే అభిరుచిగా..

తెలుగిళ్లలో పండగ అంటే.. వాకిళ్లు రంగవల్లులతో ముస్తాబవ్వాల్సిందే! మన సంస్కృతికి ప్రతిరూపం లాంటి ఆ ముగ్గులు వేయడాన్నే అభిరుచిగా మలుచుకున్నారురంగవల్లి ఆర్ట్స్ ఫండేషన్ సభ్యులు. ఈ బృందాన్ని ముందుండీ నడిపిస్తున్నారు లక్ష్మీదేవి. ఆ విశేషాలేంటో తెలుసుకుందాం..



వాకిట్లో చిన్న ముగ్గు వేస్తేనే మురిసిపోతాం కదా! మేం ఆలయాల్లో వేసే పెద్ద పెద్ద ముగ్గులు చూసి చాలామంది అలాగే ముచ్చటపడిపోతుంటారు. నాకీ ఆలోచన రావడానికి కారణం నా బాల్యమే. ఆంధ్రప్రదేశ్‌లోని కుప్పం నా పుట్టినిల్లు. అమ్మ గృహిణి. నాన్న ప్రభుత్వోద్యోగి. బీకాం చదివా. నా చిన్నతనంలో అమ్మ ఆరుబయట ముగ్గులు వేస్తుంటే ఆసక్తిగా గమనించే దాన్ని. నేను కూడా నేర్చుకుని అచ్చంగా అమ్మలా వేసేదాన్ని. మొత్తం మీద ముగ్గులంటే ప్రాణంగా బతికా. పెళ్లయ్యాక బెంగళూరు వచ్చేశా. మావారు షిప్పింగ్ (ప్రైవేట్) సంస్థలో ఉద్యోగి, మాకో అబ్బాయి సాఫ్ట్‌వేర్ ఉద్యోగి, 20 ఏళ్ల కిందట. గూగుల్‌లో రకరకాల ముగ్గుల కోసం వెతికేదాన్ని. అప్పుడే నాకు వివిధ రకాల ముగ్గులున్న సైట్ కనిపించింది. దాన్ని అమెరికాలో ఉన్న లత అనే ఆవిడ రూపొందించారు. ఆమె స్ఫూర్తితో నేను కూడా అప్లోడ్ చేశాను. అప్పట్లో ఈ పని కాస్త కష్టంగా ఉండేది. కాగితం మీద ముగ్గువేసి, దాన్ని స్కాన్ చేసి పోస్ట్ చేయాలి. నా ముగ్గులు బాగున్నాయని చాలామంది కామెంట్లు పెట్టారు. ఫేస్‌బుక్ వచ్చాక ఈ పని కాస్త తేలికయ్యింది. కొత్త కొత్త ముగ్గులు పోస్ట్ చేసేదాన్ని. అవి చూసి చాలామంది మాకు నేర్పించమనేవారు. అప్పుడే నాలో ఆలోచన తట్టింది. ఇలా ముగ్గులు వేసే వారందరినీ కలుపుకొని వాట్సప్‌లో ఒక గ్రూపు క్రియేట్ చేస్తే ఎలా ఉంటుందని. చాలామంది ఆసక్తి చూపించారు. ఇప్పుడు మా సంఖ్య 500కి చేరుకుంది. మొదటిసారి 2019లో చెన్నైలోని మురుగన్ దేవాలయ ఆవరణలో పెయింట్లతో రంగవల్లులు వేసే అవకాశం వచ్చింది. చాలా సంతోషం వేసింది. ఆ ఆత్మవిశ్వాసంతో 2021లో రంగవల్లి ఆర్ట్స్ ఫౌండేషన్ స్థాపించా.

**పెద్ద దేవాలయాల్లో....** మేం వేస్తున్న ముగ్గులని సామాజిక మాధ్యమాల్లో ఉంచేవాళ్లం. అవి చూసి దేశం నలుమూలల నుంచీ దేవాలయాల్లో ముగ్గులు వేయడానికి రమ్మని మాకు ఆహ్వానాలు అందాయి. దీంతో మేము గ్రూపులుగా విడిపోయి ఆయా ప్రాంతాలకు వెళ్లి ముగ్గులు వేస్తున్నాం. ఏపిలోని మంత్రాలయం, కర్ణాటకలోని శృంగేరి శారదా పీఠంలో 70 రకాల రంగవల్లులు వేశాం. కారైకురిచ్చిలోని ప్రసిద్ధ కులశేఖరనాథర్ ఆలయంలో 50కి పైగా ముగ్గులు తీర్చిదిద్దాం. మాకు ముగ్గులు వేసే ప్రాంతంలో ఉండేందుకు బస, భోజన సౌకర్యం మాత్రమే కల్పిస్తారు. ప్రయాణపు ఖర్చులు మేమే పెట్టుకుంటాం. రంగులు మాత్రం దేవాలయ నిర్వాహకులే తెచ్చిస్తారు. ఇప్పటివరకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, కేరళ, మహారాష్ట్ర లాంటి రాష్ట్రాల్లో రంగవల్లులు వేశాము. ఇదంతా శ్రమ కదా అంటారా? నిజమే నడుము నొప్పి, చేతులు గుంజడం లాంటివి ఉంటాయి. ఇష్టమైన పనికాబట్టి కష్టం అనిపించదు. బెంగళూరులోని పలు ప్రైవేట్ పాటశాలల్లో ఈ ముగ్గులు నేర్పించే తరగతులు కూడా ఇప్పుడిప్పుడే తీసుకుంటున్నాం. ఈ మధ్యే 800మంది విద్యార్థులతో ఒక వర్క్‌షాప్ నిర్వహించాం. మా బృందంలో గృహిణిలు, ఉద్యోగస్తులు, అన్నట్టు మగవాళ్లు కూడా ఉన్నారు. ఎప్పటికైనా గిన్నిస్ బుక్‌లో స్థానం సంపాదించాలన్నదే మా లక్ష్యం. ❑



# సమయాన్ని వృథా చేస్తోంటే..

కొందరికి పెద్ద వ్యాపారవేత్తలుగా నిలవాలని ఆసక్తి. కానీ స్నేహితులతో కలిసి సమయాన్ని వృథా చేస్తారు. తమ ఆశయాలను మాత్రం మాటల్లో చేబుతూనే ఉంటారు. బలమైన లక్ష్యమంటూ ఉంటే, దానికి తగినట్లుగా ముందు నుంచే ప్రణాలికాబద్ధంగా అడుగులేయాలంటున్నారు కెరియర్ నిపుణులు.



డిగ్రీలోకి అడుగుపెట్టక ముందే భవిష్యత్తులో ఏ లక్ష్యంవైపు నడవాలో ముందే ఆలోచించుకొని పాటించాల్సిన ప్రణాళికలపై అవగాహన పెంచుకోవాలి. అడుగుపెట్టనున్న రంగంపై అధ్యయనం చేయాలి. యుక్త వయసులో సమయాన్ని వృథా చేయకుండా ఉంటేనే ఇదంతా వీలవుతుంది. లక్ష్యం ఒక్కటే ఉంటే సరిపోదు. ప్రతి కణాన్నీ సద్వినియోగం చేసుకోవాలి. ఇప్పటికే లోక్ష్యాన్ని చేరుకున్నవారి గురించి తెలుసుకోగలిగవతే మరింత ప్రోత్సాహకరంగా ఉంటుంది. తమ ఇబ్బందులను వారెలా దాటగలిగారో తెలుసుకోవచ్చు. వారు చెప్పేవన్నీ సలహా లేదా సూచనలుగా మాత్రమే ఉపయోగపడతాయి. భవిష్యత్తులో ఏం సాధించాలనుకుంటున్నామో ఎవరికి వారే సొంతంగా ఆలోచించుకోవాలి. అప్పుడే దాన్ని చేరుకోవాన్నతపన మనసులో మొదలవుతుంది.

**అర్హత..** వ్యాపారమే లక్ష్యమైతే.. దానికి కావాల్సిన విద్యార్హతలతోపాటు తగిన నైపుణ్యాలను పొందడం మొదటి మెట్టు. ఈ అర్హతలతోపాటు జీవన నైపుణ్యాలు, సామర్థ్యాలు, సాంకేతిక పరిజ్ఞానం వంటివన్నీ అందుకోవాలి. చదువు పూర్తయిన వెంటనే అర్హత వచ్చింది కదా అనుకొంటూ.. వ్యాపారవేత్తగా కెరియర్ ప్రారంభించకూడదు. ఆయా రంగాల్లో శిక్షణ లేదా అనుభవాన్ని పొందడానికి కృషి చేయాలి.

ఈ ఉద్యోగ అనుభవంతో భవిష్యత్తు లో మంచి వ్యాపారవేత్తగా నిలవడానికి పాఠాలెన్నింటినో నేర్చుకోవచ్చు. కష్టపడి పనిచేసే తత్వాన్ని అలవరుచుకోవాలి. అలాగే వ్యాపారవేత్తగా నిలిచి మరికొందరికి ఉపాధి కల్పించాలనుకొంటే, దానికి కావాల్సిన నాయకత్వ లక్షణాలు, నిర్వహణ సామర్థ్యం వంటివి పెంచుకోవాలి. లాభనష్టాలే కాకుండా మార్కెట్ పరిస్థితి, వినియోగ దారుడి అవసరంవంటి వాటిపై ముందుగానే తెచ్చుకొనే అవగాహన భవిష్యత్తులో ఉపయోగపడుతుంది. అప్పుడే వ్యాపారవేత్తగా అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవచ్చు. ❑

## చెలి చిట్కా

గోధుమపిండి, ఉప్పు ఒకే మోతాదులో తీసుకొని తగినంత వెనిగర్ చేర్చి మిశ్రమంలా తయారు చేయాలి. దీంతో రాగిపాత్రలు తోమితే కొత్తవాటిలా కనిపిస్తాయి. ❑



# పావ్ భాజీ రుచులు

పావ్‌అంటే బన్ను, భాజీ అంటే కూరగాయలు. వీటితో తయారయ్యే పావ్‌భాజీ.. మనందరికీ మహా ఇష్టం. చిన్న చిన్నగా చినుకులు పడుతుంటే.. వేడి వేడిగా పావ్‌ఖాజీ తింటుంటే.. ఆహా.. ఎంత బాగుంటుందో.. వీధుల్లో దొరికే పావ్‌భాజీ రకాలు ఇంట్లోనే చేసుకుందామా!

## ముంబై పావ్‌భాజీ..



**కావాలసినవి :** బన్నులు', వెల్లుల్లిముక్కలు-2 చెంచాలు, ఉల్లి, క్యారెట్, టొమాటో, క్యాబేజ్, పచ్చిబఠాణీలు-ఒక కప్పు చొప్పున, క్యాప్సికం-అర కప్పు, కట్ చేసిన క్యాలీఫ్లవర్-2 కప్పులు, బంగాళ దుపంలు-4, పావ్‌భాజీ మసాలా-3 చెంచాలు, అల్లం మిర్చి ముద్ద-చెంచా, నిమ్మరసం-చెంచా, వెన్న-2 చెంచాలు. కొత్తిమీర తరుగు-పావు కప్పు, ఉప్పు-తగినంత, నూనె-అరకప్పు.

**తయారీ :** ముందుగా బన్నులను నేతిలో వేయించి పెట్టుకోవాలి. కడాయిలో నూనె కాగాక వెల్లుల్లి, అల్లం మిర్చి ముద్ద వేసి కొన్ని క్షణాలు వేయించాలి. తర్వాత ఉల్లి, టొమాటో, క్యారెట్ ముక్కలు, క్యాలీఫ్లవర్, క్యాబేజ్ పచ్చిబఠాణీలు, బంగాళదుపం ముక్కలు వేయించాలి. చివర్లో పావ్‌భాజీ మసాలా, ఉప్పు, నిమ్మరసం వేసి కలియబెట్టి దించేయాలి. ఉల్లి, మిర్చి ముక్కలు, కొత్తమీర తరుగుతో గార్నిష్ చేస్తే సరి ఘుమఘుమలాడే పావ్‌భాజీ సిద్ధం. ఎక్కువ మంది ఇష్టంటా తినే ముంబై రకం ఇది.



## జైన్ పావ్ భాజీ..



కావలసినవి : కాశ్మీరీ మిర్చి-12, నూనె-టేబుల్ స్పూన్, వెన్న-మూడు చెంచాలు, జీలకర్ర-చెంచా, క్యాప్సికం ముక్కలు-అర కప్పు, టొమాటో ముక్కలు-రెండు కప్పులు, కారం-2 ,చెంచాలు, పావ్‌భాజీ మసాలా-ఒకటిన్నర చెంచా, ఉప్పు తగినంత, సన్నగా తుంచిన క్యాలీఫ్లవర్, పచ్చి బఠాణీలు-ఒక కప్పుచొప్పున, కొత్తిమీర తరుగు-అరకప్పు, బన్నులు-8, వేయించిన అప్పడాలు-8, నిమ్మరసం- చెంచా.

**తయారీ :** కాశ్మీరీ మిర్చిని కొద్ది నీళ్లతో గ్రైండ్ చేసుకోవాలి. కడాయిలో నూనె, కొద్దిగా వెన్న వేసి వేడయ్యాక జీలకర్రను వేయించాలి. అందులో మిర్చి పేస్టు, క్యాప్సికం, టొమాటో ముక్కలు, అర కప్పు నీళ్లు, కారం, పావ్‌భాజీ మసాలా, ఉప్పు వేసి 5 నిమిషాలు ఉడికించాలి. తర్వాత క్యాలీఫ్లవర్, ఉడికించిన బఠాణీల గుజ్జు, కొత్తిమీర తరుగు వేసి మరో 5 నిమిషాలు ఉడికించాలి. మధ్య మధ్యలో కలియతిప్పుతూ, మెదుపుతూ ఉండాలి కడాయిలో రెండు చెంచాల వెన్న పావు చెంచా పావ్‌భాజీ మసాలా వేసిరెండు వైపులా వేయించుకోవాలి. ఉల్లి, టొమాటో స్లయిసులు, నిమ్మ చెక్క, పాపడ్‌లతో ఈ జైన్ పావ్ భాజీ సూపర్‌గా ఉంటుంది.

## చీజ్ పావ్‌భాజీ..



**కాలసినవి :** నూనె-3 చెంచాలు, బంగాళదుంపలు-3, టొమాటోలు- 5, కారెట్-1, బీన్స్-6, ఉల్లిపాయలు-2, పచ్చిమిర్చి-3, క్యాప్సికం-2, కాశ్మీరీ చిల్లీ పౌడర్-2 చెంచాలు, జీలకర్ర పొడి, ఆమ్‌చూర్-చెంచా చొప్పున, ఉప్పు-తగినంత, పసుపు-అరచెంచా, ధనియాల పొడి, గరం మసాలా-రెండు చెంచాల చొప్పున, పావ్‌భాజీ మసాలా, బన్‌లు-8, చీజ్-కప్పు, నెయ్యి-2, చెంచాలు, కొత్తిమీర తరుగు-అర కప్పు.

**తయారీ :** బంగాళదుంపలు, టొమాటోలు, క్యారెట్, బీన్స్‌లను కడిగి ముక్కలు కోసం ఉడికించాలి. చల్లారాక మెత్తగా మెదపాలి. కడాయిలో నూనె వేడయ్యాక ఉల్లి, పచ్చిమిర్చి, క్యాప్సికం వేసి వేయించాలి. ఉడికించిన కూరగాయల మిశ్రమం, ఉప్పు, పసుపు, కారం జీలకర్రపొడి, ఆమ్‌చూర్, ధనియాల పొడి,గరం మసాలా, పావ్‌భాజీ మసాలా, కొన్ని నీళ్ల వేసి కలియతిపిప మగ్గనివ్వాలి. కొత్తిమీర చీజ్ తరుగు వేసి దించేయాలి. పావ్‌ను నేతిలో వేయించాలి. వేడివేడిగా ప్లేటులో వడ్డించుకుని తినడమే తరువాయి.

## పనీర్ పావ్‌భాజీ ..

**కావలసినవి :** బన్నులు-8, బంగాళదుంపలు-3, టొమాటోలు-4, ఉల్లిపాయలు-2, పనీర్-కప్పు, ఉప్పు-కొద్దిగా, అల్ల వెల్లుల్లి ముద్ద- చెంచా, కారం-చెంచా, పసుపు-అరచెంచా, నెయ్యి, కస్తూరి మెంతి, పావ్‌భాజీ మసాలా-2 చెంచాల చొప్పున, కొత్తిమీర తరుగు-అర కప్పు, నిమ్మరసం-చెంచా.

**తయారీ :** అడుగు భాగం మందంగా ఉన్న పాత్రలో కొద్ది నెయ్యివేసి అదులో టొమాటో ముక్కలు పచ్చి బఠాణీలు, క్యాప్సికం, ఉడికించి చిదిమిన బంగాళదుంప, అల్లం వెల్లుల్లి ముద్ద, ఉప్పు వేసి రెండు నిమిషాలు వేయించాలి. అర కప్పు నీళ్లు పోసి మూత పెట్టాలి. మగ్గిన తర్వాత మెత్తగా మెదపాలి. కారం, పసుపు, పావ్‌భాజీ మసాలా,కస్తూరి మెంతి వేసి కలియతిప్పాలి. చివర్లో పనీర్, నెయ్యి, ఉల్లి,కొత్తిమీర తరుగు, నిమ్మరసం వేసి ఒక నిమిషం ఉంచి దించేయాలి. అంతే నేతిలో వేయించిన బన్నుతో భాజీ అమోఘంగా ఉంటుంది.

## గ్రీన్ పావ్‌భాజీ

**కావలసినవి :** బన్నులు-6, క్యాలీఫ్లవర్,క్యాప్సికం, బూడిద గుమ్మడి ముక్కలు, సొరకాయ ముక్కలు, బచ్చలి కూర, కొత్తిమీర, ఉల్లికాడల తరుగు, పచ్చి బఠాణీలు-అన్నీ ఒక కప్పు చొప్పున, వెల్లుల్లి ముక్కలు-2 చెంచాలు, బంగాళ దుంపలు-3, పచ్చిమిర్చి ముద్ద-చెంచా, ఉప్పు, పసుపు-చెంచా చొప్పున, వెన్న, నూనె-పావు కప్పు చొప్పున, పావ్‌భాజీ మసాలా-3 చెంచాలు, ఉల్లి ముక్కలు-కొద్దిగా, నిమ్మకాయ-ఒకటి.

**తయారీ :** బన్నులను నేతిలో వేయించాలి. బూడిద గుమ్మడి, సొరకాయ, బంగాళదుంపల ముక్కలు, పిచ్చి బఠాణీలను కుక్కర్లో ఉడికించుకోవాలి. బచ్చలి, ఉల్లికాడల ముక్కలను రెండు నిమిషాలు ఒక పాత్రలో ఉడికించి చల్లారాక గ్రైండ్ చేయాలి. వెల్లుల్లి, మిర్చి ముద్దను నేతిలో వేయించాలి. అందులో సన్నగా తుంచిన క్యాలీఫ్లవర్. క్యాప్సికం ముక్కలు వేసి అడుగంటకుండా కలియతిప్పుతూ మగ్గనివ్వాలి. ఇందులో కుక్కర్లో ఉడికించిన ముక్కలు, కొన్ని నీళ్లు, ఉప్పు, పసుపు వేయాలి. దగ్గర పడ్డాక బచ్చలి పేస్టు, పావ్‌భాజీ మసాలా వేసి నిమిషం పాటు సన్న సెగ మీద ఉంచిదించేస్తే సరిపోతుంది. ఉల్లి, నిమ్మ రసాలతో వహ్వా అనిపిస్తుంది. ❑



# పెరుగుతున్న అసత్య బోధకులు

'కడవరి దినములలో కొందరు అబద్ధికుల వేషధారణవలన మోసపరచు ఆత్మలయందును దయ్యముల బోధయందును లక్ష్యముంచి, విశ్వాస భ్రష్టులగుదురని ఆత్మ తేటగా చెప్పు చున్నాడు. ఆ అబద్ధికులు, వాతవేయబడిన మనస్సాక్షిగలవారై, వివాహము నిషేధించుచు..' (1 తిమోతి 4:1-3). రెండువేల ఇరవై సంవత్సరాల క్రితమే అపొస్తలుడైన పౌలు అబద్ధబోధకుల గురించి, దయ్యముల బోధగురించి హెచ్చరించాడు. ఈ ఆధునిక కాలంలో ఇలాంటి బోధలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. ఇందులో ఒకటి వివాహాన్ని నిషేధించడం. కొంతమంది యువతీయువకులు 'సహజీవనం' పేరుతో పెళ్లి చేసుకోకుండానే కలిసి జీవిస్తున్నారు. తర్వాత ఇష్టమైతే వివాహం చేసుకోవడం లేదంటే ఆ సహజీవనానికి బ్రేకప్ చెప్పుకునే విదేశీసంస్కృతి నేటి సమాజంలో బాగా పాకిపోయింది. తర్వాత అబద్ధపు బోధలు. బైబిల్‌లో లేని విషయాలను బోధిస్తూ, తమ పేరును గొప్ప చేసుకుంటున్నారు. 'అప్పటినుండి యేసు-పరలోకరాజ్యము సమీపించియున్నది మారు మనస్సు పొందుడని చెప్పుచు ప్రకటింప మొదలుపెట్టెను' (మత్తయి 4:17). యేసుప్రభువు తన పరిచర్యను మారుమనసు గురించి మొదలుపెట్టి, 'సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి' (మార్కు 16:15) అంటూ పరలోకానికి ఆరోహణమైవెళ్తున్నప్పుడు ఇదే మాటతో ముగించాడు. అంటే మన పరిచర్య అంతా ప్రత్యక్షంగానైనా, పరోక్షంగానైనా దేవుడి రాజ్యం, మారుమనస్సు ఈ రెండింటిని ఆధారం చేసుకునే చేయాలి. ఏవిధంగానైనా ఒక వ్యక్తిని ప్రభువు వద్దకు నడిపించేలా మన ప్రయాసం, ప్రార్థన అయి ఉండాలి. అతడు యేసుక్రీస్తును విశ్వసిస్తే చాలు అన్నీ ఆయనే చూసుకుంటాడు.



విచారకరమైన విషయమేమంటే 'మీ ఇంటిని నేడు దేవుడు ఆశీర్వదించబోతున్నాడు, ఆయన మీ ఆర్థిక స్థితిని బాగుచేస్తాడు, జబ్బులను తీసివేస్తాడు, సొంత ఇల్లు, కార్లు రానున్నాయి, మీ పిల్లలకు పెళ్లిళ్లు జరగబోతున్నాయంటూ' అమాయక ప్రజల్ని భ్రమపెడుతున్న బోధనలు చేస్తున్న బోధకులు పెరిగిపోతున్నారు. మారుమనసు, పాపక్షమాపణ, రక్షణ వీటితో ఏమాత్రం సంబంధం లేకుండానే యేసుక్రీస్తు మనల్ని ఆశీర్వదిస్తాడు అనే వ్యాపార ప్రకటనలు ఎక్కువైపోతున్నాయి. పేరు, ప్రతిష్టలు, డబ్బు, పదవులు ఈ ఆకర్షణలమాయలో పడి చాలామంది విశ్వాసులు సైతం బలహీనమైపోతున్నారు. సంఘాలు గ్రూపువిభేదాలు, కోర్టు కేసులతో నలిగిపోతున్నాయి. విశ్వాసం, ప్రేమ, సహోదరప్రేమ సన్నగిల్లితున్నాయి. కాబట్టి ఇకనుంచైనా స్వార్థం, సంకుచితాన్ని విడిచిపెట్టి, దేవుడిపై ఆధారపడి, సంఘ క్షేమం కోసం మనవంతు కృషి చేద్దాం. మనం సత్యసువార్తను ఆధారం చేసుకుని ముందుకు సాగిపోదాం.

-పి.వాణిపుష్ప

అంతర్వాణి

# వీటికి దూరంగా ఉంటే..

బరువు తగ్గాలనేది చాలా మంది కోరిక. కానీ.. ఎన్ని వ్యాయామాలు చేస్తున్నా అదుపులోకి రావడంలేదంటే ఆహారపుటల వాట్లను గమనించుకోవాలి. ముఖ్యంగా మీరు తినే వాటిల్లో ఇవి లేకుండా చూసుకోండి.

- నిల్వ, ప్రాసెస్ట్ ఆహారంలో కాస్త ఉప్పు ఎక్కువే ఉంటుంది. వాటిని దరిచేర నీయకండి. ఇంట్లోనూ ఉప్పు వాడకాన్ని బాగా తగ్గించండి. లేదంటే సోడియం తక్కువగా ఉండే రకాన్ని ఎంచుకోండి. లేదంటే మీ బరువులో ఏ మార్పూ ఉండకపోవచ్చు.
- ఫ్రెంచ్‌ఫ్రైస్, పొటాటో చిప్స్.. లాంటి జంక్‌ఫుడ్‌లో కెలోరీలు ఎక్కువ. పోషకాలు తక్కువ. అవి జీర్ణ ప్రక్రియపై ప్రతికూల ప్రభావాన్ని చూపించడంతో బరువు పెరిగే ప్రమాదం ఉంది.
- క్యాన్డ్, టిన్డ్ జ్యూస్‌లు, సోడాలు తరచూ తాగుతున్నారా? ఇందులో నిల్వకారక రసాయనాలు, షుగర్, సాల్ట్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి ఊబకాయానికి కారణమవుతాయి.
- క్యాండీ బార్లు/స్వీట్లలో చాలా వరకూ అనారోగ్యాన్ని కలిగించేవే. అధికమోతాదులో చక్కెర్లు, నూనెలు, రిఫైన్డ్ ఫ్లోర్ వంటివన్నీ కలిపి చేసే ఇవి బరువుని పెంచేస్తాయి. అందుకే వీటికి దూరంగా ఉండాలనే నియమం తప్పదు. ❑

## '29న విజయవాడలో మహాధర్నా'

చిలకలూరిపేటటౌన్,సెప్టెంబర్23,ప్రభాతవార్త: రాష్ట్రంలో ఉన్న పేద దళిత కుటుంబాలకు ప్రతి కుటుంబానికి మూడు సెంట్లు నివేశన స్థలం, రెండెకరాలు సాగుభూమి, ఇల్లు నిర్మించుకోవడానికి



రూ5లక్షలు ప్రభుత్వం ఇవ్వాలని కోరుతూ దళిత హక్కుల సాధన సామాజికన్యాయం కోసం ఈనెల 25వ తారీఖున కెవిపిఎస్, వ్యవసాయ కార్మిక సంఘం,సిఐటియు ఆధ్వర్యం లో చిలకలూరిపేట యడ్లపాడు మండలాలలో ర్యాలీలు నిర్వహించడం జరుగుతుందని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు యం విల్సన్, కార్మిక సంఘం నాయకులు సాతులూరి లూథర్‌లు శనివారం తెలిపారు. అదేవిధంగా ఈనెల 29వతేదీన విజయవాడలో ధర్నాచౌక్ వద్ద జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని వారు కోరారు. జిల్లా కార్మికసంఘం అధ్యక్షుడు కారుచోల రోశయ్య, సాతులూరి లూథర్, ఎస్‌బాబు, పేరుబోయిన వెంకటేశ్వర్లు, ప్రభాకరరావు, హనుమంతురావులు పాల్గొన్నారు.

## జిపిఎస్‌ను రద్దుచేయాలని 'ఫ్యాఫ్టో' నిరసన

చిలకలూరిపేట,సెప్టెంబర్23,ప్రభాతవార్త: జిపిఎస్‌ను రద్దుచేయాలని కోరుతూ, పాతపెన్షన్ విధానాన్ని ప్రభుత్వం కొనసాగించాలని కోరుతూ పట్టణంలోని ఫ్యాఫ్టో ఆధ్వర్యంలో వివిధ ఉపాధ్యాసంఘాల నాయకులు పట్టణంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయం వద్ద వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన



వారంరోజులలోనే సిపిఎస్ రద్దుచేస్తామని హామీ ఇచ్చి నాలుగు సంవత్సరాలు దాటినా దానిని అమలుచేయలేదని అన్నారు. ఈమేరకు తహసిల్దార్ జి సుజాతకు వినతిపత్రం అందచేశారు. ఫ్యాప్టో జిల్లా చైర్మన్ డి సంపత్‌బాబు, యూటిఎఫ్ జిల్లా నాయకులు కె తిరుపతిస్వామి, శ్రీనివాసరెడ్డి, ఎస్‌టియు రాష్ట్ర కార్యదర్శిపి శ్రీనివాసరావు, ఉమ్మడి జిల్లా సిపిఎస్ ప్రధాన కార్యదర్శి యు బేగ్, వివిధ సంఘాల నాయకులు బాబు దుర్గాప్రసాద్, సుధాకర్, విజయ్, శ్యామ్యూల్, సురేష్, జైపాల్, జమీర్‌భాష, కాలేషావలి, అబ్రహం నాయక్, టి కుమారి పాల్గొన్నారు.

## సాతులూరులో 'బాబుతో మేం'

నాదెండ్ల,సెప్టెంబర్23,ప్రభాతవార్త: మండలంలోని సాతులూరు గ్రామంలో శనివారం టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ బాబుతో మేము కార్యక్రమాన్ని



నిర్వహించారు. నాదెండ్ల మండల టిడిపి అధ్యక్షుడు బండారుపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ బాబుగారికి తోడుగా ఒక నియంతపై పోరాటం కోసం గ్రామంలోని ప్రతిఇంటికి వెళ్లి బాబుగారికి మద్దతుగా పోస్ట్ కార్డు ఉద్యమం ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాటిబండ్ల రమేష్‌బాబు, కమ్మ శ్రీనివాసరావు, నర్రా శ్రీనివాసరావు, రావుల సురేష్, నందిరెడ్డి నవీన్, బండారుపల్లి పుల్లారావు, చుండు అనీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘాట్ రోడ్డు సమీపంలో కోనేటి పునర్నిర్మాణ పనులు

యడ్లపాడు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త : మండల పరిధిలోని కొండవీడు కోట సమీపంలోని ఘాట్ రోడ్డు ప్రారంభ ప్రాంతములో ఉన్న పురాతన కోనేటి పున:నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కొండవీటి కోట అభివృద్ధి కన్వీనర్ కె శివారెడ్డి వివరిస్తూ 14వ శతాబ్దం నాటి కోనేటిని



అదేవిధంగా గెస్ట్‌హౌస్ ప్రాంతము వెనుక నున్న ఖాళీ ప్రదేశాన్ని, మేళ్లదిబ్బగా పిలువ బడే ప్రాంతాన్ని శుభ్రంచేసి సుందర వనంగా ఏర్పాటు చేయటంలో భాగంగా అటవీశాఖ కొండవీడు కోట అభివృద్ధి కమిటి విజ్ఞప్తిమేరకు పనులను ప్రారంభించటం జరిగిందన్నారు. ఈ పనులకు సంబంధించి అర్ధిక సహాయాన్ని శ్రీ భ్రమరా టౌన్షిఫ్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత గల్లా రామచంద్రరావుఅర్ధిక సహాయాన్ని అందిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా కొండవీడు కోట ప్రాంతములో అభివృద్ధి పనులను నిర్వహించుతున్నామని తెలిపారు.

## వర్షపు నీటితో నిండిన ఎంఇఒ కార్యాలయం

యడ్లపాడు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త : బంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో గత రెండు రోజులనుండి ఒక మోస్తరు భారీ వర్షాలు పడుతున్నాయి. ఈ క్రమంలో భాగంగా మండల కేంద్రం యడ్లపాడు గ్రామంలోని మండల విద్యావనరుల కేంద్రం పరిసర ప్రాంతము అంతా పల్లుగా ఉండటం కారణంగా కార్యాలయంలోపలికి వెళ్ళేందుకు అవకాశం లేకుండా శనివారం కురిసిన వర్షానికి



అప్రాంతము అంతా జలమయం అయ్యింది. అసలే కార్యాలయం పెచ్చులు ఊడుతూ గోడలు పటుత్వం తగ్గిపోవటంతో ఇనుప చువ్వలు బయట పడుతున్న తరుణంలో నీటిలో భవనం నానటంవలన రానున్న రోజులలో పడిపోయే అవకాశాలు మెండుగా ఉంటాయని పలువురు వ్యక్తపరుస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి కార్యాలయ ప్రాంతము అంతా నీరు నిల్వఉండకుండా చూడవల్సిన అవసరం ఎంతైనా ఉందని అంటున్నారు.

## 'గణేష్ విగ్రహాల నిమజ్జనంలో అల్లర్లు సృష్టిస్తే చర్యలు'

యడ్లపాడు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త : వినాయక చవితి విగ్రహాల నిమజ్జన సమయంలో సంబంధిత నిర్వాహకులు ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాలను నిర్వహించుకోవాలని, అలాకాకుండా సమస్యలు సృష్టించుకొని అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని




చిలకలూరిపేట రూరల్ సిఐ అచ్చయ్య పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని వివిధ గ్రామాలలో భారీగా విగ్రహాల నిమజ్జన కార్యక్రమాలు ప్రారంభం అవ్వటంతో ఆయన గ్రామాలవారీగా పర్యటించారు. ఈ సందర్భంగా వంకాయలపాడు గ్రామం కు విచ్చేసిన సమయం లో ఆయన వివరిస్తూ విగ్రహ కమిటీ సభ్యులు అప్రమత్తతతో ఉంటూ ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం నిర్వహించుకోవాలని, నిమజ్జన ఊరేగింపు సమయంలో ఎక్కడికక్కడ పోలీస్ బందోబస్తు ఏర్పాటుచేసామని, వాటే కాకుండా పెట్రోవాహనాలద్వారా పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ సమస్యలు రాకుండా ప్రశాంతంగా నిర్వహించుకోవాలని తెలియజేయటం జరిగిందన్నారు. ఆయనతోపాటు ఎస్సై పి రమేష్, ఎఎస్సై రోశిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

## 'గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలి'

యడ్లపాడు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త : గర్భవతులు, బాలింతలు రక్తహీనత నివారణకై మంచి పౌష్టికాహారాన్ని తీసుకోవాలని తద్వారా పుట్టబోయే బిడ్డ మంచి ఆరోగ్యవంతంగా ఉండటానికి అవకాశం ఉంటుందని ఆంధ్రప్రదేశ్ బాలల హక్కుల కమిషన్ మెంబర్ బత్తుల పద్మావతి పేర్కొన్నారు. సిడిపిఓ ప్రాజెక్టు నాదెండ్ల పరిధిలోని యడ్లపాడు గ్రామంలో పోషణ అభియాన్‌లో భాగంగా నిర్వహించబడుతున్న పౌష్టికాహార మాసోత్సవాలలో శనివారం జరిగిన సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు..ఎంపీపీ పిడతల యూన్స్ సాగర్, సిడిపిఓ జి శాంతకుమారి, ఎసిడిపిఓ బి నిర్మలరాణి, సర్పంచ్ కారుచోల హేమ, పిపి హేమలత, అసిస్ట్ సభ్యులు వెంకన్న, సూపర్‌వైజర్ ఎమ్ జోజమ్మ, టి పార్వతి, కె వెంకటరమణ, అర్ సామ్రాజ్యం, జి విజయకుమారి, కె నిర్మలస్వరూప్, ఎస్‌భూలక్ష్మి, ఎ ఉషారాణి, కె పద్మ, ఎన్ హనుమాయమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సచివాలయంలో ఏపి బాలల హక్కుల కమీషన్ సభ్యుని తనిఖీ



యడ్లపాడు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త : యడ్లపాడు గ్రామంలోని సచివాలయం టూను ఆంధ్రప్రదేశ్ బాలల హక్కుల కమీషన్ మెంబర్ బత్తుల పద్మావతి శనివారం ఆకస్మిక తనిఖీనిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె వివరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన సచివాలయ వ్యవస్థ అందరికీ అందుబాటులోకి రావటం జరిగిందని, దీని ద్వారా బాలలకు ఏవిధమైన సేవలు అందుతున్నాయి అనే అంశంపై పరిశీలించటం జరిగిందన్నారు. పాఠశాలలకు వెళ్లకుండా డ్రాప్అవుట్ అవుతున్న పిల్లలను గుర్తించి వీధరగా మరియు వారిని పనులలో ఉపయోగించే వారిని మరియు బాల్యవివాహాలపై స్థానిక మండల స్థాయి అధికారులు అవగాహన కలుగజేయాలని తెలియజేయటం జరిగిందని, ఎక్కడైనా బాల్యవివాహాలు జరిగితే వెంటనే స్థానిక అధికారులకు తెలియజే[illegible] వారు చర్యలు తీసుకుంటారని, అదేవిధంగా విద్యార్థులకు సంబంధించిన వివిధ రకాల సర్టిఫికేట్స్ వెంటనే వారికి అందేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోకు ఆదేశాలు ఇవ్వటం జరిగిందన్నారు.

## పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత: మాచర్ల కమిషనర్



మాచర్ల, సెప్టెంబరు 23 ప్రభాతవార్తః పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత అని మున్సిపల్ కమిషనర్ రమణబాబు అన్నారు. పట్టణంలోని పురపాలక సంఘంలో శనివారం నిర్వహించిన స్వచ్ఛతా హి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలంటే ప్లాస్టిక్ వాడకాన్ని నిషేదించాలన్నారు. ప్లాస్టిక్ వినియోగం వలన గృహ పరిసరాలు అధ్వాన్నంగా కనిపిస్తాయన్నారు. దోమలు దరిచేరకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా దోమ తెరలను వాడడం మంచిదన్నారు. పట్టణ అభివృద్ధిలో తాను, తన సిబ్బంది ముందడుగు వేస్తూనే ఉన్నామని, మీరు కూడా జత కలిసి అందరం కలిసి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుకుందామని అన్నారు. అనంతరం స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వార్డు శానిటేషన్ ఎన్విరాన్మెంట్ సెక్రటరీలు పవన్‌కుమార్, జాఫర్ అలీ, బోసు, తులసీనాయక్, శ్రీకాంత్, బడావలి, వెంకినాయక్, నగీన, సరోజ, సుమన, కరుణ, శ్రీలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## ధర్నాలో పాల్గొన్న రామచంద్రారెడ్డి

మాచర్ల, సెప్టెంబరు 23 ప్రభాతవార్తః రెండో విడత ఎంబీబీఎస్ కౌన్సిలింగ్‌లో అవకతవకలు జరిగాయంటూ ఏపీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు ఆధ్వర్యాన ఆధ్వర్యాన శుక్రవారం



విజ యవాడ ఆరోగ్య విశ్వ విద్యాలయం వద్ద జరిగిన ధర్నాలో కాంగ్రెస్ పార్టీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి, ఏపీ డాక్టర్స్ సెల్ చైర్మన్ యరమల రామచంద్రారెడ్డి పాల్గొన్నారు. వీసీకి వినతిపత్రం ఇచ్చి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మస్తాన్‌వలి, గురునాథం, నరసింహారావు, నాగరాజు, తాంతియా కుమారి, నరసింహయాదవ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## బీపీఎస్ అమలును అంగీకరించేది లేదు: యూటీఎఫ్

మాచర్ల, సెప్టెంబరు 23 ప్రభాతవార్తః బీపీఎస్ బిల్లు అసెంబ్లీలో ప్రవేశపెట్టేందుకు రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం చేస్తున్నట్లు వస్తున్న వార్తలను తాము వ్యతిరేకిస్తున్నామని, బీపీఎస్ బిల్లును



అంగీకరించేది లేదని యూటీఎఫ్ నేతలు స్పష్టం చేశారు. శనివారం పట్టణంలోని మండల రెవెన్యూ కార్యాలయం వద్ద వారు నిరసన వ్యక్తం చేశారు. పాత పెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు తహసీల్దార్ హుస్సేన్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## 'మహిళా బిల్లుతో నవయుగం ఆరంభం'

మాచర్ల, సెప్టెంబరు 23 ప్రభాతవార్తః మహిళా బిల్లుతో నవయుగం ఆరంభమైందని బీజేపీ మాచర్ల అసెంబ్లీ కన్వీనర్ నాసరయ్య అన్నారు. శనివారం పట్టణంలోని చక్రధర్ డిగ్రీ కళాశాలలో మహిళా



బిల్లుపై విద్యార్థినులతో సమావేశమై అవగాహన కల్పించారు. మహిళా బిల్లు 30 యేళ్ల క్రితమే రావాల్సిందని, అప్పుడే వచ్చి ఉంటే నేడు మహిళలు ఉన్నత స్థానాల్లో ఉండేవారని అన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ నారీ సంకల్పంతో ఎర్రకోట సాక్షిగా ఇచ్చిన మాటలను నిజం చేస్తూ నారీ శక్తి అభినియం ద్వారా పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ తీసుకొచ్చి వంద శాతం సభ్యులతో ఆమోదింపచేయడం గర్వకారణమన్నారు. రానున్న రోజులు మహిళలవే అన్నారు. బీజేపీ పట్టణ అధ్యక్షుడు ఒర్సు క్రాంతికుమార్ పాల్గొన్నారు.

## స్వచ్ఛతా హి వారోత్సవాలు



కారంపూడి, సెప్టెంబరు 23 ప్రభాతవార్తః మండలంలోని ఒప్పిచర్ల గ్రామంలో గల గురజాల రోడ్డులోని మండల ప్రాథమిక పాఠశాలలో స్వచ్ఛతా హి వారోత్సవాల్లో భాగంగా సర్పంచ్ ఇరికిదిండ్ల రమణ ఆధ్వర్యాన శనివారం విద్యార్థులచే మానవహారం ఏర్పాటు చేశారు. అనంతరం స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ కూరాకుల సుబ్బారావు, హెచ్ఎం భాస్కరరావు, పంచాయతీ గుమ్మస్తా సాగర్‌బాబు, ఉపాధ్యాయులు, క్లాప్ మిత్రలు పాల్గొన్నారు.

## 'సైకో పాలనను సాగనంపుదాం: టీడీపీ నేతలు

కారంపూడి, సెప్టెంబరు 23 ప్రభాతవార్తః సైకో పాలనను రాష్ట్రం నుంచి సాగనంపి సైకిల్ పాలనను తెచ్చుకుందామని టీడీపీ నేతలు అన్నారు. కారంపూడి పట్టణంలో శనివారం టీడీపీ నేతలు చంద్రబాబు అరెస్ట్‌కు నిరసనగా సంఘీబావ పాదయాత్ర నిర్వహించారు. అనంతరం రాత్రి సమయంలో కొవ్వొత్తుల ర్యాలీ జరిపారు. వారు మాట్లాడుతూ తమ అధినేత చంద్రబాబునాయుడును జైలులో ఉంచి వైసీపీ నేతలు పైశాచిక ఆనందం పొందుతున్నారన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించిన చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించి జైలుకు




పంపడం దుర్మార్గమన్నారు. రానున్న రోజుల్లో ప్రజలు వైసీపీ నేతలకు తగిన బుద్ధి చెబుతారన్నారు. కారంపూడిలోని పార్టీ కార్యాలయం నుంచి నరసరావుపేటలోని పెట్రోల్ బంకు వరకు సంఘీబావ పాదయాత్ర జరిపారు. చంద్రబాబునాయుడు కడిగిన ముత్యంలా జైలు నుంచి బయటకు వస్తారన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధిలో నడిపిన చంద్రబాబును జైలులో ఇబ్బంది పెడుతున్నారన్నారు. వైసీపీ నేతల కుట్రలకు అంతు లేకుండా పోయిందన్నారు. త్వరలోనే సైకో పాలన పోయి సైకిల్ పాలన వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కుర్రి శివారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు పంగులూరి అంజయ్య, గోళ్ల సురేష్ యాదవ్, మండల అధ్యక్షుడు ఉన్నం లక్ష్మీనారాయణ, బాలకృష్ణ, తండా మస్తాన్‌జాని, తోట నరసింహారావు, నాగవరపు రాముడు, కాల్వ పేరయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతాహి సేవ

దుర్గి, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త : స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా శనివారం దుర్గి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. పాఠశాల నుంచి బస్టాండ్ సెంటర్ వరకు విద్యార్థులు, ప్రజాప్రతినిధులు ర్యాలీ నిర్వహించి బస్టాండ్ సెంటర్‌లో స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ వాడకం నిర్మూల,



దోమల నివారణ, మొక్కల పెంపకం, వ్యక్తిగత పరిశుభ్రత అంశాలపై అవగాహన కల్పించి ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలన్నారు. అనంతరం స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాయపాటి మాణిక్యం, జెడ్పిటిసి సభ్యులు శెట్టిపల్లి యలమంద, ఈఒపిఆర్‌డి గుప్తా, ఎంపిటిసి సభ్యులు కటకం గోపాల్, పాఠశాల యస్‌యంసి చైర్మన్ తోటకూర వెంకటేశ్వర్లు, యంసివో బెంజిమెన్, కటకం చిన్నవెంకటయ్య, యం.గోవిందు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గోల్డ్ అప్రైజర్ అరెస్ట్: -రూ.20లక్షల నగదు, 304గ్రా.బంగారం స్వాధీనం

యడ్లపాడు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త : యడ్లపాడు గ్రామంలోని యూనియన్ బ్యాంకులో గోల్డ్ అప్రైజర్ నిడమానూరి హరీష్‌ను అదుపులోకి శనివారం తీసుకోవటం జరిగిందని ఎస్ఐ పి.రమేష్ తెలిపారు. అయన తెలిపిన వివరాల ప్రకారం గత మాసం అగస్టు 31వ తేదిన గ్రామంలోని యూనియన్ బ్యాంకులో అప్రైజర్‌గా విధులు నిర్వహించుతున్న నిడమానూరి హరిష్ బ్యాంకులో వివిధ ఖాతాల ద్వారా నకిలీ బంగారాన్ని డిపాజిట్ చేసి నగదును, అంతేకాకుండా అరోజు బ్యాంకులో కుదవ పెట్టిన ఖాతాదారులకు సంబంధించిన 304గ్రాముల బంగారాన్ని తీసుకొని పారిపోవటం జరిగింది. అయితే విషయం తెల్సుకున్న సంబంధింత బ్యాంకు అధికారులు ఫిర్యాదుచేయగా దానిపై కేసు నమోదుచేసి దర్యాప్తునిర్వహించామన్నారు. ఇందులో భాగంగా నేరానికి పాల్పడిన నిడమానూరి హరిష్ కోసం ప్రత్యేక గాలింపు నిర్వహించుతున్నామని, ఈ క్రమంలో శనివారం చిలకలూరిపేట సమీపంలోని జాతీయ రహదారి ప్రక్కనే ఉన్న పిఎస్5 రెస్టారెంట్ వద్ద గుర్తించిన పిదప రూరల్ సిఐ అచ్చయ్య, ఎస్సై పి రమేష్ సిబ్బందితో కలసి అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేయటం జరిగిందన్నారు. అతని వద్ద 20లక్షల నగదు, 304 గ్రాముల బంగారం స్వాదీన పర్చుకోవటం జరిగిందన్నారు.

## నిబంధనను తుంగలో తొక్కుతున్న పుట్లగూడెం బల్లకట్టు

అచ్చంపేట, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త : పుట్లగూడెం బల్లకట్టు వద్ద నియమ నిబంధనలు తుంగలో తొక్కి ప్రయాణం కొనసాగిస్తున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. వాహనాల తరలింపుపై ఒక్కో వాహనానికి తీసుకోవాల్సిన నగదు బోర్డు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరారు. ప్రయాణించే ప్రయాణికులకు సేఫ్టీ జాకెట్లు తూతూమంత్రంగా నాలుగు పక్కన పెట్టి అధికారులను మాయ చేస్తున్నారని, ఉన్న నాలుగు జాకెట్లు అధికారులు ఎవరైనా వచ్చే సమయంలో ప్రజలకు తగిలిస్తున్నారని వారు తెలిపారు. అధిక ధరలు వసూలు చేయడమే కాకుండా రేయింబవళ్ళు తేడా లేకుండా బల్లకట్టు నడుస్తుందని తెలిపారు. రాత్రి వేళల్లో ఓవర్ లోడ్‌తో వచ్చే లారీలను అనధికారికంగా మైనింగ్ నాపరాయి తరలించే లారీలను ఎక్కువ డబ్బులు వసూలు చేసి రాత్రి వేళల్లో కూడా బల్లకట్టు నడుపుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పరిశీలించాల్సిన అధికారులు నెలవారి మామూళ్ళకే పరిమితమై ప్రజల ప్రాణాలను నీటిపాలు చేసేందుకు అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉంటున్నారని సమీపవాసులు తెలిపారు. ప్రతి రోజు బల్లకట్టు పోయే వజ్రాల వేట కోసం అధిక సంఖ్యలో ప్రజలను తరిగొడ్డుకు చేరుస్తున్నారని ప్రజలు తెలిపారు. పుట్లగూడెం గ్రామంలోని పరిసర ప్రాంతాలలో కృష్ణానది అవతలి ఒడ్డున ప్రజలు వజ్రాల వేట కొనసాగించడం గమనార్హం. సుదూర ప్రాంతాల నుంచి రాజమండ్రి, రాజమహేంద్రవరం, విజయవాడ, గొల్లపూడి, చిలకలూరిపేట, నరసరావుపేట, వినుకొండ, నల్గొండ జిల్లా, సత్తెనపల్లి, క్రోసూరు, పిడుగురాళ్ళ నుంచి ప్రజలు తండోపతండాలుగా వజ్రాల వేటకు బల్లకట్టుపై తరలి వస్తున్నారు. ఉదయాన్నే 7 గంటలకు వచ్చి వారి వెంట అన్న పానియాలు తెచ్చుకొని వాటితో బల్లకట్టు మీదుగా అవతలికి వెళ్లి ఆదరి ఒడ్డున వజ్రాల వేట కొనసాగిస్తుండటం జరుగుతుంది. దొరికిన రాళ్ళను దొరికినట్టుగా వారి వెంట తెచ్చుకుంటున్నారు. ఈ క్రమంలో ప్రజలు ఒక్కొక్కరికి రూ.50 ల చొప్పున బల్లకట్టుకు చెల్లిస్తున్నారు. టిక్కెట్ రూ.30లు అయినప్పటికీ రూ.50 లు వసూలు చేస్తుండటం కమాన్ నరకం వీరికి లైఫ్ జాకెట్స్ కూడా ఇవ్వకపోవడం కొసమెరుపు. అధికారులు స్పందించి తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ప్రాణనష్టం జరిగే అవకాశం ఉందని ఆందోళన చెందుతున్నారు. బల్లకట్టు ఆదాయం పెంచుకునేందుకు వజ్రాలు దొరుకుతున్నాయని ఉదంతం ప్రజలలో కల్పించి రోజు వందల మంది ప్రజలను మోసం చేస్తూ వారి ఆదాయం కోసం అమాయకమైన ప్రజలలో వజ్రాల వేట విజృంభిస్తూ వారికి వీరికి దొరుకుతుందనే ప్రచారాలు చేయడంతో ప్రజలు అధిక సంఖ్యలో వజ్రాల వేటకు బల్లకట్టు మీద ప్రయాణం చేసి అవతలి ఒడ్డుకు వెళ్తున్నారు. రోజువారి ఆదాయం రూ.50 వేల వరకు వస్తుందని తెలుపుతున్నారు. మరో వైపు గణేష్ నిమజ్జనానికి వచ్చే వినాయకుల వద్ద నుండి ఒక్కో విగ్రహం నుంచి రూ.1000లు వసూలు చేస్తున్నారని ఉత్సవ కమిటీలు తెలిపారు. రశీదు మీద రూ.500లు ఉంటే రూ.1000లు వసూలు చేస్తున్నారని, ప్రతి రేటుకు సపరేటు అదనంగా వసూలు చేస్తూ ప్రజలను పిండి పిప్పి చేస్తున్నారని స్థానికులు ఆరోపించారు. సంబంధితశాఖ అధికారులు నిఘా వేసి బల్లకట్టు యాజమాన్యం అక్రమ ఆయుష్మాన్ భవ వైద్య సేవలు వినియోగించుకోండి

## నిబంధనలకు బల్లకట్టు చెల్లుచీటీ

అమరావతి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త : ఆయుష్మాన్ భవ ద్వారా ఇంటి వద్దకే వైద్యసేవలు అందుతున్నాయని సి.హెచ్.సి డాక్టర్ చందులాల్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆయుష్మాన్ భవ ద్వారా ఇంటి వద్దకే వచ్చి వైద్యసేవలు అందిస్తారని, ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ భవ వైద్య సేవలు వినియోగించుకోండి

అమరావతి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త : ఆయుష్మాన్ భవ ద్వారా ఇంటి వద్దకే వైద్యసేవలు అందుతున్నాయని సి.హెచ్.సి డాక్టర్ చందులాల్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆయుష్మాన్ భవ ద్వారా ఇంటి వద్దకే వచ్చి వైద్యసేవలు అందిస్తారని, ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోస్ట్ కార్డు ద్వారా చంద్రబాబుకు మహిళల సంఘీభావం

పెదకూరపాడు, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త : మాజీ సిఎం నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా పెదకూరపాడు తెలుగు మహిళ సంఘం అధ్యక్షురాలు కృష్ణకుమారి ఆధ్వర్యంలో పోస్ట్‌కార్డు ఉద్యమం శనివారం చేపట్టారు. ప్రధాన వీధుల్లో నినాదాలు చేసుకుంటూ వచ్చి పోలీస్‌స్టేషన్ సమీపంలో ఉన్న పోస్ట్ బాక్స్‌లో చంద్రబాబుకు అందేలా కార్డును పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైకో పాలన నశించి పోవాలని సైకిల్ రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముంతాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం సాగు పెంపొందించాలి

పెదకూరపాడు, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త : ప్రకృతి వ్యవసాయ సాగును పెంపొందించాలని పల్నాడు జిల్లా అడిషనల్ డిపిఎం ప్రేమ్ రాజు కోరారు. శనివారం పెదకూరపాడులో ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి ప్రకృతి వ్యవసాయంలో మెళకువలు నేర్పించారు. జరుగుతున్న పని విధానాన్ని



పరిశీలించారు. రాబోయే రోజుల్లో చేయవలసిన పనులను వివరించారు. రైతు భరోసా కేంద్రంతో అనుసంధానంగా ఉండాలని కోరారు. ప్రకృతి వ్యవసాయ సంబంధ ఫ్లెక్సీలు ప్రదర్శించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నందకుమార్, సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ అభ్యుదయ రైతు దర్శి శేషారావు, మిరపలో అంతర పంటలపై వివరించి పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలో రూ.38 వేలతో ఆర్వోప్లాంట్ ఏర్పాటు

అమరావతి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త : దాతలు గర్వించదగ్గ విషయమని ఎంపిడివో ఉమాదేవి అన్నారు. మండల పరిధిలోని కర్లపూడి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసిన దాతలు బాలశౌరి సునీల జ్ఞాపకార్థం రూ.38 వేలతో విద్యార్థుల అవసరార్థం ఆర్వో ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం



అభినందనీయమని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి మేడా శ్రీనివాసరావు, దాతలు భాగస్వామి సతీ మణి, సుశీల, చైర్మన్ నాగేంద్రబాబు, ప్రధానోపాధ్యాయులు పూర్ణ సుధాకర్‌రావు, అంగన్‌వాడీ కార్యకర్త, ఉపాధ్యాయినీ, మహిళా పోలీస్, అరుణ, పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల సమస్యలపై వినతి



పెదకూరపాడు, సెప్టెంబర్ 23 ప్రభాత వార్త : ఆంధ్రప్రదేశ్ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో అంగన్‌వాడీల సమస్యలపై క్రోసూరు ప్రాజెక్ట్ సిడిపిఓ స్వర్ణకుమారికి శనివారం డిమాండ్లతో కూడిన వినతా పత్రాన్ని ఇచ్చారు. ఈ నెల 25వతేదీన విజయవాడలో ధర్నా చౌక్ వద్ద సిఐటియు, ఏఐటియుసి, ఐఎఫ్‌టియు మూడు సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న సామూహిక దీక్షలో పాల్గొంటున్నామని వారు తెలిపారు. ప్రాజెక్ట్ కార్యదర్శి జయలక్ష్మి, అధ్యక్షులు శివపార్వతి, అంగన్‌వాడీ కార్యకర్తలు, ప్రజా సంఘాల నాయకులు తిమ్మిశెట్టి హనుమంతరావు పాల్గొన్నారు.



శనివారం న్యూఢిల్లీలో జరిగిన అంతర్జాతీయ న్యాయవాదుల సదస్సులో పాల్గొన్న ప్రధాని మోడీ



ఘజియాబాద్‌లో సిలిండర్ పేలుడుతో ఇల్లు ధ్వంసమైన దృశ్యం

# అమెరికా మొగ్గు భారత్‌వైపే!

## కెనడా, ఇండియా మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలు


**వాషింగ్టన్, సెప్టెంబరు 23:** ఖలిస్థానీ అంశంలో భారత్‌పై కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో చేస్తోన్న వ్యాఖ్యలతో రెండు దేశాల మధ్య సంబంధాలు దిగజారు తున్నాయి. ఈ సమయంలో రెండు మిత్ర దేశాల విషయంలో అమెరికా మొగ్గు ఎటువైపు ఉంటుందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. వీటికి పెంటగాన్ మాజీ అధికారి మైఖెల్ రూబిన్ ఏం చెప్పారంటే రెండు మిత్రదేశాల విషయంలో అమెరికా ఒకరికి మద్దతుగా నిలుస్తుందని నేను అనుకోవడం లేదు. ఒకవేళ అలా ఎంచుకోవాల్సి వస్తే ప్రస్తుత వ్యవహారంలో అమెరికా మొగ్గు భారత్ వైపే ఉంటుంది. ఎందుకంటే నిజ్జర్ ఒక ఉగ్రవాది. అమెరికాకు భారత్ చాలా ముఖ్యమైంది. మా బంధం చాలా ముఖ్యమైంది. కెనడా ప్రధాని హోదాలో జస్టిన్ ట్రూడో ఎక్కువ కాలం కొనసాగకపోవచ్చు. ఆయన వెళ్లిపోయిన తర్వాత కెనడాతో మా బంధాన్ని పునర్నిర్మించుకుంటాం అంటూ అమెరికా వ్యవహారశైలి గురించి మాట్లాడారు. అలాగే ఈ విషయంలో అమెరికా బహిరంగంగా జోక్యం చేసుకుంటుందా? అని మీడియా అడిగిన ప్రశ్నకు బదులిచ్చారు. నిజం చెప్పాలంటే ఈ ఘర్షణ భారత్ కంటే కెనడాకే ఎక్కువ ప్రమాదం. ఘర్షణే కావాలనుకుంటే అది ఏనుగుతో చీమ పోరాటం లాగే ఉంటుంది. భారత్



ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమనేది వాస్తవం. చైనాను ఎదుర్కొనే విషయంలో వ్యూహాత్మకంగా భారత్‌తో మా బంధం చాలా ముఖ్యమైంది అని స్పష్టం చేశారు. అలాగే ట్రాన్స్‌నేషనల్ రిప్రెషన్ అంటూ అమెరికా విదేశాంగ మంత్రి బ్లింకెన్ చేసిన వ్యాఖ్యలను మైఖెల్ తప్పుపట్టారు. మనల్ని మనం మోసం చేసుకోకూడదు. నిజ్జర్ కేవలం ప్లంబర్ కాదు. ఒసామా బిన్ లాడెన్ ఒక ఇంజనీర్ కాదు. ఎన్నో దాడులు చేసి నిజ్జర్ చేతులు రక్తంతో తడిసిపోయాయి. మనం మాట్లాడుతున్న సీమాంతర అణచివేత గురించి కాదు. సీమాంతర ఉగ్రవాదం గురించి అని అన్నారు. అమెరికా ట్విన్ టవర్స్ కూల్చి దాదాపు 3 వేల మందిని పొట్టనబెట్టుకున్న అల్‌ఖైదా అధినేత బిన్ లాడెన్‌ను 2011 మే 2న అమెరికా దళాలు హతమార్చిన విషయం తెలిసిందే. ప్రత్యేక కమాండో ఆపరేషన్ చేపట్టి పాకిస్థాన్‌లోని అబొటాబాద్ కంపౌండ్‌లో నక్కిన లాడెన్‌ను మట్టుబెట్టింది. ఇలా తమ దేశానికి హాని కలిగించిన ఉగ్రవాదిని అమెరికా దళాలు పాక్‌లోకి ప్రవేశించి హతమార్చాయని ఈ సందర్భంగా బ్లింకెన్‌కు మైఖెల్ గుర్తుచేశారు.

# చైనా యుద్ధానికి సిద్ధమవుతోంది

## నిక్కీహేలీ కీలక వ్యాఖ్యలు



**వాషింగ్టన్, సెప్టెంబరు 23:** అమెరికాకు మాత్రమే కాదు యావత్ ప్రపంచం మొత్తానికి చైనా పెద్ద ముప్పుగా ఉంది. ఆ దేశం యుద్ధానికి సిద్ధమవుతోంది. అందరూ జాగ్రత్తగా ఉండాలి అని అమెరికా అధ్యక్ష అభ్యర్థిత్వ రేసులో ఉన్న నిక్కీ హేలీ కీలక వ్యాఖ్యలు చేశారు. న్యూహ్యాంప్‌షైర్‌లో ఏర్పాటు చేసిన ఆర్థికవ్యవస్థ విధి, విధానాలపై ఏర్పాటు చేసిన ప్రసంగంలో చైనాను ఉద్దేశించి ఈ హెచ్చరికలు చేశారు. అమెరికాకు చైనాతో ప్రమాదం పొంచి ఉంది. అది యుద్ధానికి సిద్ధమవుతోంది. అమెరికాను ఓడించేందుకు చైనా 50 ఏళ్ల నుంచి పన్నాగాలు పన్నుతోంది. కొన్ని విషయాల్లో చైనా సైన్యం ఇప్పటికే అమెరికాసాయుధ బలగాలతో సమానంగా ఉంది. మనదేశ మనుగడకు, ముఖ్యంగా కమ్యూనిస్టు చైనాను ఎదుర్కొనేందుకు బలం, ఆత్మాభిమానం చాలా అవసరం. చైనా మన వాణిజ్య రహస్యాలను తెలుసుకుంటోంది. వారు మనపై గెలవాలని భావిస్తున్నారు అని ఆమె పేర్కొన్నారు. అనంతరం ఆమె ఆర్థిక ప్రణాళికను పంచుకుంటూ మధ్య తరగతి ప్రజలకు నిజమైన ఆర్థిక స్వేచ్ఛను అందించడానికి బలోపేతం చేస్తారని నమ్మకం ఉంది. ఫెడరల్ గ్యాస్, డీజిల్ పన్నును పూర్తిగా తొలగిస్తాం. దానివల్ల రికార్డు స్థాయి గ్యాస్ ధరలతో పోరాడుతున్న కుటుంబాలకు మేలు కలుగుతుంది. దేశ అధ్యక్షురాలిగా ఎన్నికైతే శ్రామిక కుటుంబాలకు ఆదాయపు పన్ను తగ్గిస్తా. బైడెన్ ప్రభుత్వం చేపట్టిన 500 మిలియన్ డాలర్ల గ్రీన్ ఎనర్జీ సబ్సిడీలను కూడా తొలగిస్తా. దీంతో శత్రుదేశానికి మనదేశం నుంచి ఆర్థిక ద్వారాలు మూసుకుపోతాయి. రాజకీయ నాయకులకు మాత్రమే కాకుండా ప్రభుత్వ అధికారులకు కూడా అయిదేళ్లకు మించి ఒకే పదవిలో ఉండకూడదు. కాలపరిమితిని అమలు చేయడం వల్ల వారు మంచి ప్రజా సేవకులుగా పనిచేస్తారు. అంతేకాకుండా మన ప్రభుత్వాన్ని భ్రష్టు పట్టించే రాజకీయాలకు దూరంగా ఉంటారు అని అన్నారు. వివేక్ రామస్వామి ఒహియోలో చైనాపై విదేశాంగ విధాన ప్రసంగం చేసిన రెండు రోజుల తర్వాత నిక్కీ హేలి ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

## ఇవిఎంల సాఫ్ట్‌వేర్ ఆడిట్‌పై పిల్‌ను తిరస్కరించిన 'సుప్రీం'



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 23:** ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల్లో ఉపయోగించిన సాఫ్ట్‌వేర్‌పై ఆడిట్ నిర్వహించి, ఆ నివేదికను ప్రజలకు బహిర్గతం చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను విచారించేందుకు భారత సర్వోన్నత న్యాయస్థానం నిరాకరించింది. రాజ్యాంగపరమైన నిబంధనలు ఉల్లఘించినట్లు చూపించే ఆధారాలేవీ పిటిషనరు సమర్పించలేదని పేర్కొంది. ఇవిఎం సోర్స్ కోడ్‌పై సందేహాలు వ్యక్తం చేస్తూ దాఖలైన ఈ ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని పరిశీలించిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ జెబి పర్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాల ధర్మాసనం పిటిషన్‌ను కొట్టివేసింది. ఎన్నికల నిర్వహణను కేంద్ర ఎన్నికల సంఘానికి అప్పగించారు. ఇసి నిబంధన ఉల్లంఘనలకు పాల్పడిందని చెప్పడానికి ఎటువంటి ఆధారాలను పిటిషనరు కోర్టుకు అందించలేదు. ముఖ్యంగా ఇవిఎంలపై అనుమానాలు కలిగించే ఏ సమాచారాన్ని ఇవ్వలేదు అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. విధానపరమైన అంశాల్లో తాము జోక్యం చేసుకోబోమని స్పష్టం చేసింది. సోర్స్ కోడ్‌ను బహిర్గతం చేస్తే దానిని ఎవరు హ్యాక్ చేయగలరో మీకు తెలుసంటూ పిటిషనరును ఉద్దేశించి సిజెఐ వ్యాఖ్యానించారు. పిటిషను దాఖలుకు ముందు స్వచ్ఛంద ఆడిట్ కోసం ఇసినే కోరి ఉంటే బాగుండేదని అన్నారు. సోర్స్‌కోడ్ అనేది ఇవిఎంకు ఎంతో కీలకం. ఇది ప్రజాస్వామ్య మనుగడకు సంబంధించిన అంశం అని పేర్కొంటూ సునీల్ ఆహ్యా అనే వ్యక్తి ఈ పిల్‌దాఖలు చేశారు. బ్యాలెట్ల స్థానంలో ఇవిఎంలు వచ్చాక పలు సందర్భాల్లో వాటి పనితీరుపై సందేహాలు వ్యక్తమవుతూ వస్తున్న విషయం తెలిసిందే.

## సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడం మానండి

### కాశ్మీర్ అంశాన్ని ప్రస్తావించిన పాకిస్థాన్‌కు భారత్ కౌంటర్



**న్యూయార్క్, సెప్టెంబరు 23:** అంతర్జాతీయ వేదికలపై భారత్‌పై విషంకక్కి దాయాది దేశం పాకిస్తాన్ ప్రతిసారి అబాసుపాలవుతూనే ఉంటుంది. మన దౌత్యవేత్తల చేతిలో గట్టి దెబ్బలు తింటున్నా దాని వైఖరిలో మాత్రం మార్పు కనిపించదు. తాజాగా న్యూయార్క్‌లో ఐక్యరాజ్యసమితి 78వ సర్వ ప్రతినిధి సమావేశాల్లో మాట్లాడుతూ పాకిస్తాన్ మరోసారి కశ్మీర్ అంశాన్ని ప్రస్తావించింది. దీనికి మనదేశం గట్టి కౌంటర్ ఇచ్చింది. పాక్ చేయాల్సిన మూడు పనుల గురించి చెప్పింది. పాకిస్థాన్ ఆపద్ధర్మ ప్రధాని అన్వర్ కాకర్ ఐక్యరాజ్యసమితి సమావేశాల్లో కాశ్మీర్ అంశాన్ని లేవనెత్తారు. దీనిపై భారత్ స్పందిస్తూ నిరాధార ఆరోపణలు, తప్పుడు ప్రచారంతో అంతర్జాతీయ వేదికలను దుర్వినియోగం చేయడం పాకిస్తాన్‌కు అలవాటుగా మారింది. మానవ హక్కుల విషయంలో తన దారుణమైన రికార్డు నుంచి అంతర్జాతీయ సమాజం దృష్టి మరల్చడానికే ఈ కుయుక్తులని అందరికీ తెలుసు. జమ్మూ కశ్మీర్, లద్దాఖ్ ప్రాంతాలు భారత్‌లోని అంతర్భాగాలని మేం పునరుద్ఘాటిస్తున్నాం. అక్కడి విషయంలు మా అంతర్గతం. మా విషయాలపై మాట్లాడటానికి పాకిస్థాన్‌కు ఎలాంటి హక్కులేదు. దక్షిణాసియాలో శాంతియుత పరిస్థితుల కోసం పాక్ మూడు పనులు చేయాల్సి ఉంది. ఒకటి సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహించవద్దు. ఉగ్రకార్యకలాపాలను నిలిపివేయాలి. రెండు తన దురాక్రమణలో ఉన్న భారత భూభాగాలను వెంటనే ఖాళీ చేయాలి. మూడు పాకిస్థాన్‌లో మైనారిటీల హక్కు ఉల్లంఘనను అరికట్టాలి అని గట్టి బదులిచ్చింది. ఇదివరకు అన్వర్ కాకర్ మాట్లాడుతూ భారత్‌తో పాకిస్థాన్ శాంతిని కోరుకుంటోందని, రెండు దేశాల మధ్య శాంతికి కశ్మీర్ కీలకమంటూ వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాదం ఉన్నచోట చర్చలకుతావులేదని భారత్ ప్రభుత్వం పాక్‌కు ఇప్పటికే పలుమార్లు స్పష్టం చేసింది. ఇక ఈ సర్వప్రతినిధి సమావేశాలకు భారత్ తరఫున ప్రధాని మోడీ స్థానంలో విదేశాంగ మంత్రి జైశంకర్ హాజరవుతారు. ఆయన సెప్టెంబర్ 26న ప్రసంగిస్తారు.

## కొత్త పార్లమెంట్ మోడీ మల్టీప్లెక్స్

### కాంగ్రెస్ సీనియర్ నేత జైరాంరమేష్




**న్యూఢిల్లీ, సెప్టెంబరు 23:** నూతన పార్లమెంట్ మోడీ మల్టీప్లెక్స్ అని కాంగ్రెస్ విమర్శించింది. నూతన భవనంలో చర్చలు కనుమరుగయ్యాయని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాంరమేష్ ట్విటర్ వేదికగా ఆరోపించారు. కొత్త పార్లమెంట్‌లో నాలుగురోజుల పాటు జరిగిన సమావేశాలను ప్రస్తావిస్తూ ఆయన చేసిన ఈ వ్యాఖ్యలకు బిజెపి గట్టి కౌంటర్ ఇచ్చింది. నూతన పార్లమెంట్ మోడీ మల్టీప్లెక్స్ లేదా మారియట్. కొత్త భవనంలో నాలుగు రోజులపాటు జరిగిన సమావేశాల్లో చాలా విషయాలను గమనించా. ఈ భవనం ప్రధాని మోడీ లక్ష్యాలను చాలా బాగా అర్థం చేసుకోగలిగింది. చట్టసభల్లో చర్చలు కనుమరుగైనట్లుగా అనిపిస్తోంది. పార్లమెంట్ ఆవరణలో కూడా ఇదే కొనసాగుతోంది. రాజ్యాంగంలో ఎలాంటి సవరణలు చేయకుండానే ప్రధాని విజయం సాధించారు అని విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా ఆయన పాత పార్లమెంట్‌ను గుర్తు చేసు కున్నారు. పాత పార్లమెంట్‌లో ప్రతి సభ్యుడితో చర్చలు జరిపే అవకాశం ఉండేదని అన్నారు. ప్రస్తుతం సభ్యులను చూసేందుకు బైనాక్యులర్ అవసరం ఉంటుందేమో అంటూ కేంద్రంపై వ్యంగాస్త్రాలు సంధించారు. ఇవి సమావేశా లను చర్చలను బలహీనపరుస్తాయని ఆరోపించారు. గతంలో సెంట్రల్ హాల్, కారిడార్లలో నడిచేందుకు వీలు ఉండేదని, ఇక్కడ చాలా ఇరుకుగా ఉన్నట్లు అనిపిస్తోందన్నారు. మళ్లీ పాత పార్లమెంట్ వెళ్లేందుకు ఎదురు చూస్తుంటాను అని కాంగ్రెస్ నేత అన్నారు. జైరాంరమేష్ చేసిన వ్యాఖ్యలను బిజెపి తీవ్రంగా ఖండించింది. ఈ అంశంపై బిజెపి జాతీ యాధ్యక్షుడు జెపి నడ్డా స్పందించారు. కాంగ్రెస్ పాటించే అత్యల్ప ప్రమాణాల్లో ఇదీ ఒకటి. ఈ చర్య ద్వారా కాంగ్రెస్ 140కోట్ల మంది భారతీయుల ఆకాంక్షలను అవమాని స్తోంది. పార్లమెంట్‌కు వ్యతిరేకంగా మాట్లాడటం ఆ పార్టీకి ఇది మొదటిసారి కాదు. గతంలోనూ ఈ విధంగా మాట్లాడి విమర్శల పాలైంది అని కాంగ్రెస్‌కు కౌంటర్ ఇచ్చారు.

# దేశంలో కరోనా తాజా కేసులు-70

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబర్23:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 70 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,98,463కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,65,966మంది కోలుకోగా 466 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,32,031కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.82 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది.

మహా రాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,71,416కి చేరగా, 80,22,681 మంది వరకు కోలుకున్నారు.1,48,561 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,278కి చేరింది.అందులో 68,35,218 మంది కోలుకున్నారు.72,042మంది మరణించారు.



## శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఖతార్ ఎయిర్‌లైన్స్ విమానం అత్యవసర ల్యాండింగ్

**శంషాబాద్ సెప్టెంబర్23,ప్రభాతవార్త:** దోహ నుండి నాగపూర్ వెళ్లాల్సిన కత్తర్ విమానం శంషాబాద్ ఎయిర్‌పోర్టులో శనివారం అత్యవసరంగా ల్యాండింగ్ అయింది.దోహ నుండి మహారాష్ట్రలోని నాగపూర్ బయలుదేరిన ఖతర్ ఎయిర్ లైన్స్‌కు చెందిన విమానం శనివారం ఉదయం శంషాబాద్ ఎయిర్‌పోర్టులో అత్యవసరంగా ల్యాండ్ అయింది.నాగపూర్‌లో వాతావరణ అనుకూలించపోవడంతో ఆ విమానాన్ని శంషాబాద్‌కు దారి మళ్లించారు.విమానంలో 300మంది ప్రయాణికులు ఉన్నారు.వారంతా ఇక్కడ సురక్షితంగా దిగారు.

# ఐఐటిల అభివృద్ధికి పరిశ్రమల సహకారం అవసరం

## తిరుపతి ఐఐటి విజయాలు,పురోగతి అభినందనీయం: సజ్జన్ జిందాల్

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:** తిరుపతి ఐఐటి స్వల్ప కాలంలో ఎన్నో విజయాలు,పురోగతి సాధించిందని జెయస్‌డబ్ల్యు ఫౌండేషన్ ఛైర్మెన్, మిస్టర్, అశ్విన్ బజాజ్ గ్రూప్ హెడ్‌ఆఫ్ ఇన్వెస్టర్ రిలేషన్స్ అండ్ అకడమి రిలేషన్స్ తిరుపతి ఐఐటి బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ ఛైర్మెన్ సజ్జన్ జిందాల్ అభినందించారు. తిరుపతి ఐఐటి ఏర్పేడు మండల కేంద్రానికి ఒక కిలో మీటర్ల దూరంలో స్థాపించారు.ఐఐటిల మనుగడకు పరిశ్రమల సహాకారం ఎంతో అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ఐఐటి విద్యార్థులకు అందిస్తున్న విద్యావిధానాలు,సదుపాయాలు అభినందనీయం అన్నారు. సజ్జన్ జిందాల్ తన సతీమణితో రాగా తిరుపతి ఐఐటి మొదటి సారి రాగా సిబ్బంది,విద్యార్థులు ఘనస్వాగతం పలికారు.ఆయన రాక సందర్భంగా సంస్థ డైరెక్టర్,ఫ్యాకల్టీ, సిబ్బందితో జిందాల్ దంపతులు ముఖాముఖి సమావేశం ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా ఐఐటి నిర్వాహకులు సాధించిన ప్రగతి అనుసరిస్తున్న విద్యావిధానాలు విద్యార్థులకు అందిస్తున్న సదుపాయాలు,క్యాంపస్‌లో పరిస్తితి ఏర్పాట్లును వివరించారు.ఈ ఐఐటి 2015లో స్థాపించినప్పటికి ఐదేళ్ళ పాటు పొరుగు నీడలో ఉంటూ సొంత భవనాలు,విద్యార్థులకు హాస్టల్స్ భవనాలు, విద్యాలయాన్ని ఓ దేవాలయంలా రూపుదిద్దిన నిర్వాహకుల చొరవను జిందాల్ దంపతులు అభినందించారు.ఇక్కడ పరిశీలించిన జిందాల్ మాట్లాడుతూ ప్రారంభం నుంచి తక్కువ సమయంలో ఇంత ప్రగతి సాధించారంటే మీలోని జవాబుదారితనం పట్టుదల ఎనలేనిదన్నారు. ఇక విద్యార్థులను ఆకట్టుకొనడంలో ఽకూడా ప్రగతి సాధించారన్నారు. జాతీయ స్థాయిలోని ఐఐటిల జాబితాలో ముందంజలో ఉండాలనే సంస్థ లక్ష్యం వారి ప్రగతికి నిదర్శనం అన్నారు.

**ఇన్నోవేషన్ ప్రోత్సాహం ప్రశంసనీయం:** తిరుపతి ఐఐటి శ్రీకాళహస్తీశ్వరాలయానికి సమీపంలోని ఏర్పేడులో ఏర్పాటు చేయటం అక్కడ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా అందిస్తున్న విద్యావిధానంతో పాటు సంస్థ అందిస్తున్న ఇన్నోవేషన్ ప్రోత్సాహం ప్రశంసనీయం అని జిందాల్ అభినందించారు.వ్యవస్థాపకత, భవిష్యత్ అభివృద్ధి, దార్శనికత,మార్గదర్శకత్వాన్ని ఆయన సిబ్బంది, విద్యార్థులతో పంచుకున్నారు.విద్యారంగం,పరిశ్రమల మధ్య పరస్పర సహాకారం ఎంతో ముఖ్యం అన్నారు.విద్యార్థులు తమ కలలను, తమ తల్లిదండ్రుల కలలను సాకారం చేయటంలో పట్టుదలతో కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఇందుకు పట్టుదల అంకిత భావం ఎంతో అవసరమన్నారు.

**అభివృద్ధికి సహకరిస్తా:** ఈ సందర్భంగా జిందాల్ మాట్లాడుతూ తాను తిరుపతి ఐఐటిని మొదటి సారి దర్శించానని అయితే తాను తిరుపతి ఐఐటిని చూసిన తరువాత ఇక్కడ విద్యార్థులకు కావాల్సిన సకల సదుపాయాలను కల్పించుటకు సహకరిస్తామని ప్రకటించారు. వివిధ సౌకర్యాలు, మౌలిక సదుపాయాలు పరిశీలించానని ఇక్కడ సంస్థ విద్యా ర్థులకు అందిస్తున్న సదుపాయలు అద్భుతంగా ఉన్నాయన్నారు. విద్యాప్ర మాణాలు ఽకూడా సంతృప్తి కలిగించాయన్నారు.ఈ విద్యాసంస్థ మార్గద ర్శకత్వం కోసం సహాయ సహకారాలు అందిస్తామని ప్రకటించారు.సంస్థ భవిష్యత్తు విస్తరణ అభివృద్ధి ఆంధ్ర ప్రదేశ్‌కే కాకుండా భారత దేశానికే తలమానికంగా అబివృద్ధి చెందాలని కాంక్షిస్తున్నట్లు జిందాల్ ప్రకటిం చారు.ఈ కార్యక్రమాల్లో డైరెక్టర్ ప్రొఫెసర్ కె.ఎన్ సత్యనారాయణ జెఎస్ డబ్ల్యుకిచెందిన సజ్జన్ జిందాల్ ఆయన సతీమణి సంగీత జిందాల్ పాల్గొన్నారు.



జెఎస్‌డబ్ల్యు నుంచి వచ్చిన జిందాల్‌కు ఐఐటి అభివృద్ధిని వివరిస్తున్న డైరెక్టర్ సత్యనారాయణ

## ఆర్గాన్ డోనర్స్‌కు ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు

### స్టాలిన్ ప్రభుత్వం కీలక నిర్ణయం



**చెన్నై, సెప్టెంబరు 23:** తమిళనాడులోని స్టాలిన్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అవయవ దాతలు ప్రభుత్వం లాంఛనాలతోనే అంత్యక్రియలు నిర్వహిస్తామని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవయవ దానం విషయంలో తమిళనాడు దేశంలోనే అగ్రగామిగా ఉంది. విషాదకర పరిస్థితుల్లో తమ ఆత్మీయుల అవయవాలను దానం చేసేందుకు ముందుకు వచ్చిన కుటుంబాల నిస్వార్థమైన త్యాగాల వల్లే ఈ ఘనత సాధ్యమైంది. మరణానంతర అవయవదానం చేయటం వల్ల ఎంతో మంది ప్రాణాలు నిలబడ్డాయనే విషయాన్ని ప్రతి ఒక్కరూ తమ బంధుమిత్రులకు తెలియచేయాలి. మిగిలిన వాళ్ళ కూడా అవయవ దానం చేసేలా ప్రోత్సహించాలి. అవయవ దాతలు, వారి కుటుంబ సభ్యుల త్యాగాన్ని గుర్తించి ఆర్గాన్ డోనర్స్ అంత్యక్రియలకు రాష్ట్రం తరఫున గౌరవం ఇవ్వాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నాం అని సిఎం స్టాలిన్ తెలిపారు.

## భారతీయ భాషల్లో చట్టాలు తర్జుమా చేయడానికి కేంద్రం చర్యలు : ప్రధాని నరేంద్రమోడీ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 23:** భారతీయ న్యాయవ్యవస్థ తన చట్టాలను గౌరవిస్తుందని, దేశానికి బలమైన, వ్యక్తిగతమైన న్యాయవ్యవస్థ అవసరం ఉందని ప్రధాని మోడీ అన్నారు. ఏ దేశ అభివృద్ధికైనా ఆ దేశం న్యాయవ్యవస్థ పాత్ర కీలకమైందన్నారు. ఇంటర్నేషనల్ లాయర్స్ కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో సిజెఐ డివై చంద్రచూడ్ కూడా పాల్గొన్నారు. చట్టాలను రెండు విధాలుగా ప్రజంట్ చేయాలని, ఒకటి లీగల్ భాషలో, మరొకటి సామాన్యుడికి అర్థమయ్యే భాషలో ఉండేందుకు తమ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లు మోడీ అన్నారు. తీర్పులను ప్రాంతీయ భాషల్లో అందుబాటులోకి తెచ్చినందుకు సుప్రీంకోర్టు సిజె చంద్రచూడ్‌ను మెచ్చుకున్నారు. భారత స్వాతంత్ర్యోద్యమ సమయంలో లాయర్లు కీలక పాత్ర పోషించినట్లు మోడీ తెలిపారు. గాంధీ, తిలక్, సావార్కర్, అంబేద్కర్ అందరూ లాయర్లే అన్నారు. ప్రజలకు న్యాయపరమైన హక్కుల గురించి ఈ సమావేశం చైతన్యం కలిగిస్తుందని ఆశిస్తున్నట్లు ప్రధాని వెల్లడించారు.



## హమ్‌సఫర్ ఎక్స్‌ప్రెస్‌లో మంటలు

**గాంధీనగర్, సెప్టెంబరు 23:** గుజరాత్‌లోని వల్సాడ్‌లో హమ్‌సఫర్ ఎక్స్‌ప్రెస్ రైలులో మంటలు చెలరేగాయి. తమిళనాడులోని తిరుచురాపల్లి, శ్రీ గంగానగర్ మధ్య ఈ రైలు నడుస్తోంది. ఇది వల్సాడ్ స్టేషన్ సమీపంలోకి వచ్చిన సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. రైలుకు చెందిన బ్రేక్ వ్యాన్ కోచ్‌లో మధ్యాహ్నం సమయంలో మంటలు ప్రారంభమయ్యాయని సంబంధిత అధికారులు వెల్లడించారు. దీంతో పక్క బోగీల్లోని ప్రయాణికులందరినీ వెంటనే దించేశారు. ఇప్పటివరకు అందిన సమాచారం ప్రకారం అంతా సురక్షితంగా ఉన్నారని మంటలు అదుపులో ఉన్నాయని తెలుస్తోంది. సమాచారం అందడంతో వెంటనే రైల్వే అధికారులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. అయితే ఘటనకు గల కారణాలు తెలియాల్సి ఉంది.



సభలో మాట్లాడుతున్న ఆలం వెంకటనరసానాయుడు

## కడిగిన ముత్యంలా చంద్రబాబు బయటకు వస్తారు

### ఆలం వెంకటనరసానాయుడు

**నార్పల రూరల్, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడుకు తోడుగా ఒక నియంత పాలనపై పోరాటం కోసం మేము సైతం రిలే నిరాహారదీక్ష కార్యక్రమాన్ని ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డి సూచన మేరకు జిల్లా నాయకులు ఆలం వెంకటనరసానాయుడు అధ్యక్ష తన పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలు హాజరై శనివారం దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలం వెంకటనరసానాయుడు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలా బయటకు వచ్చి తిరిగి ప్రజాక్షేత్రంలోకి వస్తారన్నారు. నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్, అక్రమ కేసుపై ప్రజల్లో విస్తృతంగా చర్చ పెట్టండి అధినేత మచ్చలేని చంద్రునిగా బయటకు బస్తారని, ఎవరు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా అక్రమ కేసుల నుండి చంద్రబాబు బయటకు వస్తారన్నారు. జగన్‌రెడ్డి ప్రభుత్వం ఇసుక, మద్యంతో వచ్చే ఆదాయాన్ని వైసిపి నాయకులు జేబుల్లో వేసుకుంటూ అప్పులు మాత్రం రాష్ట్ర ప్రజల నెత్తిపై రుద్దుతున్నారన్నారు. రాష్ట్రం మన ఊరు మన ప్రాంతం బాగుపడాలంటే సిఎంగా చంద్రబాబునాయుడును చేయడమే ధ్యేయమన్నారు. ఏ తప్పు చేయని టిడిపి అధినేత చంద్రబాబునాయుడుని రాజకీయ కక్షతో జైలుకు పంపించడం దుర్మార్గమనిఆయన పేర్కొన్నారు.కార్యక్రమంలో రంగారెడ్డి, ఎర్రినాగప్ప,రాఘవ నాయుడు, జాఫర్, రాజన్న, వెంకటనారాయణమ్మ, చంద్రబాబు, వెంకటనారాయణరెడ్డి,పిఎల్ లక్ష్మినారాయణ, తలారికుళ్లాయప్ప, కార్యకర్తలు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

## గడపగడపకు కార్యక్రమంలో ఎమ్మెల్యే దుద్దుకుంట

**అమడగూరు, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:** మండంలోని పూలుకుంటపల్లి పంచాయతీలోని బచ్చరవాండ్లపల్లి, గోపాల్‌నాయక్‌తాండా, ఏటిగడ్డతాండ, కుమ్మరిండ్ల గ్రామాల్లో శనివారం జగనన్నే మా నమ్మకం స్టిక్కర్లతో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సమస్యలు తెలుసు కునేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. అదేవిధంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత వ్ం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించి వారికి బుక్‌లెట్ అందించారు. గ్రామాల్లో వీధిలైట్లు, హౌసింగ్ బిల్లులు, పెన్షన్ల గురించి ఎమ్మెల్యేకు గ్రామస్తులు వివరించారు. ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులకు తెలియచేశారు. రాష్ట్రంలో కులమతాలకు అతీతంగా అర్హులందరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. జగనన్న ప్రవేశపెట్టిన పథకాలే రాబోవు ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వాన్ని గెలిపిస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వెంకటరెడ్డి, ఎంపిడిఒ మునెప్ప, ఎంఇఒ సంపూర్ణ, కన్వీనర్ సూర్యనారా యణరెడ్డి, ఎంపిపి గజ్జల ప్రసాద్‌రెడ్డి, జెడ్‌పిటిసి కవిత శంకర్‌రెడ్డి, హౌసింగ్ కార్పోరేషన్ డైరెక్టర్ శేషరెడ్డి, రాష్ట్ర వడ్డెర్ల కార్పొరేషన్ డైరెక్టర్ ఉమారాజు, రాష్ట్ర బట్రాజుల కార్పోరేషన్ డైరెక్టర్ మధుసూదన్‌రాజు, మార్కెట్‌యార్డు వైస్‌చైర్మన్ నక్కల చిన్నప్ప, ట్రాన్స్‌కో ఎఇ రామసూరారెడ్డి, డాక్టర్ సురేష్, సహకార బ్యాంకు అధ్యక్షులు బొమ్మిరెడ్డి సూర్యనారాయణరెడ్డి, వైకెపి ఎపిఎం గోపాల్‌అనిల్‌గుప్తా, సర్పంచులు షబ్బీర్, శ్రీధర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, రంగారెడ్డి, ఆదినారాయణ, సరస్వతి, శంకర్, ఎంపిటిసిలు పెద్దప్పయ్య, శ్రీరాములు, నారాయణ, లక్ష్మీపతి, సచివాలయం కన్వీనర్లు దాదిరెడ్డి హరినాథ్‌రెడ్డి, మండల బూత్ కన్వీనర్ దాదిరెడ్డి నరసింహారెడ్డి, దొడ్డప్ప, డీలర్ల సంఘం అధ్యక్షులు కొండారెడ్డి, డీలర్లు ఉత్తప్ప, నాగరాజు, ఆది, సుధాకర్, రాజు, మండల కో ఆప్షన్ మెంబర్ ఖాజాపీర్, కాసుల శంకర, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, గృహసారథులు, సిబ్బంది, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నిమజ్జనానికి తరలివెళుతున్న గణనాథులు

## లేపాక్షిలో ఘనంగా గణేశ నిమజ్జనం

**లేపాక్షి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన లేపాక్షిలో వినాయక నిమజ్జనం శనివారం ప్రశాంతంగా జరిగింది. ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. లేపాక్షి భజన మందిరం ఎస్‌సి కాలనీ పాత లేపాక్షి నంది విగ్రహం సమీపంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి వాహనాల్లో వుంచి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అడుగడుగునా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. డిజెలను ఏర్పాటు చేసుకుని యువతీ యువకులు నృత్యాలు చేస్తూ కేరింతలు కొడుతూ గణేష్ ప్రతిమలను ప్రధాన రహదారి గుండా ఊరేగింపు నిర్వహించారు. ఆయా ప్రాంతాల విగ్రహాలను వందలాది మంది భక్తజన సందోహం మధ్యన ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ ఊరేగింపు నిర్వహించారు. గ్రామంలో వినాయక విగ్రహాల ఊరేగింపు సందర్భంగా ఆయా విగ్రహాల నిర్వాహకులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పలు జాగ్రత్తలు తీసుకున్నారు. ఎఎస్‌ఐ సర్ఫుద్దీన్ ఆధ్వర్యంలో వినాయక విగ్రహాల ఊరేగింపు సందర్భంగా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆరు రోజుల పాటు విగ్రహాలకు విశేష పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శనివారం రాత్రి గణేష్ విగ్రహాల ఊరేగింపు అనంతరం లేపాక్షి పెద్దచెరువులో విగ్రహాలను నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో పెద్దఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# చంద్రబాబుపై కూడా అవినీతి మచ్చ ఉండాలనుకున్న జగన్

### మాజీ మంత్రి పరిటాల సునీత వ్యాఖ్యలు, నారా భువనేశ్వరి, బ్రాహ్మణి, నందమూరి బాలకృష్ణను కలిసిన సునీత

**అనంతపురం, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త బ్యూరో :** ఒకనేరస్తుడు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రంలో పరిస్థితులు ఎలా ఉంటాయో ఇప్పుడు మనం చూస్తున్నామని నారా భువనేశ్వరి, బ్రాహ్మణి, నందమూరి బాలకృష్ణను ఆమె కలిశారు. చాలా సేపు వారితో సుదీర్ఘంగా సమావేశమయ్యారు. ముఖ్యంగా చంద్రబాబు ఆరోగ్య పరిస్థితి గురించి కూడా తెలుసుకున్నారు. అలాగే నారా భువనేశ్వరి ధైర్యం చెప్పారు. మీ వెంట తెలుగుదేశం పార్టీ మాత్రమే కాకుండా రాష్ట్ర ప్రజలంతా ఉన్నారన్నారు. ఈ సమావేశం అనంతరం పరిటాల సునీత మీడియాతో మాట్లాడుతూ.. ఏ తప్పు చేయని చంద్రబాబు జైలుకు వెళ్లారంటే జగన్ అరాచక పాలనకు ఇది నిదర్శనంగా నిలుస్తోందన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ అంశంలో చంద్రబాబు చేసిన తప్పేంటన్నది ఇప్పటి వరకు అధికార పార్టీ నాయకులు కానీ సిఐడి అధి కారులు కానీ చెప్పలేకపోతున్నారన్నారు. ఆయన డబ్బుఉ ఎక్కడి నుంచి ఎక్కడికి మళ్లించారన్నది చెప్పలేకపో తున్నారన్నారు. కేవలం అబద్దాలు చెబుతూ జరగని స్కాంను జరిగినట్టు చూపే విధంగా ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. 74 ఏళ్ల వయస్సులో చంద్రబాబును జైలుకు పంపడం అత్యంత బాధాకరమన్నారు. ఆయన అరెస్టు తర్వాత గ్రామస్థాయి నుంచి ఢిల్లీ వరకు అలాగే ఖండాంతరాలు దాటి తెలుగు వారు ఎక్కడున్నా నిరసనలు తెలియజేస్తున్నారన్నారు. ఆయన టెక్నాలజీని ప్రోత్సహించిన కారణంగా లక్షలాది మంది ఉద్యోగాలు పొంది స్థిరపడ్డారని సునీత గుర్తుచేశారు.ఓవైపు చంద్రబాబు, మరోవైపు లోకేస్ యాత్రల ద్వారా జనంకు దగ్గరవుతున్నారని, అదే సమయంలో ప్రజల్లోప్రభుత్వంపై వ్యతిరేకత ఎక్కువైందన్న భయంతో చంద్రబాబును ఎన్నికల ముందు జైలుకు పంపారన్నారు. మీరు ఈ అరెస్టు ద్వారా తెలుగుదేశం పార్టీని ఆపలేరని స్పష్టం చేశ్యారు. కచ్చితంగా చంద్రబాబు బయటికి రావడం ఖాయమనిఅధికారంలోకి వచ్చిన తర్వాత వైసీపీ నాయకులు చేసిన అరాచకాలపై విచారణ చేయి స్తామన్నారు. అప్పుడు ఇక్కడ జైలు సరిపోకపోవచ్చని సునీత అభిప్రాయ పడ్డారు. నేర పూరిత స్వభావమున్న జగన్ గతంలో పరిటాల రవి హత్య కేసులో కూడా ఉ న్నారని ఈ సందర్భంగా పరిటాల సునీత గుర్తు చేశారు. ఇలాంటి వ్యక్తి ఇప్పుడు చంద్రబాబుపై కక్ష కట్టి జైలుకు పంపారని మండి పడ్డారు. ఈ సందర్భంగా మాజీ హోమ్ మంత్రివర్యులు చినరాజప్ప, మండలి చైర్మన్ షరీఫ్,మాజీ ఎమ్మెల్యే దూళిపాళ్ల నరేంద్ర, రాజమండ్రి శాసనసభ్యులు ఆదిరెడ్డి భవాని తదితరులు కలవడం జరిగింది.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పరిటాల సునీత

# శివయ్యసేవలో తెలంగాణ కార్మిక శాఖ మంత్రి

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లాలోని పంచభూత లింగాల్లో స్వయంభువుగా వెలసి భక్తుల కొంగు బంగారంగా వరాలిస్తున్న శ్రీకాళహస్తీశ్వరుని సేవలో శనివారం తెలంగాణ కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి కుటుంబ సభ్యులతో దర్శించుకున్నారు. వారికి దక్షిణ గోపురం వద్ద ప్రోటోకాల్‌మేరకు వేదపండితులతో స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సారధ్యంలో స్వాగతం పలికారు. మంత్రి కుటుంబసభ్యులతో ఆలయంలో కాలసర్పదోష నివారణ పూజలు జరిపించుకోవాలని కోరగా శాసన సభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ఆలయ సిబ్బందికి ఆదేశించారు. వారు సహస్రలింగేశ్వరుని ఆలయం వద్ద ఏర్పాట్లు చేసారు.

**పూజలకు పెరుగుతున్న ఆదరణ:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న రాహుకేతుదోష నివారణ పూజలకు అతిధుల నుంచి వత్తిడి పెరుగుతుంది. ఇటు కర్నాటక,అటు తమిళనాడు,తెలంగాణకు చెందిన అతిధులతో పాటు ఉత్తర భారత దేశం నుంచి అతిధులు హాజరౌతున్నారు. ఆలయంలో నిర్వహించే మహిమాన్విత రాహుకేతుదోష నివారణ పూజలను జరిపించుకుంటున్నారు. ఇక్కడ నిర్వహించే ఈ పూజలు జరిపించుకున్న వారికి 50 సంవత్సరాలుగా ప్రాధాన్యత సంతరించుకుంటుంది.ఈ నేపధ్యంలో శనివారం తెలంగాణ కు చెందిన కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి కుటుంబసభ్యులతో వచ్చారు.ఇక్కడ రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకోవాలని కోరారు.గతంలో కూడా మల్లారెడ్డి కుటుంబసభ్యులతో ఆలయంలో రాహుకేతుదోష నివారణ పూజలు జరించుకున్నారు.

శనివారం పూజల అనంతరం స్వామి అమ్మవార్ల ఆలయాల్లో స్వామి అమ్మవార్ల అంతరాలయం దర్శనం ఏర్పాటు చేసుకున్నారు.గురుదక్షిణామూర్తి ఆలయంలో వద్ద వారికి వేదపండితులతో ప్రత్యేకాశీర్వ చనాలు అందించారు.మంత్రికి స్వాగతం పలికిన వారిలో ఎంఎల్ఏ బియ్యపు మధుసూధనరెడ్డి, ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, సభ్యుడు బుల్లెట్ జయశ్యాం,పసల సుమతి, బియ్యపు ఆకర్షరెడ్డి, ఆలయ ఎఇఓ సతీష్‌మాలిక్, ధనపాల్, టెంపుల్ ఇన్స్పెక్టర్ హరి యాదవ్,సుదర్శనం నాయుడు ఏర్పాట్లు పర్యవేక్షించారు.



శ్రీకాళహస్తీశ్వరాలయంలో రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకుంటున్న తెలంగాణ కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి

# ఎపి అసెంబ్లీలో రైతుల సమస్యలు చర్చించిన దాఖలాలు లేవు

### రాష్ట్ర వ్యాప్తంగా కరవు కోరల్లో అన్నదాతలు

### వైసిపి హయాంలో రైతు బాగుపడే పరిస్థితి లేదు

### సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్

**అనంతపురం, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త బ్యూరో:** అనంతపురం జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి నష్టపోయిన ప్రతి రైతుకు పంటల వారీగా నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శనివారం సీపీఐ, ఏపి రైతు సంఘం ఆధ్వర్యంలో వివిధ రాజకీయ పార్టీ రైతు, ప్రజా సంఘాల నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఎ8పి రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లికార్జున అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్, జిల్లా కార్యదర్శి జాఫర్, సహాయ కార్యదర్శి నారాయణ స్వామి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు నల్లప్ప, జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటరామిరెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గోవిందు, ప్రధాన కార్యదర్శి చిన్నప్ప యాదవ్, రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి నాగరాజు, టీడీపీ రైతు విభాగం నాయకుడు రవీంద్ర, రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ.. గత ఏడాది అతివృష్టి ఈ ఏడాది అనావృష్టితో అనంతపురం జిల్లాలో రైతులు వరుసగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది చాలదన్నట్లుగా ఇప్పటి వరకు జిల్లాకు కేటాయించిన నీటివాటా ఏనాడూ సక్రమంగా రావడం లేదని ఏకరువు పెట్టారు. ఓవైపు వర్షం రాకపోవడం మరోవైపు తుంగభద్ర నీటి సరఫరా సక్రమంగా లేకపోవడంతో సత్యసాయి, అనంతపురం జిల్లా రైతులు కరువు కోరల్లో చిక్కుకుని అల్లాడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు జిల్లాలను కరువు జిల్లాలుగా ప్రకటించాలని, పంటల వారీగా నష్టపరిహారం చెల్లించాలని, అప్పులన్నీ మాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటి వరకు తుంగభద్ర డ్యామ్‌లో ఆశించిన స్థాయిలో నీటి నిల్వలు జరగలేదని కేవలం 62 టీఎంసీలు మాత్రమే నీరు ఉన్నట్లు అధికారులు వెల్లడించారన్నారు. ప్రతి ఏడాది 20 టీఎంసీలకు పైగా జిల్లాకు నీరు రావాల్సి ఉండగా ఇప్పటి వరకు 7 టీఎంసీలు మాత్రమే సరఫరా కాగా అందులో కేవలం 2 టీఎంసీలు మాత్రమే స్టోరేజ్ అయిందని అన్నారు. తాగునీటికి 1 టీఎంసీ సాగుకు 1 టీఎంసీ నీరు ఇచ్చినట్లు సంబంధిత అధికారులు చెబుతున్నారన్నారు. ఈ లెక్కన ఈ ఏడాది జిల్లాకు 10 టీఎంసీల నీరు కూడా వచ్చే పరిస్థితి కనబడటం లేదని ఏకరువు పెట్టారు. ఇక శ్రీశైలం డ్యాం నీటిని తెలంగాణ అధికారులు ఇష్టానుసారంగా తరలిస్తున్నారని ఇదేమిటని అడిగే ఏ అధికారి ఏపిలో కనబడటం లేదని ఎద్దేవా చేశారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో రైతు రుణమాఫీ చేస్తామని అనేక రాజకీయ పార్టీలు మేనిఫెస్టోలో పొందుపరిచారని, ఎన్నికల్లో గెలిచాక రుణమాఫీ చేస్తామనడం కాదని నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకునేందుకు ఆయా పార్టీలు తక్షణమే రుణమాఫీ ప్రకటించి వారిని ఆదుకునే దిశగా కరువు కేంద్రాలను, పశువులను కాపాడుకునేందుకు గట్టి కేంద్రాలను ఏర్పాటు చేయాలని కూలీలకు ఉపాధి పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి చిన్నప్ప యాదవ్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రామకృష్ణ, నారాయణస్వామి, కేశవరెడ్డి, లింగమయ్య, రాజేష్‌గౌడ్, పండ్ల తోటల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మురళీ, రైతు సంఘం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, ఏపి మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షులు పార్వతి ప్రసాద్, రైతు సంఘం నాయకులు వెంకటరాముడు, చలపతి, శివారెడ్డి, రాము, ఓ బిరెడ్డి, ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కుళ్లాయ్ స్వామి, ఇతర ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్

# లక్షల కోట్లు సంపాదించారే తప్ప ప్రజలకు చేసింది ఏమీలేదు: కె.ఎ.పాల్

**పుట్టపర్తిరూరల్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, రాష్ట్ర విభజన తరువాత ముఖ్య మంత్రులుగా పని చేసిన, చేస్తున్న నారా చంద్రబాబు నాయుడు, రాజశేఖర్ రెడ్డి, కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, జగన్మోహన్ రెడ్డిలు, వారి మంత్రులు లక్షల కోట్లు సంపాదించుకున్నారేకానీ, ప్రజలకు చేసింది ఏమీలేదని ప్రజా శాంతి పార్టీ అధ్యక్షులు కె.ఎ.పాల్ పేర్కొన్నారు. శనివారం శ్రీసత్యసాయి జిల్లాకొత్తచెరువు మండల పరిధిలోని పోతుల కుంట గ్రామంలో శ్రీనివాస్ రెడ్డి మాతృమూర్తి కమలమ్మ అంత్యక్రియల్లో పాల్గొని, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఆయన పుట్టపర్తికి చేరుకొని విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, నూతన జిల్లాలు ఏర్పాటు చేశారే కానీ, అభివృద్ధి ఎక్కడా జరగలేదని, ఒక చిన్న పల్లెకు కూడా రోడ్లు వేయని దుస్థితిలో వైసిపి ప్రభుత్వం ఉందని, అధికారులు వెంటనే స్పందించి కమలమ్మ పేరుమీద ఈ గ్రామానికి రోడ్డు వేయాలని డిమాండ్ చేశారు. ఈ లోకంలోకి మనం ఏమీ తీసుకురాలేదని, చనిపోయిన తరువాత ఏదీ తీసుకెళ్ళలే మన్నారు. కమలమ్మ మంచితనంతో స్థానకంగా ఉండే రెడ్ల కుటుంబాల వారే కాకుండా, చుట్టు ప్రక్క ప్రాంతాల ప్రజలు,కర్ణాటక రాష్ట్రం నుండి కూడా ఆమె మృతి చెందిన విషయం తెలుసుకొని ఎంతో మంది బాధపడుతున్నారని, అలాంటి వ్యక్తిత్వం ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని ఆయన తెలియజేశారు. రాష్ట్రంలో అభివృద్ధి ఊసే లేకపోయిందని, లక్షల మంది యువత నిరుద్యోగులుగా మారారన్నారు. శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని, లక్షలాది మందికి త్రాగునీరు, విద్య, వైద్యం సౌకర్యాలు ఉచితంగా అందాయన్నారు. కొన్ని కారణాల వల్ల కొన్ని సేవలు ఆగిపోయినట్లు తన దృష్టికి వచ్చిందని, ప్రపంచ దేశాలలో తనకున్న పరిచాయల వల్ల సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్‌కు మరిన్న నిధులు తెప్పించి అభివృద్ధికి సహకరిస్తానన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రస్తుత ముఖ్యమంత్రులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్షల కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. మంత్రి బోత్స సత్యనారాయణ లక్షరూపాయల కోసం తన వద్దకు వచ్చాడని, ఇప్పుడు వేల కోట్ల రూపాయలు ఎలా సంపాదించారో చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ వైఖరి వల్ల ఎంతో మంది పేదలకు, కార్మికులకు అన్యాయం జరుగుతోందని, విశాఖ ఉక్కు పరిశ్రమనుఅమ్ముకుంటున్నారని, దానిని ఆపడానికి తాను కూడా ఎంతో ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. రాజశేఖర్‌రెడ్డి ఉన్న పుడు కెసిఆర్, చంద్రబాబు ముఖ్యమంత్రిగా పని చేసినప్పుడు వారి మంత్రి వర్గంలో పని చేసిన వారు సైతం కోట్లాది రూపాయలు సంపాదించుకున్నారే తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న కె.ఎ.పాల్

## జగనన్న సురక్షలో ఐఎంఎ స్పెషలిస్టులు స్వచ్ఛంద భాగస్వాములు కావాలి

### జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

**శ్రీసత్యసాయిజిల్లా, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజల్లో ఆరోగ్య పట్ల అవగాహన కల్పించేందుకు రా ష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఐఎంఎ స్పెషలిస్టు డాక్టర్లు స్వచ్ఛంధంగా భాగాస్వాములు కావాలని శ్రీసత్యఆయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు కోరారు. శనివారం స్థానిక కలెక్టరేట్ నందు కాన్ఫరెన్స్ హాలులో జిల్లా వైద్యఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఐఎంఎ స్పెషలిస్టు డాక్టర్ల బృందంతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్‌తో పాటు జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డా.ఎస్.వి.కృష్ణారెడ్డి, డిసిహెచ్‌ఎస్ డా.తిపేంద్ర నాయక్, ప్రోగ్రామం ఆర్.బి.ఎస్.కె ఆఫీసర్ డా.చెన్నారెడ్డి, డిప్యూటీ డిఎంహెచ్‌ఓ డా.శ్రీదేవి, ఆర్‌డిటి, ఆర్‌డిటి బత్తలపల్లి ఆసుపత్రి మేనేజర్ పవన్‌కుమార్, పుట్టపర్తి సత్యసాయి ఆసుపత్రి ప్రతినిధి డా.భరత్, ఐఎంఎ ప్రతినిధులు డా.ఎస్.వి.కె.ప్రసాద్ రెడ్డి, డా.నరసింహారెడ్డి, డా.సుప్రవీణ్, డా.షౌకత్, డా.వాసుదేవ రెడ్డి, డా.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 30 నుండి ప్రారంభమయ్యే జగనన్న ఆరోగ్యసురక్షకు ఐఎంఎ డాక్టర్లు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. ముఖ్యంగా జిల్లాలో వైద్యకళాశాల కొరత వల్ల ఐఎంఎ సహకారాలు అవసరమైన నేపథ్యంలో ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించడానికి జిల్లా ప్రభుత్వ యంత్రానికి తోడ్పాటు అందించాలన్నారు. అనంతరం జగనన్న ఆరోగ్య సురక్ష విధివిధానాలను కులంకుశంగా అడిగి తెలుసుకుంటున్నారని, ఇంటింటి సర్వే అనంతరం ప్రణాళిక బద్ధంగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అలాగే హెల్త్ క్యాంపుల్లో అన్నిరకాల వ్యాధులకు పరీక్షలు నిర్వహిస్తారని, సుమారు 105 రకాల మందులు కూడా బాధిత రోగులకు ఉచితంగా అందజేయనున్నట్లు తెలియజేశారు. అర్బన్ హెల్త్ సెంటర్లలో 64 రకాల వైద్యపరీక్షలు నిర్వహిస్తారని, 72 రకాల మందులను ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. అవసరమైన వారికి వైద్యపరీక్షల అనంతరం ఆరోగ్యశ్రీ రిఫరల్ ఆసుపత్రులకు (నెట్వర్క్) మెరుగైన వైద్య సేవలు కూడా అందించడం జరుగుతుందన్నారు. ఇప్పట ఇవరకు జిల్లాలో వివిధ ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్న 1.18 లక్షల మందిని గుర్తించడం జరిగిందన్నారు. అలాగే నిపుణులైన డాక్టర్ల చేత ఉచితంగా బిపి, షుగర్, రక్తపరీక్షలు, ఈసిజితో పాటు ఇతర పరీక్షలను చేసి అవసరమైన వారికి మందులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రజల ఆరోగ్య సమస్యలు తీర్చేందుకు ఒక మంచి అవకాశంగా భావించి సామాజిక బాధ్యతతో ప్రజల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఐఎంఎ స్పెషలిస్ట్ డాక్టర్ల బృందం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాలు పంచుకోవాలని కోరారు. దీనిపై స్పందించిన ఐఎంఎ స్పెషలిస్టు డాక్టర్ల బృందం తమ వంతుగా సంపూర్ణ సహకారం అందిస్తామని కలెక్టర్‌కు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వారికి ధన్యవాదాలు తెలియజేశారు.



ఐఎంఎ డాక్టర్ల బృందం సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్, హాజరైన ఐఎంఎ డాక్టర్లు

## చంద్రబాబుకు మద్దతుగా కువైట్, బెహరైన్ దేశాల్లో టిడిపి, జనసేన శ్రేణుల ప్రదర్శన

**అమరావతి, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి అధ్యక్షుడు, ఎపి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్టును ఖండిస్తూ పలుదేశాల్లో తెదేపా అభిమానులు, జనసేన నాయకులు నిరసన ర్యాలీలు, సమావేశాలు నిర్వహిస్తున్నారు. తాజాగా శుక్రవారం కువైట్‌లో జరిగిన ఆందోళన కార్యక్రమంలో ఎన్నారై టిడిపి, జనసేన కువైట్ సంయుక్త ఆధ్వర్యలో 'వియ్ స్టాండ్ విత్ సిబిఎన్' పేరుతో బాబుకు మద్దతుగా కార్యక్రమాన్ని నిర్వహించారు. చంద్రబాబు అరెస్టు అక్రమం అని నిరసిస్తూ ఆయన్ని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇక్కడి ద్వైహి ప్యాలెస్ హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో పార్టీ అభిమానులు, జనసేన కార్యకర్తలు పెద్దఎత్తున ప్లకార్డులు చేతబట్టి చంద్రబాబుకు మద్దతు తెలిపారు. ఇదిలా ఉండగా శుక్రవారం సాయంత్రం బెహరైన్ దేశంలోని మనామా సిటీలో ఎన్నారై టిడిపి సభ్యులు చంద్రబాబు అరెస్టును ఖండిస్తూనిరసన ప్రదర్శన నిర్వహించారు.



బెహరైన్ దేశంలో చంద్రబాబుకు మద్దతు పలికిన తెలుగు ప్రజలు, చంద్రబాబు అభిమానులు



దీక్షా శిబిరంలో పాల్గొన్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

## రాష్ట్రంలో అరాచక పాలన

### మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

**పుట్టపర్తిటౌన్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రస్తుతం అరాచకపాలన జరుగుతోందని మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం తెదేపా పార్టీ కార్యాలయం ముందు 11వ రోజు జరిగిన మేముసైతం బాబుకోసం రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న పల్లె మాట్లాడుతూ, చంద్రబాబును అరెస్ట్ చేయించి సైకో జగన్ రాక్షస ఆనందం పొందుతున్నాడని పల్లె విమర్శించారు. వేలాది కోట్లు ప్రజా ధనం దోచుకుని జగన్ 16 నెలలు జైలు జీవితం గడిపాడని, చంద్రబాబు ఒక నెల రోజులైనా జైలులో పెట్టాలని ఈ సైకో జగన్ కుట్రలు చేస్తున్నాడని దుయ్యబట్టారు. చంద్రబాబు అరెస్ట్ పట్ల ప్రపంచ వ్యాప్తంగా నిరసనలు తెలుపుతున్నా వీటిని ఏమీ పట్టించుకోకుండా జగన్ పైశాచిక ఆనందం పొందుతున్నాడన్నారు. బాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని అప్పటి వరకు ఈ పోరాటం ఆగదన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపి మండల కన్వీనర్లు రామాంజినేయులు, రాష్ట్ర ముస్లిం మైనారిటీ విభాగం కార్యదర్శి మహమ్మద్ రఫీ, జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, విజయ్‌కుమార్, బుక్కపట్నం మల్లెడ్డి, కొత్తచెరువు రామక్రిష్ణ, జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు శ్రీనివాస రెడ్డి, సాలక్కగారి శ్రీనివాసులు,రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి కాలేనాయక్, రాష్ట్ర కార్యదర్శి బొమ్మయ్య,మాజీ సర్పంచ్ ప్రవీణ్, శ్రీనివాసులు, మహిళా నాయకురాళ్ళు యశోదమ్మ, చెన్నక్రిష్ణమ్మ, ఎల్లమ్మ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## ఏసిబి వలలో వీఆర్ఓ సూర్యచంద్రరావు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, కాకినాడ , సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:** కాజులూరు మండల పరిధిలో ఏసీబీ అధికారులు దాడి చేసి బందనపూడి గ్రామానికి చెందిన వీఆర్ఓ పి.సూర్యచంద్రరావు ఆరు వేలు లంచం తీసుకుంటూ ఉండగా ఏసీబీ అధికారులకు దొరికిపోయారు. ప్రస్తుతం ఆయన ఏసీబీ అదుపులో ఉన్నారు. రాయవరం మండలం చెల్లూరు గ్రామానికి చెందిన తలాటం కాకినాడ జిల్లా కాజులూరు మండల పరిధిలోని బందనపూడి గ్రామంలో ఆగష్టు నెలలో 30 సెంట్లు భూమి కొనుగోలు చేశారు. ఈ నేపథ్యంలో పాస్ పుస్తకాలు కోసం సంబంధిత వీఆర్వోను సంప్రదించారు. అయితే రూ.6వేలు డిమాండ్ చేసినట్లు బాధితుడు తెలిపారు. ఈ లోపు చేను గల రైతు రాజమహేం ద్రవరం ఏసీబీఅధికారులను ఆశ్రయించాడు.దీంతో శనివారం అడిషనల్ సూపరిం టెండెంట్ ఆఫ్‌పోలీస్ సిహెచ్ సౌజన్య ఆధ్వర్యంలో గొల్లపాలెంకోళ్ళ తూము సెంటర్‌లో వీఆర్వో డబ్బులు తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా ఏసీబీ వలకు చిక్కారు.

## యువత మేధస్సుతో సాంకేతిక అభివృద్ధి

### కర్నూలు ఐఐఐటి డీమ్ ఐదవ స్నాతకోత్సవం




**కర్నూలు, సెప్టెంబరు 23, ప్రభాతవార్త :** భవిషత్‌లో సాంకేతిక రంగం అభివృద్ధికి నేటి భావితరాలే మైలురాయిగా నిలవాలని ఇంజనీరింగ్ రంగ నిపుణులు డాక్టర్ బి.వి.ఆర్ మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఐఐఐటీడీమ్ కర్నూల్ యొక్క ఐదవ స్నాతకోత్సవం శనివారం, 23 సెప్టెంబర్ 2023 న ఘనంగా జరిగింది. ప్రస్తుత ఐటీ హైదరాబాద్ ఛైర్మన్ మరియు సియాంట్ సంస్థ వ్యవస్థాపకులు, ఇంజనీరింగ్ రంగ నిపుణులైన డాక్టర్ బి.వి.ఆర్ మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ మన దేశ అభివృద్ధికి నూతన ఇండస్ట్రీ 4.0 ఎదుగుదలకి భావితరాలే మైలు రాయి అని విద్యార్థులను ప్రోత్సహించారు. ఐఐటిడిఎంని స్థాపించిన 9 సంవత్సరాల సమయంలోనే ఎంతగానో అభివృద్ధి చెందింది అని, సమాచార సాంకేతిక రంగాలలోనే కాకుండా డిజైన్ మరియు మ్యానుఫ్యాక్చరింగ్ రంగాల్లోనూ అందరికంటే ముందడుగు వేయడం గర్వపడే విషయమని తెలిపారు. డైరెక్టర్, ప్రొఫెసర్ డి వి ఎల్ ఎన్ సోమయాజులు, 2022-2023 విద్యా సంవత్సరానికి డిజైన్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్ రంగం లో ఇన్స్టిట్యూట్ యొక్క ప్రగతిని ఈ సందర్భంగా వివరించారు. ఐఐటీడీఎం కర్నూల్లోని కోర్సులు మరియు పాఠ్యాంశాలు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్, మెషిన్ లెర్నింగ్, క్వాంటం కంప్యూటింగ్, డిజైన్ మరియు మాన్యుఫ్యాక్చరింగ్ మొదలైన ఇంజనీరింగ్ మరియు సైన్సులో సంబంధిత పరిజ్ఞానాన్ని ప్రోత్సహిస్తాయి. ఇన్స్టిట్యూట్ యొక్క వివిధ కోర్సులలో ఈ సంవత్సరం ఉత్తీర్ణులైన 117 మంది బి. టెక్ మరియు ఒక ఎం. టెక్. విద్యార్థులందరికీ ఈ స్నాతకోత్సవం లో డిగ్రీలు ప్రదానం చేశారు. బి. టెక్ సీఎస్ఈ, ఈసీఈ, మెకానికల్ బ్రాంచ్‌లలో టాపర్స్‌గా నిలిచిన కె సాయి దీపిక లహరి, ఎస్ ప్రవళిక, హర్ష తేజ విద్యార్థులకు బంగారు పతకాలు అందజేసారు. అన్నీ విభాగాలలో ఓవరాల్ టాపర్ గా నిలిచిన విద్యార్థిని కె సాయి దీపిక లహరికి కూడా బంగారు పతకం అందజేసారు. సీఎస్ఈ డిపార్ట్‌మెంట్‌లో అతుత్తమ ప్రతిభ చూపిన విద్యార్థిని కె సాయి దీపిక లహరికి, దుర్వాసుల మాణిక్యాంబ స్మారక బంగారు పతకం బహుకరించారు.

## టెక్ కళాశాలలో ఓరియెంటేషన్ ప్రోగ్రాం

**తాడిపత్రిరూరల్, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:** పట్టణ సమీపంలోని తాడిపత్రి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఓరియెంటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. కొత్త విద్యార్థులు ఎలా వుండాలి, ఏ విధంగా ఇంజనీరింగ్ విద్య వుంటుంది అనే దానిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల సెక్రటరీ సురేష్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డిఒఎ నటరాజేశ్వర్‌రెడ్డి, వైస్‌ప్రిన్సిపాల్, ఎంసి భానుప్రసాద్, ఇతర విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సజావుగా సామాజిక తనిఖీ ప్రజావేదిక

**యల్లనూరు, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:** ఇటీవల జాతీయ ఉపాధి హామి పథకంపై క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించి ఆ పథకం పనుల్లో తేల్చిన తనిఖీ నివేదికపై శనివారం మండల కేంద్రలోని ఎంపిడిఒ కార్యాలయం వద్ద నిర్వహించిన బహిరంగ ప్రజావేదిక సజావుగా ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా అడిషనల్ పిడి సుధాకర్‌రెడ్డి, అంబడ్స్‌మెన్ మధుసూదన్, అసిస్టెంట్ విజిలెన్స్ ఆఫీసర్ మహమ్మద్‌పర్వీన్ హాజరయ్యారు.

## వందేభారత్ ఛార్జీలు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:** నేటి నుంచి తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభం కానున్న వందేభారత్‌ఎక్స్‌ప్రెస్ రైళ్లకు సంబంధించి చార్జీలను రైల్వే వర్గాలు తెలిపాయి. కాచిగూడ-యశ్వంతపూర్, విజయవాడ-చెన్నైల మధ్య తిరిగే వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్ల చార్జీల వివరాలు ఇలా ఉన్నాయి. కాచిగూడ నుంచి యశ్వంతపూర్ వెళ్లే వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌కు సంబంధజంచి కేటరింగ్‌తో కలిసి ఎసి చైర్‌కార్‌కు రూ.1,600లు, ఎగ్జిక్యూటివ్ క్లాస్‌కు రూ.2,915, నాన్ కేటరింగ్‌కు సంబంధించి కాచిగూడ-యశ్వంతపూర్‌ల మధ్య ఎసి చైర్‌కార్‌కు రూ.1,255లు, అలాగే విజయవాడ నుంచిచెన్నై సెంట్రల్ వెళ్లే వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌కు కేటరింగ్‌తో కలిపి ఎసి చైర్‌కార్‌కు రూ.1,420లు, ఎగ్జిక్యూటివ్ క్లాస్‌కు రూ.2,630లు,నాన్ కేటరింగ్‌కు సంబంధించి విజయవాడ-చెన్నై వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌కు ఎసి చైర్‌కార్‌కు రూ.1,135లు, ఎగ్జిక్యూటివ్ క్లాస్‌కు రూ. 2,280లుగా నిర్ణయించారు.

# 11వ రోజుకు చేరిన టిడిపి నిరసన ప్రదర్శనలు

### అర్ధనగ్న ప్రదర్శనలు, దివ్యాంగుల మానవహారాలు, మహిళల పూజలు





**అమరావతి, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త ప్రతినిధి:** తెదేపా అధ్యక్షుడు చంద్రబాబుపై ప్రభుత్వం కుట్ర రాజకీయాలు సాగిస్తోందని, అందుకు నిరసనగా శనివారం రాష్ట్రవ్యాప్తంగా వివిధ వర్గాలనుంచి భారీఎత్తున నిరసనలు, ఆగ్రహావేశాలు వ్యక్తంచేశారు. తెదేపా చేపట్టిన కార్యక్రమాలకు జనసేన, సిపిఐ, సిపిఎం, జైభీమ్ భారత్‌పార్టీలు కూడ మద్దతు తెలిపి పాల్గొన్నాయి.. విశాఖలో జివిఎంసీ గాంధీ విగ్రహం వద్ద టిఎన్‌టియుసి ఆధ్వర్యంలోనిరసన దీక్ష చేపట్టారు..దీక్షా శిబిరంలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, పల్లా శ్రీనివాసరావు, తెదేపా శ్రేణులు పాల్గొన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని తప్పుడు కేసుల్లో చంద్రబాబుని జైలుకు పంపటం జగన్‌రెడ్డి నిరంకుశ పాలనకు నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాయదుర్గంలోమాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు ఆధ్వర్యంలో రెండోరోజు నిరాహార దీక్ష కొనసాగింది. దీక్షలో పాల్గొన్న ఆయనకు తెదేపా నేతలు, ఇతర పార్టీలనేతలు సంఘీభావం తెలిపారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో నాయీ బ్రాహ్మణులు చేపట్టిన వినూత్న నిరసనలోఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ ఆమరణ నిరాహార దీక్షను పోలీసులు భగ్నం చేశారు.. దీక్షా శిబిరాన్ని ముట్టుముట్టిన 300 మంది పోలీసులు అఖిల ప్రియను బలవంతంగా ఆసుపత్రికి తీసుకుని ప్రయత్నం చేయటంతో ఆమె ప్రతిఘటించారు..దీంతో ఆమెను ఆళ్లగడ్డ ఆసుపత్రికి తరలించారు.. పోలీసుల వైఖరికి నిరసనగా ఆమె ఇంటిలోనే ఆమరణ దీక్ష చేపట్టారు.. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం ప్రకాశ్ నగర్‌లోభవన నిర్మాణ కార్మికులు చేపట్టిన భిక్షాటన కార్యక్రమంలోటిఎన్‌టియుసి రాష్ట్ర అధ్యక్షుడు గొట్టుముక్కల రఘురామరాజు,టిఎన్‌టియుసి కోశాధికారి సూర్యప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు. మడకశిర నియోజకవర్గ ఇన్‌ఛార్జి గుండుమల తిప్పేస్వామి 12 కి.మీ పాదయాత్ర చేపట్టారు.. మార్కాపురం నియోజకవర్గంలో టిడిపి ఎస్సీసెల్ ఆధ్వర్యంలో అర్ధనగ్న ప్రదర్శనలు నిర్వహించారు.. అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలోమాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడ సతీమణి చింతకాయల పద్మావతి ఆధ్వర్యంలో మహిళలు భారీ రాంగోలీ నిర్వహించారు. బాబే లక్ష్యంగా ప్రభుత్వ కుట్రలు సాగుతున్నాయని నిరసిస్తూ శివాలయం, మరిడమ్మ ఆలయాల్లో ప్రత్యేక పూజలుచేశారు. అనకాపల్లిలో చంద్రబాబుకు మద్దతుగా దివ్యాంగులు 2 కిమీ ర్యాలీ చేశారు.. బాబుతో మేముసైతం అని సంతకాల సేకరించారు.. ఇక్కడి నాలుగురోడ్ల కూడలిలో దివ్యాంగులు చేపట్టిన మానవహారం ప్రజలకు ఆకట్టుకుంది. ఈసందర్భంగా దివ్యాంగులు తమ అభిప్రాయాలు రాసిన పోస్ట్‌కార్డులను రాజమహేంద్రవరం జైలుకుపంపారు.. ఆయా నిరసన కార్యక్రమాల్లో పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, కాల్వ శ్రీనివాసులు, నక్కా ఆనంద్‌బాబు, ఎండి షరీఫ్,కొల్లు రవీంద్ర, వంగలపూడి అనిత, పార్లమెంట్ అధ్యక్షుడు కూన రవి, కిమిడి నాగార్జున, పల్లా శ్రీనివాసరావు, బుద్దా నాగజగదీశ్వరరావు, జ్యోతుల నవీన్, గన్ని వీరాంజనేయులు, జివి ఆంజనేయులు, ఏలూరి సాంబశివరావు, నెట్టెం రఘురామ్, తెనాలి శ్రావణ్‌కుమార్,మల్లెల రాజశేఖర్‌గౌడ్, బికె పార్థసారధ, పులివర్తి నాని, మాజీమంత్రులు, నియోజకవర్గ ఇన్‌చార్జిలు, రాష్ట్ర, మండల నేతలు, పార్టీ శ్రేణులు, మహిళలు పాల్గొన్నారు.

# నవరత్నాలతో 6%శాతం దిగువకు పేదరిక నిర్మూలన

### ఏలూరులో అభివృద్ధి లక్ష్యాలపై సమీక్షించిన ప్రణాళిక సంఘం వైస్ ఛైర్మన్ మల్లాది విష్ణు




ఏలూరులో కలెక్టరేట్లో శనివారం జరిగిన నవరత్నాల సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ప్రణాళిక సంఘం వైస్ ఛైర్మన్ మల్లాది విష్ణు

**ప్రభాతవార్త-ఏలూరు:** పేదరిక నిర్మూలన కోసం రాష్ట్ర ప్రభు త్వం చేపట్టిన నవరత్నాల కార్యక్రమంతో రాష్ట్రంలో పేదరికం 12%నుండి6%శాతనికి దిగువకు వచ్చిందని రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్‌ఛైర్మన్ మల్లాది విష్ణు అన్నారు.స్దానిక జిల్లా కలెక్టర్ కార్యలయంలోని గోదావరి సమావేశపు భవనంలో శనివారం నవరత్నాల కార్యక్రమాల అనుసంధానం సుస్దిర అభివృద్ధి లక్ష్యాల సాధనపై నవరత్నాలు ప్రోగ్రామ్ ఎక్జిక్యూటివ్ వైస్‌ఛైర్మన్ ఏఎస్ నారాయణమూర్తి.జిల్లా కలెక్టర్ వై.ప్రసన్నవెంకటేష్‌లతో కలిసి జిల్లా అధికారులతో ఆయన సమీక్షించారు.మల్లాది విష్ణు మాట్లడుతూ అధికారులు,ప్రజాప్రతినిధులు సమన్వయంతో చేస్తున్న కృషి కారణంగానే సుస్దిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో నీతిఆయోగ్ సూచించిన ప్రమాణాలను చేరుకోంటున్నామరు.సుస్దిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో ముఖ్యంగా విద్య,వైద్యంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించడం జరిగిందని,మాతా,శిశుమరణాలు తగ్గించడం. గర్భిణి,బాలింతలు,పిల్లల్లో రక్తహీనత. పౌష్టికా హారలోపం నివారణకు చర్యలు తీసుకోవడం డ్రాప్ అవుట్‌లను నివారించి బడిఈడు పిల్లలు పాఠశాల్లలోనే ఉండేలా చర్యలు తీసుకోవడం,పాఠశాల్లల్లో మౌలిక సదుపాయాలు పూర్తి స్దాయిలో కల్పించడం వంటి అంశాలలో నిర్దేశించిన లక్ష్యాలను క్షేత్రస్దాయిలోసాధించేలా ఫ్లానింగ్ బోర్డు సమీక్షిస్తుందన్నారు.ఏఏ కార్యక్రమల్లో వెనుకబడి ఉన్నారో పరిశీలించి,వాటిని అదిగమించేందుకు తీసుకోవాలసిన చర్యలు,సూచనలు అందిచడం జరుగుతుందన్నారు.దేశంలో ఎక్కడా జరగని విధంగా మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి సమాజంలో అన్ని వర్గాల సంక్షేమానికి అమలు చేస్తున్న వినూత్నమైన పధకాలుదేశంలోని మిగిలిన రాష్ట్రలకు ఆదర్శంగా నిలిచాయన్నారు.జిల్లాలో గర్భిణి,బాలింతలను మహిళలకు చిన్నపిల్లలు పాఠశాలల బాల,బాలికల్లలో రక్తహీనత పౌష్టికాహారలోపం లేకుండా సంపూర్ణ పోషణ కిట్స్ అందించాలని అన్నారు.10వ తరగతిలో ఫెయిల్ ఐన 494 మంది విద్యార్ధినీ,విద్యార్ధులు సంబంధిత పాఠశాలలో పరిధిలో లేనట్లుగా చూపిస్తున్నారని,వారు ఎక్కడ ఉన్నారో పరిశీలించి వారిని తిరిగిపాఠశాలలో చేర్పించేందకు చర్యలు తీసుకోవాలన్నారు.డ్రాప్ అవుట్‌లలో 7467 మందిలో 5985 మందిని తిరిగి పాఠశాలల్లో చేర్పించారని,మిగిలిన వారిని కుడా పాఠశాలల్లో చేర్పించేందకు చర్యలు తీసుకోవాలని అన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రన్ని దేశంలో నెంబర్ వన్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. 30లక్షల మందికి ఇళ్ల స్ధలాలు పంపిణి చేసి పక్కా గృహలకు అందిస్తుంటే కోంతమంది ఈ కార్యక్రమాలపై బురద జల్లుతున్నారని అన్నారు.జిల్లా కలెక్టర్ వై ప్రసన్న వెంకటేష్ మాట్లడుతూ జిల్లాలో గర్భిణి,బాలింతలు, బాలబాలికల్లో రక్తహీనత, పౌష్టికా లోపం లేకుండా చర్యలు తీసుకోంటున్నారు. రక్తహీనత ఉన్న పిల్లలను గుర్తించివాటి నివారణకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.వారిని ఆరోగ్య పరిరక్షణను ఎప్పటికిప్పుడు పర్యవేక్షిస్తున్నారు. గ్రామల్లో ఆరోగ్య పరిరక్షణపై ఎంపిడిఓ,సీడీపీఓ, వైద్యాధి కారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐటిడిపి పిఓ ఎం.సూర్యతేజ, నూజివీడు సబ్‌కలెక్టర్ ఆదర్శ్‌రాజేంద్రన్,ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ శ్రీపూజ. ఇంచార్జిడిఆర్వో సూర్యనారాయణరెడ్డి, ఆర్డీవో ఎన్ఎస్‌కే ఖాజావలి జిల్లా పరిషత్ సీఈవో కె రవికుమార్,డిఆర్డిఏ పీడీ విజయరాజు జిల్లా వ్యవసాయాధి కారి వై రామకృష్ణ, వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.శర్మిష్ఠ పాల్గొన్నారు.

# వైఎస్సార్సీ అరాచకాలు, అవినీతి 'ఉండవల్లి'కి కన్పించవా?

### ఇసుక తవ్వకాలు, మద్యం దోపిడీ,పోలవరం నిర్వాసితుల వెతలపై నోరెత్తరేం?

### వీటిపై న్యాయస్థానాలను ఆశ్రయించటానికి ఎందుకు వెనకడుగు?

### సిఐడిని, ప్రభుత్వాన్ని కాపాడాలని తాపత్రయం

### మీడియా సమావేశంలో టిడిపి నేత బుచ్చిరామ్ ప్రసాద్ నిలదీత



**అమరావతి, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త ప్రతినిధి:** తెదేపా అధినేత చంద్రబాబును సిఐడి అరెస్టుచేసి తప్పుడు కేసుపెడితే, తాను తటస్థ మేధావిగా కన్పించే మాజీఎంపి ఉండవల్లి అరుణ్‌కుమార్ హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం వేయటం చూస్తుంటే ఆయన సిఐడిని, రాష్ట్ర ప్రభుత్వాన్ని కాపాడాలనే తాపత్రయం కొట్టొచ్చినట్టు కన్పిస్తోందని తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుచ్చిరామ్ ప్రసాద్ వ్యాఖ్యానించారు. శనివారం ఇక్కడి పార్టీ జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఉండవల్లి నిజంగా తటస్థ మేధావి అయితే స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌పై సిఐడి పెట్టిన అక్రమ కేసుపై ప్రజాప్రయోజనాల వ్యాజ్యం వేసేవారు కాదని అన్నారు. ఈ కేసులో ఎలాంటి అధారాలు, సాక్ష్యాలు లేవని ప్రపంచమంతా నమ్ముతోందని, చంద్రబాబు అరెస్టు తప్పని వైకాపా ఎమ్మెల్యేలే చెబుతున్నారని అన్నారు. ఈసందర్భంగా ఉండవల్లికి టిడిపి తరపున కొన్ని ప్రశ్నలు వేస్తున్నామన్నారు. ఈ కేసులో జరగనిఅవినీతిని జరిగినట్టు చెబుతూ జగన్ ప్రభుత్వం రాజకీయ కక్షతోనే చంద్రబాబును అన్యాయంగా అరెస్టు చేసిందనే ఉండవల్లికి తెలియదా? అని ప్రశ్నించారు. నాలుగున్నరేళ్లుగా రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలు, వైకాపా ప్రభుత్వ అవినీతి ఉండవల్లికి కన్పించలేదా అని ప్రశ్నించారు. జగన్ ప్రభుత్వం మద్యం దోపిడీ, ఇసుక కుంభకోణంపై న్యాయస్థానాలను ఆశ్రయించే దమ్ము, ధైర్యం ఉండవల్లికి ఉన్నాయనా? అని ప్రశ్నించారు. మద్యం తయారీ, అమ్మకాల ద్వారా రాష్ట్రంలోలక్షల కోట్ల అవినీతి జరిగిందని, గతంలోఉండవల్లి కూడ దీనిపై అనేకసార్లు మాట్లాడారని అన్నారు.. మద్యం కుంభకోణంపై న్యాయస్థానాలను ఆశ్రయించాలని ఉండవల్లికి ఎందుకు అన్పించలేదన్నారు.. గతంలోచంద్రబాబు సిఎంగా ఉన్నపుడు రూ.70కు క్వార్టర్ మద్యం అమ్మితే.. దానిపై రూ.7 ఖర్చుతో తయారయ్యే మద్యాన్ని టిడిపి ప్రభుత్వం రూ.70కి అమ్ముతోందన్న ఉండవల్లి నేడు వైకాపా ప్రభుత్వం అంతకంటే నాసిరకం మద్యాన్ని రూ.200కు అమ్మతుంటే ఎందుకు నోరెత్తటం లేదన్నారు. మద్యం తయారీ అమ్మకాలకు సంబంధించిన సాక్ష్యాలు తనవద్ద ఉన్నాయని గతంలో చెప్పిన ఉండవల్లి వాటిని ఆధారంగా చేసుకుని ఏపిలో జరిగే మద్యం స్కాంపై సిబిఐ విచారణ కోరుతూ ఎందుకు న్యాయస్థానాలను ఆశ్రయించటం లేదన్నారు. రాష్ట్రలోజరిగే ఇసుక తవ్వకాలు, వేలకోట్లఅవినీతిపై ఉండవల్లి ఎందుకు న్యాయస్థానాలను ఆశ్ర యించటం లేదన్నారు. వైకాపా ఇసుకాసురులపై న్యాయపరమైన చర్యలకు ఉండవల్లి సిద్ధమైతే, ఆయనకు కావాల్సిన పూర్తి సమాచారం తెదేపానే ఇస్తుందన్నారు. పోలవరం నిర్వాసితుల వెతలు, స్మార్ట్ మీటర్ల ముసుగులోరైతుల మెడలకు బిగిస్తున్న ఉరితాళ్లు ఉండవల్లికి కన్పించటం లేదా? అని ప్రశ్నించారు. స్మార్ట్ మీటర్ల కొనుగోళ్లకు సంబంధించిన టెండర్లలోజరిగిన అవకతవకలు ఉండవల్లికి తెలియవా? అని అన్నారు.ఈ వ్యవహారంపై వైకాపా ప్రభుత్వంపై ఎందుకుపోరాటం చేయటం లేదన్నారు.

# బాల్యవివాహాల నివారణకు పూర్తి కార్యాచరణ

## సిఎస్ డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి

### ఆగస్టులో 159, సెప్టెంబరులో ఇప్పటికి వరకు 85 బాల్యవివాహాల నివారణ



**విజయవాడ,సెప్టెంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** బాల్యవివాహాల నివారణకు ప్రభుత్వం పూర్తి స్థాయి కార్యచరణ చేపట్టింది.సెప్టెంబర్‌లో ఇప్పటి వరకు 85 బాల్యవివాహాలను నియంత్రించింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కేఎస్ జవహర్‌రెడ్డి కలెక్టర్లతో నిర్వహించిన సమీక్షలో ఈ విషయాన్ని వెల్లడించారు.గత నెలలో 159 బాల్యవివాహాలను నివారించినట్లు తెలిపారు.ఈ విషయంలో ఆయా జిల్లాల స్త్రీ,శిశుసంక్షేమశాఖ ,ఇతర అధికారయం త్రంగాల అధికారులను ఆయన అభినందించారు.ఇదే స్ఫూర్తిని ఇక ముందు కుడా కొనసాగించాల్సిందిగా అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం బాల్య వివాహాల నివారణకు జారీ చేసిన మార్గదర్శకాలపై సంబంధిత సిబ్బందికి,అధికారులకు అవగాహన కల్పించే కార్యక్రమాలను చేపట్టాలన్నారు.15-18 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలికలను,15-21 సంవత్సరాల వయస్సు గల బాలురను గుర్తించి వారిని ఓపెన్ స్కూల్స్,ఇంటర్,ఇతర దూర విద్య కార్యక్రమాల్లో చేర్పించాలన్నారు.జిల్లాల వారిగా బాల్యవివాహాలు ఎక్కువగా జరగడానికి అవకాశమున్న హాట్‌స్పాట్లను గుర్తించి అక్కడ చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.అక్షయ తృతీయ, శ్రావణ, మాఘ మాసాలు మొదలైన శుభ సందర్భాల్లో బాల్య వివాహాలు జరుగకుండా మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. పాఠశాలలు,కళాశాలలు బయట ఉన్న కౌమార బాలికలను గుర్తించి వారికి నైపుణ్యాభివృదింద శిక్షణలు ఇప్పించాలని చెప్పారు.బాల్య వివాహాల నిషేద అధికారులు ప్రతి మూడు నెలలకో పర్యాయం సమీక్షలు నిర్వహించాలని,బాల్య వివాహాల నివారణతో పాటు బాలల హక్కులు,బాలల రక్షణ సమస్యలపై పాఠశాలలు,జూనియర్ కాలేజీలుఏ, సంక్షేమ హస్టళ్ళలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు.

## వివిటి ఎపి విశ్వవిద్యాలయంలో ఘనంగా మూడవ స్నాతకోత్సవం

**మంగళగిరి, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్,అమరావతిలోని విఐటి ఏపి విశ్వవిద్యాలయ మూడవ స్నాతకోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా రిటైర్డ్ జడ్జ్,ఛైర్మన్,జ్యూడిషియల్ ప్రివ్యూ కమిటీ డాక్టర్ జస్టిస్ బి.శివశంకరరావు,గౌరవాతిధిగా డైరెక్టర్ మైక్రోసాఫ్ట్ ఆశిష్‌శర్మ హాజరయ్యారు.విఐటి విశ్వవిద్యాలయ ఫౌండర్ అండ్ చాన్సలర్ డాక్టర్ జి.విశ్వనాథన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ముఖ్యఅతిధిగా డాక్టర్ జస్టిస్ బి.శివశంకరరావు మాట్లాడుతూ స్నాతకోత్సవంలో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు.నిరంతర శ్రమ,అంకితభావం విద్యార్థుల విజయానికి కృషిచేస్తాయని వారు సాధించిన విజయాలకు ప్రతీకగా ఈ స్నాతకోత్సవం నిలుస్తుందన్నారు.గౌరవాతిధి అశిష్‌శర్మ మాట్లాడుతూ కష్టపడి,అంకితభావంతో పనిచేసే విద్యార్థులు సవాళ్ళు,సమస్యలు ఎదైనా వాటినుంచి తమ విజయాలకు బాటలు వేసుకొని జీవితంలో అభివృద్ధి చెందుతారని స్నాతకోత్సవం అనేది అంతం కాదని అది నిరంతర అభ్యాసానికి నాంది అని తెలియజేశారు.విఐటి ఫౌండర్ అండ్ చాన్సలర్ డాక్టర్ జి.విశ్వనాధన్ మాట్లాడుతూ విఐటి-ఏపి విశ్వవిద్యాలయంలో స్నాతకోత్సవంలో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు.విఐటి విశ్వవిద్యాలయం అకడమిక్ ఎక్స్‌లెన్స్‌ను పెంపొందించడం భవిష్యత్ నాయకులను రూపొందించడంలో అంకితభావం కలిగి ఉందన్నారు.ఈ స్నాతకోత్సవం 2023బ్యాచ్ విద్యార్థులు ప్రదర్శించిన కృషి,సంకల్పం,స్థితిస్థాప కతకు స్నాతకోత్సవం నిదర్శనంగా నిలుస్తుందని తెలిపారు.ఈ స్నాత కోత్సవంలో క్లాస్ ఆఫ్ 2023 చెందిన 1611మంది పట్టభద్రులు డిగ్రి పట్టాలను అందుకున్నారు.అలాగే 16మంది బంగారు పతకాలు,70మంది ర్యాంకులు సాధించారు.కార్యక్రమంలో విఐటి వైస్ ప్రెసిడెంట్ శంకర్ విశ్వనాధన్, విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ డాక్టర్ ఎస్‌వి కోటారెడ్డి,రిజిస్ట్రార్ డాక్టర్ జగదీష్ చంద్ర ముదిగంటి, డీన్ అకాడమిక్స్ డాక్టర్ ఎన్ మధుసూదనరావు,డిప్యూటి డైరెక్టర్,స్టూడెంట్ వెలే ఫర్ డాక్టర్ ఖాదీర్‌పాషా విద్యార్థులు,అధ్యాపకులు పాల్గొన్నారు.

## నేటి నుంచి తెలుగు రాష్ట్రాల్లో పట్టాలెక్కనున్న వందేభారత్

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల్లోని కాచిగూడ-యశ్వంతపూర్-కాచిగూడ, విజయవాడ-చెన్నై-విజయవాడల మధ్య మరో రెండు వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ప్రారంభోత్సవ ప్రత్యేక రైళ్లను సర్వీసులను ఆదివారం న్యూఢిల్లీలో జరిగే వర్చువల్ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పచ్చజెండా ఊపి ప్రారంభించనున్నారు. దీంతో దేశంలో మొత్తం వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్ల సంఖ్య 25కు చేరుకుంది. కాచిగూడ-యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 02703 ప్రారంభోత్సవ వన్ వే ప్రత్యేక రైతు వేళలు.. కాచిగూడ నుంచి ఆదివారం మధ్యాహ్నం 12:30గంటలకు బయల్దేరి, షాద్‌నగర్ 1:15/17, మహబూబ్ నగర్ 01:58/02:00, గద్వాల 03:30/32, కర్నూలు సిటీ సాయంత్రం 04:15/17, డోన్ 05:35/37, అనంతపురం 07:25/27, ధర్మవరంరాత్రి 8:05/10, హిందూపురం 09:18/20, యశ్వంతపూర్‌కు 11:45 గంటలకు చేరుకుంటుంది. **రెగ్యులర్ సర్వీసులు :** యశ్వంతపూర్ నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 20704 వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 25 నుంచి యశ్వంతపూర్ నుంచి బుధవారం మినహా మిగిలిన 06 రోజుల్లో మధ్యాహ్నం 2:45 గంటలకు బయల్దేరి, ధర్మవరం 04:59/05:00, అనంతపురం 05:29/30, కర్నూలు సిటీ 07:50/51,మహబూబ్‌నగర్ రాత్రి 9:34/35, కాచిగూడకు 11:15గంటలకు చేరుకుంటుంది. అలాగే కాచిగూడ నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 20703 వందేభారత్ ఎక్స్‌ప్రెస్ బుధవారం మినహా మిగిలిన 6 రోజుల్లో కాచిగూడ నుంచి ఉదయం 5:30 గంటలకు బయల్దేరి, మహబూబ్‌నగర్ 06:49/50,కర్నూలు సిటీ 08:24/25, అనంతపురం 10:44/25, ధర్మవరం 11:14/15, యశ్వంతపూర్‌కు మధ్యాహ్నం 2:00 గంటలకు చేరుకుంటుంది. **విజయవాడ-చెన్నై వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ప్రారంభోత్సవ రైలు వేళలు :** ఆదివారం విజయవాడ నుంచి చెన్నై వెళ్లే నెంబర్ 02678 వందేభారత్ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసు విజయవాడ నుంచి నేటి మధ్యాహ్నం 12:30గంటలకు బయల్దేరి, తెనాలి 01:00/02,బాపట్ల 1:41/43, చీరాల 02:00/02, ఒంగోలు 02:41/43, సింగరాయకొండ 03:04/06, కావలి 03:34/36, బిట్రగుంట03:55/57, నెల్లూరు సాయంత్రం 04:31/33, గూడూరు 05:30/32, శ్రీకాళహస్తి 06:22/24, రేణిగుంట 07:15/20, ఆర్కోణం రాత్రి 08:38/40, తిరువళ్లూరు 09:03/05, అవడి 08:25/35, పెరంబూర్ 08:50/52, చెన్నై సెంట్రల్‌కు 10:20గంటలకు చేరుకుంటుంది.



## చిలుకవాహనంపై గణనాధుని రాజసం

**కాణిపాకం, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:** కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం ఉదయం ఉభయదేవేరులతో కలసి చిలుకవాహనంపై భక్తులకు ఆభయహస్తం అందించారు.ఉభయదారులైన కాణిపాకం ఆర్యవైశ్యులచే స్వామివారికి చిలుకవాహనసేవను అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఉభయదారులు ఉదయం వరుస ఉభయం తీసుకురాగా...ఆలయ ప్రధాన అర్చకులు సోమశేఖర్ గురుకుల్ ఆధ్వర్యంలో అర్చకులు తొలుత స్వామివారి మూలవిరాట్‌కు శాస్త్రోక్తంగా పంచామృతాభిషేకాలు, పూజలు నిర్వహించి ధూపదీపనైవేద్యాలను సమర్పించారు. అనంతరం సిద్దిబుద్ది సమేత గణనాధుని ఉత్సవమూర్తులను అలంకార మండపంలో వుంచి వేదపండితుల మంత్రోచ్ఛరణ నడుమ అలంకరించి ప్రత్యేకపూజలు చేశారు. అనంతరం శోభాయమానంగా అలంకరించిన చిలుకవాహనంపై స్వామి అమ్మవార్లను వుంచి గ్రామ పురవీధుల గుండా మంగళవాయిద్యాలు నడుమ ఘనంగా ఊరేగించారు. అనంతరం స్వామివారికి ఊంజల్‌సేవ నిర్వహించారు.ఈకార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ ఎ.వెంకటేశు,ఏఈఓలు ఎస్వీ.కృష్ణారెడ్డి, రవీంద్రబాబు, హేమమాలిని, హరిమాధవరెడ్డి, సూపరెండెంట్లు శ్రీధర్‌బాబు, కోదండపాణి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్లు బాబు, సురేష్, ఉత్సవ ఉభయదారులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.



అలంకారభూషితుడైన స్వామి, అమ్మవార్లు

## అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం

# 'మహాదేవ్'కు అంకితం

వారణాసిలో ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంకు శంకుస్థాపన చేసిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ

హాజరైన సచిన్ టెండూల్కర్, రవిశాస్త్రి, గవాస్కర్ తదితరులు



శనివారం వారణాసిలో అంతర్జాతీయ స్టేడియం శంకుస్థాపన సందర్భంగా ప్రధాని మోడీకి 'నమో జెర్సీ'ని అందజేస్తున్న క్రికెట్ లెజెండ్ సచిన్ టెండూల్కర్. చిత్రంలో రవిశాస్త్రి తదితరులు



శనివారం వారణాసిలో మోడీ కటౌట్లతో అభిమానులు

**లక్నో, సెప్టెంబరు 23:** ప్రధానమంత్రి మోడీ తన స్వంత నియోజకవర్గమైన ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియానికి శనివారం శంకుస్థాపన చేశారు. మహాదేవుని నగరంలో శివతత్వం ఉట్టిపడే డిజైన్‌తో నిర్మిస్తున్న ఈ స్టేడియాన్ని మహాదేవునికే అంకితం చేయనున్నట్లు ప్రధాని ఈ సందర్భంగా ప్రకటించారు. కాశీలోని అంతర్జాతీయ స్టేడియం నిర్మాణంతో స్థానిక క్రీడాకారులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. పూర్వాంచల్ ప్రాంతానికే ఈ స్టేడియం తలమానికమని ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పేర్కొన్నారు. దీనికి ముందు స్టేడియానికి చేరుకున్న ప్రధానికి ప్రజలు ఘన స్వాగతం పలికారు. యుపి సిఎం యోగి ఆదిత్యానాథ్, ప్రముఖ క్రీడాకారుడు సచిన్ టెండూల్కర్, సునీల్ గవాస్కర్, రవిశాస్త్రి, మదన్‌లాల్, దిలీప్‌వెంగ్‌సర్కార్, బిసిసిఐ ప్రెసిడెంట్ రోజర్‌బిన్నీ, వైస్ ప్రెసిడెంట్ రాజీవ్‌శుక్లా, సెక్రటరీ జె షా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానిమోడీ మాట్లాడుతూ.. శనివారం నుంచి ఆసియన్ గేమ్స్ ప్రారంభమవుతున్నాయని, ఈక్రీడల్లో పాల్గొంటున్న క్రీడాకారులందరికీ అభినందనలు తెలియజేస్తున్నానని అన్నారు. క్రీడల్లో భారతదేశం సాధిస్తున్న విజయాలు క్రీడల పట్ల మన దృక్కోణం మారుతోందనడానికి సాక్ష్యంగా నిలుస్తోందని చెప్పారు. క్రీడాకారులకు ప్రతిస్థాయిలోనూ ప్రభుత్వం తోడ్పాటునందిస్తోందని ఆయన అన్నారు. అలాంటి ప్రభుత్వ పథకాల్లో టిఒపిఎస్ ఒకటని అన్నారు. కాగా, కాశీవిశ్వేరుని స్ఫూర్తితో ఈ స్టేడియాన్ని డిజైన్ చేస్తున్నారు. అర్ధచంద్రాకారం తరహాలో రూఫ్‌కవర్, త్రిశూలం తరహాలో ఫ్లడ్‌లైట్లు, ఘాట్ మెట్ల తరహా సీటింగ్ ఏర్పాట్లు వంటివి ఉండబోతున్నాయి. 30 వేల మంది ప్రేక్షకులు కూర్చునేందుకు అవకాశం ఉన్న ఈ స్టేడియాన్ని రెండున్నరేళ్లలో పూర్తి చేయనున్నారు. రూ. 450 కోట్ల ఖర్చుతో 30 ఎకరాల విస్తీర్ణంలో ప్రాజెక్టు నిర్మాణం జరగనున్నది. భూమి సేకరణ కోసం యోగి ఆదిత్యానాథ్ ప్రభుత్వం రూ. 121 కోట్లు వెచ్చించింది. బిసిసిఐ రూ. 331 కోట్లు ప్రాజెక్టుకు ఖర్చు చేయనున్నది.

## ఆట





చైనాలోని హాంగ్‌జా వేదికగా ప్రారంభమైన ఆసియా క్రీడల్లో భారత్ పతాకధారులు లవ్లీనా(బాక్సర్) , హర్మన్‌ప్రీత్ సింగ్ (హాకీ కెప్టెన్)

పాల్గొన్న క్రీడాకారులు

# అట్టహాసంగా ఆసియా క్రీడలు

## చైనాలో పారంభమైన గేమ్స్

**బీజింగ్:** చైనాలోని హాంగ్‌జో వేదికగా జరుగుతున్న ఆసియా క్రీడల ఆరంభోత్సవాలు ఘనంగా జరిగాయి. చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ ఈ వేడుకలన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసియా క్రీడలు అత్యంత ఘనంగా జరుగుతాయని ఆయన ఆశించారు. ఆ తర్వాత ఒక్కో దేశం తరఫు క్రీడాకారులు జాతీయజెండాలతో వేదిక మీదకు వచ్చారు. భారత ఫ్లాగ్ బేరర్లుగా స్టార్ బాక్సర్ లవ్లీనా బోర్గెహెయిన్, హాకీ కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌సింగ్ భారత బృందాన్ని ముందుండి నడిపించారు. సంప్రదాయ వస్త్రధారణలో వీరు వేదిక మీదకు రాగానే కార్యక్రమం జరుగుతున్న స్టేడియం అంతా కరతాళ ధ్వనులతో మార్మోగింది. భారత అభిమానులు తమ బృందానికి ఘనంగా స్వాగతం పలికారు. వీరి కరతాళ ధ్వనుల మధ్య భారత బృందం వేదిక మీదకు వచ్చింది. ఫ్లాగ్ బేరర్ల మార్చ్‌కు ముందు జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలను కూడా ప్రేక్షకులను బాగా అలరించాయి. వీటి తర్వాత చైనా క్రీడాకారులు వేదిక మీదకు వచ్చారు. చైనా జాతీయ గీతం ముగిసిన తర్వాత ఆసియా క్రీడల మస్కట్‌లు వేదికపైకి వచ్చి ప్రేక్షకుల్లో హుషారు పెంచాయి. ఆ తర్వాత వరుసగా ఆఫ్ఘనిస్తాన్, బహ్రెయిన్, బంగ్లాదేశ్, భూటాన్, హాంకాంగ్, భారత్, ఇండోనేషియా, కిర్గిజిస్తాన్, జపాన్ తదితర దేశాలకు చెందిన క్రీడాకారులు తమ జాతీయజెండాలతో వేదికపైకి వచ్చారు. ముఖ్యంగా భారత క్రీడాకారులు వేదికపైకి వచ్చినప్పుడు స్టేడియం దద్దరిల్లేలా



ప్రేక్షకుల నుంచి ఆహ్వానం లభించింది. ఇందుకు సంబంధించిన వీడియోలు, ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. భారత క్రీడాకారులకు లభించిన ఆహ్వానం చూసిన నెటిజన్లు తమ ఎగ్జయిట్‌మెంట్ ఆపుకోలేకపోతున్నారు. ఈ కార్యక్రమంతో ఆసియా క్రీడలు జోరుగా జరగనున్నాయి. ఈ పోటీల్లో భారత క్రీడాకారులు ఎన్ని పతకాలు సాధిస్తారని ఇప్పటి నుంచే ఫ్యాన్స్ మధ్య చర్చలు మొదలైపోయాయి. ఈ వేడుకలో భారత క్రీడాకారులంతా ఖాకీరంగు ప్రధానంగా ఉన్న సంప్రదాయ దుస్తులు ధరించారు. మహిళా ప్లేయర్లు చీరలో మెరిసిపోగా పురుష క్రీడాకారులు కుర్తా, పైజామా ధరించి హుందాగా కనిపించారు. చైనా ప్రెసిడెంట్ జిన్‌పింగ్ ముఖ్య అతిథిగా హాజరైన ఈ కార్యక్రమంలో ఆసియా క్రీడల ఆర్గనైజింగ్ కమిటీ అధ్యక్షుడు జావో ఝిదాన్, ఒలింపిక కౌన్సిల్ ఆఫ్ ఆసియా తాత్కాలిక అధ్యక్షుడు రణ్‌ధీర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు. ఇక ఈసారి భారత్ నుంచి అత్యధికంగా 655 మంది క్రీడాకారులు ఆసియా క్రీడల బరిలోకి దిగుతున్న విషయం తెలిసిందే. అథ్లెట్ల, హాకీ జట్లతో పాటుగా భారత మహిళా, పురుష క్రికెట్ జట్లు తొలిసారిగా ఈ మెగా ఈవెంట్‌లో పాల్గొనబోతున్నాయి. ఇప్పటివరకు 18 ఆసియా క్రీడల్లో పోటీపడి భారత్ మొత్తంగా 671 పతకాలు గెలవగా ఇందులో కేవలం 155 మాత్రమే స్వర్ణాలు ఉన్నాయి. అత్యధికంగా 316 కాంస్యాలు భారత్ ఖాతాలో ఉన్నాయి. అయితే ఈసారి ఒలింపిక్స్ గోల్డెన్ బాయ్‌నీరజ్ చోప్రా స్పెషల్ అట్రాక్షన్‌గా నిలవనున్నాడు. ఇదిలా ఉంటే ఆతిథ్య చైనా ఇప్పటి వరకు ఏకంగా 3187 పతకాలు గెలిచి తనకు తానే సాటి అన్నట్లుగా ముందుకు సాగిపోతోంది. ఇక హాంగ్జౌ ఏసియన్ గేమ్స్‌లో తెలుగు రాష్ట్రాల నుంచి మొత్తంగా 30 మంది క్రీడాకారులు పాల్గొంటున్నారు.

## ర్యాంకులు ముఖ్యం కాదు బలమైన జట్లను ఓడిస్తేనే ప్రపంచకప్: గౌతమ్ గంభీర్



**ముంబయి:** ఐసిసి ర్యాంకుల్లో భారత్ ఆటగాళ్లతో పాటు జట్టు కూడా అగ్రస్థానంలో కొనసాగుతోంది. అయితే భారత మాజీ స్టార్ ఆటగాడు గౌతమ్ గంభీర్ మాత్రం ఇలాంటి ర్యాంకులు మెగా టోర్నీలో అవసరంలేదని, బలమైన జట్లను ఓడిస్తేనే విజేతగా నిలిచే అవకాశం ఉంటుందని వ్యాఖ్యానించారు. మరీముఖ్యంగ్రా ఆస్ట్రేలియావంటిజట్టునుఓడించాలని సూచించారు. గతంలో భారత్ ప్రపంచకప్‌లను గెలిచిన సందర్భాలను గంభీర్ ఉదహరించారు. వరల్డ్‌కప్‌ను నెగ్గాలంటే లక్ష్యంతో బరిలోకి దిగితే మాత్రం ఆస్ట్రేలియాను తప్పకుండా ఓడించాల్సిందే. ఆ జట్టు మెగా టోర్నీల్లో అత్యంత బలమైంది. మేం 2007 టీ20 ప్రపంచకప్‌లోఆసీస్‌ను సెమీస్‌లో ఓడించాం. అప్పుడు విజేతగా నిలిచాం. ఆ తర్వాత 2011లో క్వార్టర్ ఫైనల్‌లోఆసీస్‌ను మట్టికరిపించాం. రెండోసారి వన్డే ప్రపంచ కప్ ఛాంపియన్‌గా అవతరించాం అని గంభీర్ పేర్కొన్నారు.

# గోధుమ ధరలు తగ్గించడానికి కేంద్రం కసరత్తు..

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 23:** దేశంలో గోధుమల ధరలు పెరుగుతున్నాయి. దీంతో గోధుమల ధరల పెరుగుదలను నియంత్రించడానికి, పిండి ధరలను తగ్గించడానికి కేంద్ర ప్రభుత్వం ఇటీవల అనేక చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా ఓపెన్ మార్కెట్ సేల్ స్కీమ్ (ఓఎంఎస్ఎస్) కింద ప్రభుత్వం 13 ఇ-వేలంలో 18.09 లక్షల టన్నుల గోధుమలను విక్రయించింది. ఇది గోధుమలు, గోధుమ పిండి ధరలను తగ్గించడంలో సహాయపడనుంది. 18.09 లక్షల టన్నుల గోధుమల ఇ-వేలం సెంట్రల్ పూల్ నుంచి హోల్‌సేల్ వినియోగదారులకు విడుదల చేశారు. ఓపెన్ మార్కెట్ సేల్ స్కీమ్ కింద హోల్‌సేల్ కస్టమర్లకు అదనంగా 50 లక్షల టన్నుల గోధుమలు, 25 లక్షల టన్నుల బియ్యాన్ని విక్రయించనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ఆగస్టు 9న ప్రకటించింది. వీక్లీ ఇ-వేలం ద్వారా గోధుమలు క్వింటాల్‌కు రూ.2125 రిజర్వ్ ధరకు విక్రయిస్తున్నారు. ఇది ప్రస్తుత ఎంఎస్‌పి అంటే కనీస మద్దతు ధరకు సమానం. ఆహార మంత్రిత్వ శాఖ ప్రకారం, సెప్టెంబరు 21 వరకు మొత్తం 13 ఇ-వేలం నిర్వహించింది. ఇందులో 18.09 లక్షల టన్నుల గోధుమలు ఈ పథకం కింద విక్రయించారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో దేశవ్యాప్తంగా



480కిపైగా డిపోల నుంచి వారంవారీ వేలంలో రెండు లక్షల టన్నుల గోధుమలను అమ్మారు. ఆహార మంత్రిత్వశాఖ ప్రకటన ప్రకారం, ఓఎంఎస్ఎస్ విధానాన్ని విజయవంతంగా అమలు చేయడం ద్వారా బహిరంగ మార్కెట్లో గోధుమ ధరలు నియంత్రణలో ఉన్నాయని చెబుతున్నారు. ఆహార మంత్రిత్వ శాఖ ప్రకారం, మిగిలిన 2023-24 కాలానికి ఓఎంఎస్ఎస్ విధానాన్ని కొనసాగించడానికి సెంట్రల్ పూల్‌లో గోధుమల సగటు అమ్మకపు ధరలో తగ్గుదల ధోరణి బహిరంగ మార్కెట్లో గోధుమల మార్కెట్ ధరలు మెత్తబడిందని చూపిస్తుంది. ఆగస్టులో ఇ-వేలం గోధుమల వెయిటెడ్ సగటు అమ్మకపు ధర క్వింటాల్‌కు రూ.2చ254.71 ఉండగా, సెప్టెంబరు 20 నాటికి ఇది క్వింటాల్‌కు రూ.2,163.47కి తగ్గిందని మంత్రిత్వ శాఖ తెలిపింది. అటే బియ్యం, చక్కెర, ఉల్లి ధరలు తగ్గించడానికి కేంద్రం చర్యలు చేపడుతుంది.

# వాణిజ్యం

## 20 బిలియన్లకు ఐటి హార్డ్‌వేర్ తయారీ

**ముంబై, సెప్టెంబరు 23:** ల్యాప్‌టాప్‌లు, ఐటి హార్డ్‌వేర్ ఉత్పత్తులను స్థానికంగా తయారు చేయడానికి కేంద్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది. భారత్‌లో హార్డ్‌వేర్ భాగాల ఉత్పత్తుల తయారీ విలువ ఒక బిలియన్ డాలర్లు ఉండగా, దానిని రాబోయే నాలుగు సంవత్సరాల్లో 20బిలియన్ డాలర్లకు పెంచుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ముఖ్యంగా దీని ద్వారా చైనా నుంచి దిగుమతులను అరికట్టవచ్చని ప్రభుత్వం భావిస్తుంది. 'మేక్ ఇన్ ఇండియా'కు అనుగుణంగా భారత్ సొంతంగా ల్యాప్‌టాప్‌లు, ఇతర ఐటి హార్డ్‌వేర్ పరికరాల తయారీని పెంచడం ద్వారా స్థానికంగా ఉపాధి పెరగడంతో పాటు, రానున్న రోజుల్లో వాటిని ఇతర దేశాలకు ఎగుమతి చేసే అవకాశం ఉంటుంది. ఇటీవల కేంద్రం హార్డ్‌వేర్ భాగాల దిగుమతులను పరిమితంచేసింది. వీటి దిగుమతులకు సంబంధించి కొత్త నిబంధనలు నవంబరు 1 నుంచి అమల్లోకి రానున్నాయి. దేశీయ తయారీదారులకు ఆర్థిక ప్రోత్సాహకాలను అందించేందుకు ఐటి హార్డ్‌వేర్ కోసం రూ.17వేల కోట్ల పిఎల్ఐ పథకాన్ని తెచ్చారు. ముఖ్యంగా దీని ద్వారా చైనాతో పాటు ఇతర దేశాలపై అతిగా ఆధారపడడం తగ్గుతుంది. హార్డ్‌వేర్ విభాగంలో కేవలం 10 శాతం మాత్రమే భారత్‌లో తయారవుతుంది. ఇది మొత్తం పరిశ్రమ విలువ 8-10 బిలియన్ డాలర్లలో ఒక బిలియన్ డాలర్ వాటాను కలిగి ఉందని ఇటీవల ఐటి అండ్ ఎలక్ట్రానిక్స్ శాఖ సహాయమంత్రి తెలిపారు.

# ఐపిఒకు జెఎస్‌డబ్ల్యు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్

**ముంబై, సెప్టెంబరు 23:** జెఎస్‌డబ్ల్యు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ ప్రారంభ పబ్లిక్ ఆఫర్ సెప్టెంబరు 25 నుంచి మార్కెట్లోకి రాబోతోంది. కంపెనీ ఈక్విటీ షేర్‌కు రూ.113 నుంచి రూ.119 వరకు జెఎస్‌డబ్ల్యూ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఐపిఒ ప్రైస్ బ్యాండ్‌ని నిర్ణయించింది. బుక్ బిల్డ్ ఇష్యూ 27 సెప్టెంబరు 2023 వరకు సబ్‌స్క్రైబర్ కోసం తెరచి ఉంటుంది. జెఎస్‌డబ్ల్యూ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ దాని ప్రారంభ ఆఫర్ నుంచి రూ.2,800 కోట్లను సేకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇంతలో జెఎస్‌డబ్ల్యూ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఐపిఒ ప్రారంభ తేదీకి ముందు, కంపెనీ షేర్లు గ్రే మార్కెట్లో అందుబాటులోకి వచ్చాయి. మార్కెట్ పరిశీలకు అభిప్రాయం ప్రకారం గ్రే మార్కెట్లో జెఎస్‌డబ్ల్యూ తాజా 2,35,294,118 కంపెనీ షేర్లను జారీ చేశారు. ఒక బిడ్డర్ గరిష్టంగా 13 లాట్లకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఒక్క లాట్‌లో 126 షేర్లు ఉంటాయి. సజ్జన్ జిందాల్ యాజమాన్యంలోని జెఎస్‌డబ్ల్యూ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఇష్యూ ప్రారంభానికి ఒక రోజు ముందు సెప్టెంబరు 22న 65 మంది యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.1,260 కోట్లు సేకరించింది. సింగపూర్ ప్రభుత్వం, మానిటరీ అథారిటీ ఆఫ్ సింగపూర్, మోర్గాన్ స్టాన్లీ, పుల్లెర్టన్, హెచ్ఎస్‌బిసి ట్రస్టీ, టిఎ గ్లోబల్, ది మాస్టర్ ట్రస్ట్



బ్యాంకు ఆఫ్ జపాన్, కోహెషన్ ఎంకె బెస్ట్ ఐడియాస్, గోల్డ్‌మన్ శాచ్స్, థెలెమ్ ఇండియా మాస్టర్ ఫండ్, బిఎన్‌పి పారిబాస్ ఆర్బిట్రేజ్ ఐడిఐ వంటి గ్లోబల్ మార్క్యూ పెట్టుబడిదారులు, ప్రిన్సిపల్ గ్లోబల్ యాంకర్ బుక్ ద్వారా డైవర్సిఫైడ్ మారిటైమ్ పోర్ట్స్ కంపెనీలో పెట్టుబడి పెట్టింది. సునీల్ సింఘూరియా యాజమాన్యంలోని అబాక్కుస్, ఎల్ఐసి మ్యూచువల్ ఫండ్, ఎస్‌బిఐ మ్యూచువల్ ఫండ్, ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ మ్యూచువల్ ఫండ్, హెచ్‌డిఎఫ్‌సి మ్యూచువల్ ఫండ్, నిప్పాన్ లైఫ్ ఇండియా, ఆదిత్య బిఆర్ల సన్ లైఫ్ ట్రస్టీ, ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ, సుందరం మ్యూచువల్ ఫండ్, యుటిఐ మ్యూచువల్ ఫండ్ వంటి దేశీయ పెట్టుబడిదారులు మ్యూచువల్ ఫండ్, మ్యాక్స్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ, బజాజ్ అలియాంజ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ, ఎస్‌బిఐ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ కూడా యాంకర్ బుక్‌లో పాల్గొన్నాయి.

# బాండ్ల విపణిలోకి రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులు!

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 23:** వచ్చే యేడాది నుంచి భారత ప్రభుత్వ బాండ్లు (ఐజిబిలు) లేదా ప్రభుత్వ సెక్యూరిటీస్‌లను తన ప్రామాణిక వర్ధమాన మార్కెట్ సూచీలో చేర్చే యోచనలో ఉన్నట్లు అంతర్జాతీయ ఆర్థిక సేవల సంస్థ జెపి మోర్గాన్ వెల్లడించింది. వచ్చే 18-21 నెలల కాలంలో భారత బాండ్ల విపణిలో నేరుగా సుమారు రూ.1,65-2 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చేందుకు ఈ పరిణామం దోహదం చేస్తుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అలాగే ప్రభుత్వ రుణ వ్యయాలు తగ్గేందుకు కూడా ఇది తోడ్పడుతుంది. జెపి మోర్గాన్ అంతర్జాతీయ సూచీలో 2024 జూన్ 28 నుంచి భారత ప్రభుత్వ బాండ్లను చేర్చనున్నారు. 10 నెలల పాటు అంటే 20215 మార్చి 31 వరకు సూచీలో ఇవి కొనసాగుతాయని జెపి మోర్గాన్ తెలిపింది. భారత బాండ్ల వాటా జిబిఐ-ఈఎం గ్లోబల్ డైవర్సిఫైడ్ సూచీలో 10 శాతంగానూ, జిబిఐ ఈఎం గ్లోబల్ సూచీలో 8.7శాతంగా ఉంటుందని వెల్లడించింది. భారత ఆర్థిక వ్యవస్థపై విశ్వాసాన్ని ఈ పరిణామం సూచిస్తోందని ఆర్థిక వ్యవహారాల కార్యదర్శి అజయ్ సేథ్ వెల్లడించారు. 'భారత ప్రభుత్వ బాండ్లను జెపి మోర్గాన్ సూచీలో చేరుస్తుండడాన్ని స్వాగతిస్తున్నాం. భారత్‌లో వృద్ధి అవకాశాలు, సూక్ష్మ ఆర్థిక పరిస్థితులు, ఆర్థిక విధానాలపై నమ్మకానికి ఇది నిదర్శనమ'ని ముఖ్య ఆర్థిక సలహాదారు (సిఇఎ) వి.అనంత నాగేశ్వరన్ తెలిపారు. భారత ప్రభుత్వ బాండ్ల కొనుగోలు కోసం ఇన్వెస్టర్ల నుంచి అధిక గిరాకీ ఉంటుండడంతో రూపాయి మారకపు విలువ పెరిగేందుకూ అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. భారత్ ఈక్విటీ మార్కెట్లలో దీర్ఘకాలిక పెట్టుబడుల ద్వారా ఇన్వెస్టర్లు ఎలాగైతే ఆకర్షణీయ ప్రతిఫలాలను పొందుతున్నారో, ప్రభుత్వ బాండ్లలో పెట్టుబడుల ద్వారా దీర్ఘకాలిక ఇన్వెస్టర్లు



ప్రతిఫలాలను ఆర్జించే వీలుంటుందని తెలిపారు. కాగా విదేశీ ఫండ్ సంస్థలు అంతర్జాతీయ సూచీలను గమనించడం ద్వారానే పెట్టుబడులు పెడుతుంటారు. అందువల్ల జెపి మోర్గాన్ సూచీలో ప్రభుత్వ బాండ్లను చేర్చడం వల్ల భారత్ బాండ్ల విపణిలోకి మరిన్ని విదేశీ పెట్టుబడులు వచ్చేఅవకాశంఉంటుంది. దీని వల్ల పరిశ్రమకూ దేశీయంగా మరింత మూలధనం అందుబాటులోకి వస్తుంది. ఈ సూచీలో చేర్చేందుకు మొత్తంగా 23 ప్రభుత్వ సెక్యూరిటీస్‌లకు అర్హత ఉంది. వీటి మొత్తం విలువ 300 బిలియన్ డాలర్లు. ప్రభుత్వ సెక్యూరిటీస్‌లకు మరింత డిమాండ్‌ను ఈ పరిణామం సృష్టిస్తుందని మ్యూచువల్ ఫండ్ సంస్థల సంఘం యాంఫీ అభిప్రాయపడింది.

# అక్టోబర్‌లోపు ఐపిఒకు ఓలా ఎలక్ట్రిక్!

**బెంగళూరు, సెప్టెంబరు 23:** ఎలక్ట్రిక్ స్కూటర్ల తయారీ కంపెనీ ఓలా ఎలక్ట్రిక్ ఐపిఒ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని భావిస్తోంది. ఈ యేడాది అక్టోబర్‌నాటికి ఓలా ఎలక్ట్రిక్ దాదాపు రూ.6వేల కోట్ల ఐపిఒ పేపర్లను రెగ్యులేటరీకి దాఖలు చేయాలని భావిస్తున్నట్లు ఓ నివేదిక తెలిపింది. ఇటీవల సింగపూర్‌కు చెందిన టెమాసెక్, జపాన్‌కు చెందిన సాఫ్ట్‌బ్యాంకుతో పాటు పలువురు పెట్టుబడిదారుల నుంచి ఓలా ఎలక్ట్రిక్ 5.4 బిలియన్ డాలర్ల విలువ వద్ద నిధుల సేకరణ చేపట్టింది. ఈ క్రమంలోనే గోల్డ్‌మన్ శాక్స్, కోటాక్ మహీంద్రా బ్యాంకులతో పాటు ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకులను ఐదు వారాల్లోగా ప్రక్రియను పూర్తిచేయాలని కోరినట్లు తెలుస్తోంది. 2022లో నిధుల సమీకరణ సమయంలో ఓలా ఎలక్ట్రిక్ కంపెనీ విలువను సుమారు రూ.4,160 కోట్లుగా లెక్కగట్టారు. ప్రస్తుతం ఐపిఒలో భాగంగా అంతకంటే ఎక్కువ మార్కెట్ విలువతో ఐపిఒకు వచ్చేందుకు ఓలా ఎలక్ట్రిక్ సిద్ధమవుతోంది. ఒకవేళ మార్కెట్ విలువకు 10 శాతం షేర్లను విక్రయించినా దేశీయంగా అతిపెద్ద ఐపిఒగా ఓలా ఎలక్ట్రిక్ నిలువనుంది. ఐపిఒ కోసం సెబీకి దరఖాస్తు చేయడం, మార్కెటింగ్, యేడాది చివరికల్లా లిస్ట్ అవ్వడం అనేది సవాళ్లతో కూడుకున్న వ్యవహారం. అయినా సరే, ఈ యేడాది చివరికల్లా ఐపిఒకు రావాలని ఓలా ఎలక్ట్రిక్ సిఇఒ భవీశ్ అగర్వాల్ పట్టుదలతో ఉన్నారని నివేదిక పేర్కొంది.




# ఎక్స్ ఇండియా హెడ్ రాజీనామా

**వాషింగ్టన్, సెప్టెంబరు 23:** ప్రముఖ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' ఇండియా, సౌత్ ఏషియా పాలసీ అధినేత సమీరన్ గుప్తా తన పదవి నుంచి వైదొలిగారు. సంబంధిత వర్గాలు ఈ విషయాన్ని వెల్లడించాయి. కోర్టు వివాదాలు, వచ్చే యేడాది దేశంలో ఎన్నికలు జరగనున్న వేళ ఎక్స్‌లో అగ్రస్థానంలో ఉన్న ఓ వ్యక్తి నిష్క్రమించడం ప్రాధాన్యం సంతరించుకుంది. దీనిపై స్పందించేందుకు ఎక్స్ నిరాకరించింది. 2022 ఫిబ్రవరిలో ఇంటర్నెట్ కార్పొరేషన్ ఫర్ అసైన్డ్ నేమ్స్ అండ్ నంబర్స్ నుంచి సమీరన్ గుప్తా 'ఎక్స్'లో చేరారు. అంటే మస్క్ ఎక్స్‌ను కొనుగోలు చేయకముందు నుంచే సంస్థలో విధులు నిర్వర్తిస్తున్నారు. సంస్థలో కీలకమైన కంటెంట్ సంబంధిత విధాన సమస్యలకు గుప్తా బాధ్యత వహిస్తున్నారు. అయితే కంటెంట్ తొలగింపు విషయంలో ఎక్స్, భారత ప్రభుత్వం మధ్య న్యాయపోరాటం జరుగుతున్న సంగతి విదితమే. అనేక మార్లు కంటెంట్ తొలగించాలని తాము సూచించినా ఎక్స్ తొలగించడం లేదన్నది ప్రభుత్వ ఆరోపణ. ఈ నేపథ్యంలో వచ్చే యేడాది ఎన్నికలు వేళ విషయంలో ముున్ముందు ఎలాంటి సవాళ్లు ఎదుర్కోవాల్సి వస్తుందోనన్న ఉద్దేశంతో సమీరన్ తన పదవికి రాజీనామా చేసి ఉండొచ్చన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14